## తెలుగు రాష్ట్రాల మీదుగా.. నవంబరు 9న 'దివాలి గంగా స్నాన యాత్ర' రైలు

చెన్నై : దీపావళి పండుగను పురస్కరించుకుని నవంబరు 9వ తేదీన 'దివాలి గంగా స్నాన యాత్ర' పేరుతో ప్రత్యేక రైలు నడవనుంది. ఈ భారత్ గౌరవ ట్రైన్ (ఎస్‌జడ్‌బీజీ09) నవంబరు 9న ఉదయం 3.50 గంటలకు తెన్‌కాశిలో బయలుదేరి, అదే నెల 11వ తేదీ రాత్రి 10.30 గంటలకు వారణాసి చేరుకుంటుంది. తిరిగి అదే రైలు ఆ నెల 13వ తేదీన రాత్రి 11 గంటలకు వారణాసిలో బయలుదేరి 17వ తేదీన రాత్రి 7.25 గంటలకు తెన్‌కాశి చేరుకుంటుంది. 3 ఏసీ త్రీ టైర్, 8 స్లీపర్, 1 ప్యాంట్రీ కార్, 2 పవర్ కార్స్ కలిగిన ఈ రైలు రాజపాళయం, శివకాశి, విరుదునగర్, మదురై, దిండుగల్, తిరుచ్చి, తంజావూర్, కుంభకోణం మైలాడుదురై, చిదంబరం, త్రిపాద్రిపులియూర్, విల్లుపురం, చెంగల్పట్టు, ఎగ్మూర్, గూడూరు, విజయవాడ, వరంగల్, బల్హార్షా, జబల్‌పూర్, ప్రయాగ్‌రాజ్ సంఘం మీదుగా వారణాసి చేరుకుంటుంది.

Rni Title Code No. TELTEL02115

# గరుడ వార్త

తెలుగు దినపత్రిక

www.garudavarthanews.com
www.garudavarthanews.in

సంపుటి : 1 సంచిక : 193 మేడ్చల్ మల్కాజ్‌గిరి 3 ఆగష్టు 2023 గురువారం పేజీలు : 4

# ఆత్మరక్షణ కాదు.. ఎదురుదాడే!

## వివిధ అంశాలపై విపక్షాలను దీటుగా ఎదుర్కోవడంపై దృష్టి



హైదరాబాద్: అసెంబ్లీ సమావేశాల్లో ఆత్మరక్షణ ధోరణి కాకుండా ఎదురుదాడి వ్యూహాన్ని అమలు చేయాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు భావిస్తున్నారు. రాష్ట్ర శాసనసభ సమావేశాలు ఈ నెల 3వ తేదీ నుంచి ప్రారంభం కానుండగా, ఈ సమావేశాలే తెలంగాణ రెండో శాసనసభ (2018–23) చివరి భేటీ కానుంది. ఏడాది చివరలో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా, రాష్ట్రంలో ఇప్పటికే రాజకీయాలు వేడెక్కాయి. ఈ నేపథ్యంలో అసెంబ్లీ వేదికగా విపక్షాల నుంచి ఎదురయ్యే విమర్శలు తిప్పి కొట్టడంతో పాటు తెలంగాణ రాష్ట్ర అవతరణ నాటి నుంచి తమ ప్రభుత్వ విజయాలను గట్టిగా చాటి చెప్పాలని అధికార బీఆర్ఎస్ పార్టీ భావిస్తోంది. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల్లో లోపాలు, తాజాగా రాష్ట్రవ్యాప్తంగా సంభవించిన భారీ వర్షాలు, వరదలతో జరిగిన నష్టం తదితర అంశాలను విపక్ష పార్టీలు ఎత్తి చూపే అవకాశముందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. విపక్ష కాంగ్రెస్, బీజేపీలు ఇటీవలి కాలంలో ధరణి, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పథకం, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ వంటి అంశాలను ఎక్కువగా ప్రస్తావిస్తూ ప్రభుత్వంపై పదేపదే విమర్శలు చేస్తున్నాయి. అసెంబ్లీలోనూ ఇవే అంశాలు వివిధ రూపాల్లో ప్రస్తావనకు వచ్చే అవకాశం ఉండటంతో విపక్షాలను దీటుగా ఎదుర్కొనేందుకు అవసరమైన వ్యూహంపై అధికార పక్షం కసరత్తు చేస్తోంది.

**విమర్శలు తిప్పికొట్టేలా..** వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అంశంపై ఇటీవల కాంగ్రెస్ పార్టీ చేసిన విమర్శలపై బీఆర్ఎస్ శ్రేణులు క్షేత్ర స్థాయిలో ఆందోళనకు దిగి పెద్దయెత్తున ఎదురుదాడి చేశాయి. దీంతో పాటు అసెంబ్లీ వేదికగా కూడా కాంగ్రెస్ ఆరోపణలను ఎండగట్టాలని భావిస్తున్న ప్రభుత్వం.. ఈ అంశంపై స్వల్పకాలిక చర్చకు మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. ధరణి పోర్టల్ అంశంపైనా విపక్షాల విమర్శలను తిప్పికొట్టేలా ప్రశ్నోత్తరాలు లేదా ఇతర అంశాల రూపంలో అధికార పార్టీ చర్చకు పెట్టే అవకాశముంది.

ఎన్నికల ఏడాది కావడంతో రాష్ట్ర అవతరణ మొదలుకుని తొమ్మిదేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల విజయాలను చాటి చెప్పేలా మంత్రులు, పార్టీ ఎమ్మెల్యేలకు ఇప్పటికే అంశాల వారీగా బాధ్యతలు అప్పగించడంతో పాటు చర్చలు, ప్రసంగాలు సన్నద్ధం కావాల్సిందిగా కోరుతూ బీఆర్ఎస్ఎల్పీ కార్యాలయం సమాచారం ఇచ్చింది. దీంతో తొమ్మిదేళ్లలో శాఖల వారీగా వివిధ రంగాల్లో సాధించిన పురోగతిని వివరించేందుకు అవసరమైన సమాచార సేకరణపై ఇప్పటికే మంత్రులు దృష్టి సారించారు. మరోవైపు రాష్ట్రంలో తాజాగా జరిగిన వరద నష్టానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయం అందకపోవడాన్ని ప్రధానంగా ప్రస్తావించాలని బీఆర్ఎస్ భావిస్తోంది. అసెంబ్లీ సమావేశాల తొలి రోజున జరిగే బిజినెస్ అడ్వైజరీ కమిటీలో ఖరారు చేసే ఎజెండాకు అనుగుణంగా వ్యూహాలకు పదును పెట్టాలని అధికార పార్టీ శిబిరం భావిస్తోంది.



## తెలంగాణలో మరో రెండురోజులు వానలు..!

తెలంగాణలో రాగల రెండు రోజుల్లో పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. బుధవారం నుంచి గురువారం ఉదయం వరకు ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్ జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో వర్షాలు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది. ఈ మేరకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఇక హైదరాబాద్‌లో ఆకాశం సాధారణంగా మేఘావృతమై ఉంటుందని, తేలికపాటి జల్లులు కురిసే అవకాశాలున్నాయని తెలిపింది. కనిష్ఠ ఉష్ణోగ్రతలు 29 నుంచి 23 డిగ్రీల వరకు ఉండే అవకాశాలున్నాయని పేర్కొంది. పశ్చిమ దిశ నుంచి గంటకు 8 నుంచి 12 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని చెప్పింది. అలాగే గురువారం నుంచి శుక్రవారం వరకు పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదయ్యే అవకాశాలున్నాయని వాతావరణశాఖ వివరించింది.

## భాజపాలో చేరిన సినీనటి జయసుధ




దిల్లీ: ప్రముఖ సినీనటి, మాజీ ఎమ్మెల్యే జయసుధ భాజపాలో చేరారు. బుధవారం దిల్లీలోని భాజపా కార్యాలయంలో తెలంగాణ రాష్ట్రవ్యవహారాల ఇన్‌ఛార్జి తరుణ్‌చుగ్.. జయసుధకు భాజపా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జయసుధ మాట్లాడుతూ.. ప్రధాని చేసిన అభివృద్ధి చూసి భాజపాలో చేరినట్టు చెప్పారు. ఏడాదిగా భాజపా నేతలతో సంప్రదింపులు జరుపుతున్నానని.. ఇవాళ పార్టీలో చేరినట్టు తెలిపారు. క్రైస్తవుల ప్రతినిధిగా స్వరం వినిపిస్తానని పేర్కొన్నారు. జయసుధ సికింద్రాబాద్ లేదా ముషీరాబాద్ నుంచి పోటీ చేసే అవకాశముందని ప్రచారం జరుగుతోంది. భాజపా చేరికల కమిటీ ఛైర్మన్ ఈటల రాజేందర్ ఇటీవల ఆమెతో సమావేశమై పార్టీలోకి ఆహ్వానించగా, అందుకు సుముఖత వ్యక్తం చేశారు. ఆ తర్వాత భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డితో భేటీ అయి చర్చించారు. ఈ క్రమంలో ఇవాళ భాజపా గూటికి చేరారు. గతంలో ఆమె కాంగ్రెస్‌పార్టీ తరఫున సికింద్రాబాద్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిపొందిన విషయం తెలిసిందే.



## వరద ప్రభావిత ప్రాంతాల్లో గవర్నర్ పర్యటన

వరంగల్: గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ వరంగల్, హనుమకొండ పరిధిలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. తొలుత నగరానికి చేరుకున్న ఆమె..శ్రీభద్రకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం హనుమకొండలోని హంటర్ రోడ్డులో వరద ముంపునకు గురైన ఎన్టీఆర్ నగర్, ఎన్.ఎన్.నగర్ ప్రాంతాల్లో బాధితులను పరామర్శించారు. రెడ్ క్రాస్ సొసైటీ సమకూర్చిన హెల్త్ కిట్స్, నిత్యావసరాలను బాధితులకు ఆమె పంపిణీ చేశారు. వరద బాధితుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని.. సాయమందేలా చూస్తానని గవర్నర్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా భద్రకాళి చెరువు కట్ట మరమ్మతు పనులను తమిళిసై పరిశీలించారు. అనంతరం మీడియాతో ఆమె మాట్లాడారు. "భారీ వరదలు జనజీవనంపై తీవ్ర ప్రభావం చూపాయి. వరదలకు దెబ్బతిన్న ప్రాంతాల్లో ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలి. ఇలాంటి పరిస్థితులు ఎందుకు తలెత్తుతున్నాయో అధ్యయనం చేయాల్సిన అవసరం ఉంది. సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలి." అని తమిళిసై అన్నారు.

# రైతులకు గుడ్‌న్యూస్..

## రుణమాఫీపై సీఎం కేసీఆర్ కీలక ఆదేశాలు..!

# నేటి నుండే అమలు



హైదరాబాద్ : తెలంగాణలోని రైతుల రుణమాఫీ విషయంలో సీఎం కేసీఆర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని రేపటి (ఆగస్టు 3) నుంచి పునః ప్రారంభించాలని సీఎం నిర్ణయించారు. తెలంగాణ రైతాంగ సంక్షేమం వ్యవసాయాభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని సీఎం.. ఎన్నికష్టాలొచ్చినా రైతుల సంక్షేమం కోసం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. కేంద్రం తీసుకున్న నోట్లరద్దు నిర్ణయం వల్ల ఏర్పడిన మందగమనం, కరోనాతో సంభవించిన ఆర్థిక సమస్యలు, ఎఫ్ఆర్బీఎం నిధులను విడుదలచేయకుండా కేంద్రం, తెలంగాణపై అనుసరించిన కక్షపూరిత చర్యలు.. తదితర కారణాలతో ఆర్థికలోటుతో ఇన్నాల్లు కొంత ఆలస్యమైందని సీఎం కేసీఆర్ తెలిపారు. తిరిగి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చక్కదిద్దుకున్ననేపథ్యంలో, రాష్ట్రంలో రైతు రుణ మాఫీ కార్యక్రమాన్ని పునః ప్రారంభించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రగతి భవన్‌లో బుధవారం సీఎం కేసీఆర్ ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆర్థికశాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు, సీఎం ముఖ్య సలహాదారు సోమేశ్ కుమార్, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, హెచ్ఎండీఏ ప్రిన్సిపల్ సెక్రెటరీ అర్విండ్ కుమార్, వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ మాట్లాడుతూ.. 'ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ కార్యక్రమం కొనసాగించినం.

కరోనా వంటి అనుకోని ఉపద్రవాల వల్ల కేంద్రం ప్రభుత్వం ఎఫ్ఆర్బీఎం నిధుల్లో ఏకపక్షంగా కోత విధించడం, తెలంగాణకు విడుదల చేయాల్సిన నిధుల విషయంలో కక్షపూరితంగా వ్యవహరించడంతో రైతు రుణమాఫీ కార్యక్రమంలో కొంతకాలం పాటు జాప్యం జరిగింది. రైతులకు అందిచాల్సిన రైతుబంధు, రైతుబీమా, ఉచిత విద్యుత్ సాగునీరు వంటి పథకాలను రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో నిరాఘటంగా కొనసాగిస్తూనే వస్తున్నది. ఇప్పటికే చెప్పినట్టు ఎన్ని కష్టాలు నష్టాలు వచ్చినా ఆరునూరయినా రైతుల సంక్షేమాన్ని వ్యవసాయాభివృద్ధి కార్యాచరణను విస్మరించే ప్రసక్తేలేదు. పైగా వ్యవసాయాభివృద్ధి కోసం ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ ఏర్పాటు వంటి ఆదర్శవంతమైన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నాం. తద్వారా రైతు సాధికారత సాధించే వరకు వారిని ఆర్థికంగా ఉన్నతంగా తీర్చిదిద్దే వరకు విశ్రమించే ప్రసక్తేలేదు' అని స్పష్టం చేశారు. ఇప్పటికే అందించిన రుణమాఫీ పోను మరో రూ.19వేలకోట్ల రుణమాఫీని రైతులకు అందించాల్సి ఉందని సీఎం తెలిపారు. కార్యక్రమాన్ని గురువారం నుంచి పునః ప్రారంభించాలని ఆర్థిక శాఖ మంత్రి హరీశ్ రావును, కార్యదర్శి రామకృష్ణారావును సీఎం ఆదేశించారు.

రైతుబంధు తరహాలో విడతల వారీగా కొనసాగిస్తూ 15రోజుల్లో, సెప్టెంబర్ రెండో వారం వరకు, రైతు రుణ మాఫీ కార్యక్రమాన్ని సంపూర్ణంగా పూర్తిచేయాలని సీఎం కేసీఆర్ ఆదేశాలిచ్చారు.

# సంపాదకీయం

## టాప్ 10లో లేని అదానీ.. కానీ..

ప్రపంచంలో అపర కుబేరులు ఎలా అవుతారు.. సాధారణంగా వారి కంపెనీ ఉత్పత్తులు ఆదాయం భారీగా ఉంటేనే వాళ్లు నంబర్ అవుతారు. కానీ మన ఘనత వహించిన భారతీయ నంబర్ 1 కుబేరుడు.. ప్రపంచంలోనే నంబర్ 3 ధనవంతుడు అయిన గౌతం అదానీ మాత్రం తన కంపెనీల సంపదతో ఈ స్థాయికి చేరుకోలేదు. అవును నిజంగా నిజం. తాజాగా 'మార్కెట్ క్యాపిటలైజేషన్ ఎక్కువగా ఉన్న కంపెనీల జాబితాను' విడుదల చేశారు. ఇందులో ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలున్నాయి. వాటి అధినేతలు ప్రపంచ కుబేరుల్లో ఉన్నారు. కానీ మన గౌతం అదానీ కంపెనీ అందులో లేదు. మరి కంపెనీ లేకుండా మన అదానీ అంత కుబేరుడు ఎలా అయ్యాడంటే అంతా 'మోడీ సర్కార్ ' దయ వల్ల అని విమర్శకులు అస్త్రాలు ఎక్కుపెడుతున్నారు. తాజాగా ప్రపంచవ్యాప్తంగా మార్కెట్ క్యాపిటైలేషన్ ఉన్న కంపెనీల వివరాలు బయటకు వచ్చాయి. ప్రపంచంలోనే నంబర్ 3 కుబేరుడైన అదానీ కంపెనీ టాప్ 10 లో లేదు. మరి ఆయన ఎలా కుబేరుడయ్యాడంటే.. మోడీ సర్కార్ కట్టబెట్టిన కాంట్రాక్టుల వల్లనే అన్న విమర్శలు వినిపిస్తున్నాయి. మార్కెట్ క్యాప్ ద్వారా ప్రపంచంలోని అతిపెద్ద కంపెనీలు సాంకేతికత కమ్యూనికేషన్ సేవలు శక్తి వినియోగదారు సైక్లికల్లు మరియు ఆర్థిక సేవలతో సహా వివిధ మార్కెట్ రంగాల పరిధిలో పనిచేస్తాయి. ఒక కంపెనీ మార్కెట్ క్యాప్ అనేది ఒక షేర్ యొక్క ప్రస్తుత మార్కెట్ ధరతో బాకీ ఉన్న మొత్తం షేర్ల సంఖ్యను గుణించడం ద్వారా లెక్కించబడుతుంది. టాప్-10 జాబితాలోని మెజారిటీ కంపెనీలు వందల కోట్ల డాలర్ల వార్షిక ఆదాయాన్ని ఆర్జిస్తున్నాయి. ఏదేమైనప్పటికీ వార్షిక ఆదాయంలో %వి%100 బిలియన్ల కంటే తక్కువ ఆదాయాన్ని ఆర్జించే కొన్ని ఉన్నాయి జాబితాలోని ఇతరులతో పోలిస్తే ఈ కంపెనీల సంభావ్య వృద్ధి గురించి పెట్టుబడిదారులు ఆశాజనకంగా ఉన్నారని సూచిస్తున్నారు. అత్యధిక మార్కెట్ క్యాపిటైలేషన్ కలిగిన సంస్థగా 'యాపిల్' కంపెనీ అవతరించింది. దీని సంపద విలువ 2.08 ట్రిలియన్ డాలర్లు. 2వ స్థానంలో అమెరికా ఎక్ఛేంజ్లో వర్తకం చేయని సౌదీ అరేబియా ఆయిల్ సంస్థ ప్రపంచంలోనే నంబర్ 2లో ఉంది.. 3వ స్థానంలో మైక్రోసాఫ్ట్ 3వ స్థానంలో అల్ఫాబెట్ (గూగుల్) 5వ స్థానంలో అమెజాన్ 6వ స్థానంలో బెర్క్ షైర్ హాతవ్ వే 7వ స్థానాలో వీసా8వ స్థానంలో జాన్సన్ అండ్ జాన్సన్ 9వ స్థానంలో యునైటెడ్ హెల్త్ 10వ స్థానంలో ఎక్సాన్ మొబిల్ కంపెనీలున్నాయి. మార్కెట్ క్యాప్ ద్వారా ప్రపంచంలోని అతిపెద్ద కంపెనీలు సాంకేతికత కమ్యూనికేషన్ సేవలు శక్తి వినియోగదారు సైక్లికల్లు మరియు ఆర్థిక సేవలతో సహా వివిధ మార్కెట్ రంగాల పరిధిలో పనిచేస్తాయి. ఒక కంపెనీ మార్కెట్ క్యాప్ అనేది ఒక షేర్ యొక్క ప్రస్తుత మార్కెట్ ధరతో బాకీ ఉన్న మొత్తం షేర్ల సంఖ్యను గుణించడం ద్వారా లెక్కించబడుతుంది. టాప్-10 జాబితాలోని మెజారిటీ కంపెనీలు వందల కోట్ల డాలర్ల వార్షిక ఆదాయాన్ని ఆర్జిస్తున్నాయి. ఏదేమైనప్పటికీ వార్షిక ఆదాయంలో %వి%100 బిలియన్ల కంటే తక్కువ ఆదాయాన్ని ఆర్జించే కొన్ని ఉన్నాయి జాబితాలోని ఇతరులతో పోలిస్తే ఈ కంపెనీల సంభావ్య వృద్ధి గురించి పెట్టుబడిదారులు ఆశాజనకంగా ఉన్నారని సూచిస్తున్నారు. కంపెనీల విలువలు తరచుగా మార్కెట్ క్యాపిటలైజేషన్ లేదా మార్కెట్లోని అన్ని షేర్ల విలువ ద్వారా కొలుస్తారు. 2022 నాటికి యాపిల్ సౌదీ అరాంకో మరియు మైక్రోసాఫ్ట్ మొదటి మూడు స్థానాలను కలిగి ఉన్నాయి ఒక్కొక్కటి %వి%2 ట్రిలియన్ కంటే ఎక్కువ మార్కెట్ క్యాప్లతో ఉన్నాయి. టెక్నాలజీ మరియు ఎనర్జీ కంపెనీలు నేడు ప్రపంచంలోని అత్యంత విలువైన కంపెనీలలో ఒకటిగా ఉన్నాయి. అమెరికా ఆధారిత కంపెనీలు చాలా టాప్ స్లాట్లను నింపుతాయి. మార్కెట్ క్యాపిటలైజేషన్ లో లేని ప్రపంచంలోనే టాప్ 3 కుబేరుడిగా గౌతం అదానీ ఎలా అయ్యాడన్నది ప్రశ్న. టాప్ 10 కంపెనీల్లోనూ అదానీ కంపెనీ లేదు. మరి ఎలా అయ్యాడు. అదానీ కంపెనీ ప్రాడక్ట్ బేస్డ్ కంపెనీ కాదు.. ఎంప్లాయిస్ బేస్డ్ కూడా కాదు. కేవలం ప్రభుత్వం సపోర్టుతో ప్రపంచంలోనే టాప్ 3 కుబేరుగా గౌతం అదానీ అయ్యాడా? ప్రభుత్వం ప్రజల సొమ్మును దోచిపెడితేనే ఈ స్థాయికి చేరాడా? అని గౌతం అదానీ సంపద తీరుపై ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రిటిక్స్ విమర్శలు మొదలుపెడుతున్నారు. అదానీ కంపెనీలు ప్రపంచవ్యాప్తంగా వృద్ధి లేకుండా ఆయన ఎలా ఎదిగాడని ప్రశ్నిస్తున్నారు. ఈ సంగతిని మోడీ సర్కార్ నే చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు.

# చోటు.. లోటు




ఖమ్మం :పురపాలక కేంద్రాల్లోని యువతలో క్రీడా చైతన్యం నింపేందుకు ఈ ఏడాది ఏప్రిల్‌లో ప్రారంభించిన క్రీడా ప్రాంగణాల ఏర్పాటు నత్తతో పోటీపడుతున్నాయి. నిబంధన ప్రకారం ప్రతి మున్సిపాలిటీలో వార్డుకో ప్రాంగణం ఏర్పాటు చేయాల్సి ఉండగా ఉమ్మడి జిల్లాలో ఎక్కడా ఆ పరిస్థితి లేదు. కొలువుదీరిన ఒకటీ అరా ప్రాంగణాలను పరిశీలిస్తే 'ఏదో ఓ బోర్డు పెట్టేశాం'.. అన్నట్లుగా ఉంది. ఖమ్మం నగరపాలకంతోపాటు అన్నిపురపాలకాల్లోనూ ఇదే దుస్థితి. ఒక్కో క్రీడా ప్రాంగణం ఏర్పాటుకు రూ.2 లక్షల నుంచి రూ.4 లక్షల వరకు వెచ్చించే వీలుందని అధికారులు చెబుతున్నారు. ఖమ్మం కార్పొరేషన్‌లో ఎక్కువ చోట్ల బోర్డులకే పరిమితమైంది. మణుగూరులో ఒకచోట రూ.12 లక్షల వ్యయంతో ప్రాంగణాన్ని అభివృద్ధి చేస్తున్నారు. కొత్తగూడెం, మధిరలో స్థల లభ్యత ప్రతికూలంగా మారింది.

సమస్య ఏంటి?పురపాలకాల్లో క్రీడా మైదానాల ఏర్పాటుకు స్థలాల కొరత తీవ్రంగా ఉంది. ప్రభుత్వ స్థలాల లభ్యత లేక పురోగతి కరవైంది. కొన్నిచోట్ల స్థలాలున్నా ఆక్రమణలో లేదా ఇతర వివాదాల్లో ఉంటోంది. వాటిని చక్కదిద్దే చర్యలకు అధికారులు పూనుకోవటం లేదు. గత్యంతరం లేక పాల్వంచలో ప్రభుత్వ పాఠశాలలు, కొత్తగూడెంలో ప్రగతి మైదానంలో ఏర్పాటు చేశారు. వైరా, మధిర, సత్తుపల్లిలో ప్రభుత్వ పాఠశాలలు, తహసీల్దార్ కార్యాలయాల్లో క్రీడా ప్రాంగణాల బోర్డులు పెట్టేసి చేతులు దులుపుకోవటం విశేషం.

ఇవి చేయాలి..

పురపాలకంలోని ప్రతి వార్డులోనూ క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయాలి. క్రీడా మైదానాల్లో వాకింగ్ ట్రాక్, ఖోఖో, కబడ్డీ కోర్టులు, సింగిల్, డబుల్ బార్‌లు, లాగ్ జంప్, వాలీబాల్ సౌకర్యాలు కల్పించాలి. ఆహ్లాదంగా మొక్కలు నాటాలి.

ఇలా ఉంది..స్థలాలు దొరికన చోట ఇప్పటివరకు సింహభాగం బోర్డులను మాత్రమే ఏర్పాటు చేశారు. అక్కడక్కడా నామమాత్రపు పరికరాలు అమర్చారు. క్రీడా కోర్టులకు చెందిన ఇనుప స్టాండ్లను ఏర్పాటు చేస్తున్నారు. పచ్చదనం జోలికే పోవడం లేదు.

వైరాలో ప్రత్యేక పరిస్థితి..వైరా పురపాలకంలో ప్రత్యేక పరిస్థితి ఉంది. స్పోర్ట్స్ అథారిటీ నుంచి రూ.60 లక్షలు మంజూరు కావడంతో మినీ ఇండోర్ స్టేడియం నిర్మిస్తున్నారు. ప్రస్తుత కలెక్టర్ వీపీ గౌతమ్ దీని నిర్మాణంపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు. ఆయన సూచనలతో రెవెన్యూ, గురుకుల పాఠశాలల పక్కన ఉన్న రూ.కోట్ల విలువ చేసే ప్రభుత్వ స్థలం సుమారు ఎకరం కేటాయించారు. బాస్కెట్‌బాల్, రన్నింగ్‌ట్రాక్, అథ్లెటిక్స్ విభాగాల క్రీడలు, క్రికెట్ కబడ్డీ వంటివి ఇక్కడ ఏర్పాటు చేయిస్తున్నారు. మినీ స్టేడియం అయినప్పటికి క్రీడా ప్రాంగణంగానే గుర్తించారు."క్రీడా ప్రాంగణాల ఏర్పాటులో స్థల లభ్యత ప్రధాన సమస్యగా ఉంది. కొన్నిచోట్ల స్థలాలున్నా వివాదాల్లో ఉండటం ఇబ్బందిగా మారింది."అనిత, వైరా పురపాలక కమిషనర్

# పట్టా ఉంటేనే పంట సాయం



నిజామాబాద్ : యాసంగి సీజన్ పంట పెట్టుబడి సాయం పొందేందుకు రాష్ట్ర సర్కారు కొత్త రైతులకు అవకాశం ఇచ్చింది. ఈ నెల 20 వరకు పట్టా పాసుపుస్తకాలు పొందిన అన్నదాతలకు కూడా రైతుబంధు సాయం అందించేందుకు సడలింపులు ఇచ్చింది. అయితే ఇప్పటి వరకు ఉన్న లబ్ధిదారులకు అదనంగా 7,176 మంది రైతులకు ఈ పథకం వర్తించే వీలుంది.

ఏఈవోలను కలిస్తే చాలు..

రైతులు ఎవరైనా కొత్తగా పొందిన పాసుపుస్తకంతో పాటు ఆధార్‌కార్డు, బ్యాంకు ఖాతాతో కలిపి దరఖాస్తు ఫారాన్ని సంబంధిత క్లస్టర్ వ్యవసాయ విస్తర్ణాధికారికి ఇవ్వాల్సి ఉంటుంది. ఈ నెల 20లోగా పట్టా పొంది ఉన్నవారు మాత్రమే దరఖాస్తుకు అర్హత ఉంటుంది. గత సీజన్లలో రైతుబంధు సాయం అందిన వారు గానీ, వివిధ కారణాలతో అందని వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవద్దని ప్రభుత్వం సూచించింది. గతంలో వివరాలు ఇవ్వని రైతులు (దరఖాస్తు చేసుకోని వారు) ఏఈవోలను సంప్రదించాలని ప్రకటించింది.

పెరగడం.. తరగడం

ఏటేటా కొత్త రైతుల నుంచి దరఖాస్తులు వస్తున్నప్పటికీ లబ్ధిదారుల సంఖ్య పెద్దగా పెరగడం లేదు. వ్యవసాయ భూములు విక్రయించిన వారిని, మరణించిన వారిని తొలగించడం, విరాసత్ ద్వారా పట్టాలు మార్పిడి చేసుకున్నవారు సకాలంలో పథకంలోకి రాకపోవడంతో ప్రయోజనం పొందే వారి సంఖ్యలో మార్పు రావడం లేదు. కోర్టు వివాదాలు, వ్యవసాయేతర భూములుగా మారడం వంటివి కూడా ప్రభావం చూపుతున్నాయి. వేలాది ఎకరాల్లో పార్ట్-బీ కింద ఎలాంటి పట్టాలు లేకుండా ఉన్న భూములకు పంట పెట్టుబడి సాయం అందడం లేదు.

అందరికీ ప్రయోజనం

రైతుబంధు కింద రైతులందరికి లబ్ధి పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. పట్టా పాసుపుస్తకాలు పొందిన వారందరికి సాయం ఇవ్వాలని నిర్ణయించింది. గత సీజన్లో ఎలాంటి భూపరిమితి విధించకుండా ఎకరానికి రూ.5 వేల చొప్పున సాయం అందించినట్లే ఈ సారీ అందరికి నిధులందించాలని సర్కారు భావిస్తోంది. ఈ నెల 28 నుంచి ఆరోహణ క్రమంలో భూవిస్తీర్ణాన్ని బట్టి బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేసే అవకాశాలున్నాయి.

నెలాఖరుకు ఆన్‌లైన్ చేస్తాంరాయుడు తిరుమల ప్రసాద్, జిల్లా వ్యవసాయాధికారిఈ నెల 20 లోగా కొత్తగా పాసుపుస్తకం పొందిన రైతులు దరఖాస్తు చేసుకోవాలి. గతంలో లబ్ధిపొందిన వారు తిరిగి పత్రాలు ఇవ్వాల్సిన అవసరం లేదు. వారి పరిధిలో ఏఈఓలను సంప్రదించాలి. వారు ఇచ్చిన వివరాలను ఈ నెలాఖరులోగా ఆన్‌లైన్ చేసి సర్కారుకు నివేదిస్తాం. ఈసారి కూడా అందరికి విడతల వారీగా ప్రయోజనం అందేలా చూస్తాం.

# గడువు దాటినా లక్ష్యానికి దూరమే!

రాయికల్ :కస్టం మిల్లింగ్ గడువు ముగిసినా జిల్లా మిల్లులు లక్ష్యాన్ని చేరుకోలేదు. 2021-22 వానాకాలం పంట బియ్యం ఎఫ్‌సీఐకి ఇవ్వాల్సిన గడువు నవంబరు 30తో ముగిసింది. అదనంగా గడువు పెంచినా లక్ష్యాన్ని పూర్తి చేయలేకపోయారు. మరో నెల పొడిగించాలని నవంబరు 19న రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాయడంతో కేంద్రం సానుకూలంగా స్పందించి నెలరోజులు అదనంగా గడువు పెంచింది. అది కూడా మరో నాలుగు రోజులు మాత్రమే ఉంది. పెంచిన గడువు దగ్గర పడుతున్నా.. ధాన్యం మర ఆడించి బియ్యం ఎఫ్‌సీఐకి ఇవ్వడం కష్టసాధ్యమే. నిర్దేశిత లక్ష్యానికి మిల్లుల సామర్థ్యానికి అంతరం ఎక్కువ కావడంతో సమయంలోపు పూర్తి చేయలేకపోతున్నారు.

వానాకాలం ధాన్యం...గత వానాకాలం (2021-22)లో జిల్లాలో 390252 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించారు. ఇతర జిల్లాల నుంచి 5610 మె.ట వచ్చాయి. 2,65,227 మెట్రిక్ టన్నుల బియ్యం ప్రభుత్వానికి ఇవ్వాల్సి ఉంది. ఇందులో ధాన్యం మర ఆడించి 1,83,083 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ఎఫ్‌సీఐ)కు అప్పగించారు. ఇంకా 82144 మె.ట బియ్యాన్ని ఎఫ్‌సీఐకి అందివ్వాల్సి ఉంది. అంటే ప్రభుత్వం మిల్లర్లకు మర ఆడించడానికి ఇచ్చిన ధాన్యంలో ఇప్పటి వరకు 69.03 శాతం మాత్రమే ఇవ్వగలిగారు. మిగతా బియ్యం గడువు ముగిసేలోగా ఇవ్వాల్సి ఉంది.

యాసంగి పరిస్థితి మరీ దారుణం..

యాసంగిలో కేటాయించిన ధాన్యం మర ఆడించడంలో ఆలస్యమవుతోంది. కేంద్ర ప్రభుత్వం మొదట ఆసక్తి చూపకపోవడంతో మిల్లుల్లో నిల్వలు పేరుకుపోయిన విషయం తెలిసిందే. ఎట్టకేలకు కేంద్ర ప్రభుత్వం యాసంగి ధాన్యం తీసుకోవడానికి పచ్చజెండా ఊపడంతో మిల్లింగ్ ప్రారంభమైంది. కానీ గడువులోగా మరాడించడం



సాధ్యమయ్యేలా కనిపించడంలేదు. యాసంగి (2021-22) కాలంలో జిల్లా వ్యాప్తంగా 302668 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశారు. ఇతర జిల్లాల నుంచి 4976 మె.ట బియ్యం మర ఆడించడానికి జిల్లాలోని మిల్లులకు చేరుకుంది. ఈ లెక్కన రైస్ మిల్లుల్లో 307645 మె.ట ధాన్యం నిల్వలు చేరుకున్నాయి. 2,09,198 బియ్యం ప్రభుత్వానికి అందించాల్సి ఉంది. ఇప్పటి వరకు 95,990 మె.ట ఎఫ్‌సీఐకి అందించగలిగాయి. ఇంకా 1,13,208 మె.ట బియ్యం ఇవ్వాల్సి ఉంది. జిల్లాలో ఉన్న నిల్వకు మిల్లుల సామర్థ్యాన్ని లెక్కిస్తే మరో మూడు నెలల గడువు ఉంటేగాని ఎఫ్‌సీఐకి పూర్తి స్థాయిలో బియ్యం అందించలేని పరిస్థితి నెలకొంది.

# దర్జాగా కుంటను కమ్మేశారు..!

మెదక్: అక్రమార్కులు దేనిపై కన్నేస్తే అది అన్యాక్రాంతం అవుతోంది. ప్రభుత్వ భూమిలో ఉన్న నీటి వనరును దర్జాగా పూడ్చేసి ఆక్రమించుకోవడం గమనార్హం. ఇక పర్యవేక్షించాల్సిన అధికారులు పట్టించుకోకపోతుండటంతో అనుమానాలకు తావిస్తోంది. వివరాలు ఇలా.. తూప్రాన్ పురపాలిక పరిధి రావెల్లి శివారులోని సాయన్నోళ్ల కుంట 20.17 గుంటల విస్తీర్ణంలో ప్రభుత్వ భూమి ఉన్న కొండ ప్రాంతంలో విస్తరించి ఉంది. ఇక్కడి భూముల విలువ విపరీతంగా పెరగడంతో కుంటపై కొందరు అక్రమార్కుల కన్నుపడింది. అంతే గుట్టుచప్పుడు కాకుండా రాత్రి సమయంలో బండ రాళ్లు, మట్టిని తీసుకొచ్చి అందులో పోసి పూడ్చివేస్తున్నారు. కుంట సమీపంలో వెంచర్ చేసేందుకు సిద్ధమైన స్థిరాస్తి వ్యాపారులే కుంటను పూడ్చివేయించినట్లు స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ భూమిలో ఉన్న సదరు కుంట ద్వారా 150 ఎకరాలకు సాగునీరందుతోంది. రైతులకు



ప్రయోజనం చేకూరుస్తున్న ఈ వనరును పూడ్చివేయిస్తున్నా సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. రాజకీయ నాయకుల అండతోనే ఇదంతా జరుగుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

కుంటను పూడ్చేందుకు సమీపంలోని పెద్ద బండరాళ్లను ఇష్టానుసారంగా పేల్చివేయిస్తున్నారు. ఆ రాళ్లను తీసుకొచ్చి ఇందులో వేస్తుండటం గమనార్హం. దీనిపై ఎవరైనా అధికారులకు ఫిర్యాదు చేస్తే బెదిరిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు దృష్టిసారించి తగు చర్యలు తీసుకోవాలని విన్నవిస్తున్నారు.

పరిశీలించి చర్యలు తీసుకుంటాం: తూప్రాన్ పుర పరిధి రావెల్లి శివారులో మట్టి, రాళ్లతో పూడ్చిన కుంటను పరిశీలించేందుకు అధికారులకు ఆదేశాలిస్తాం. వెంటనే నివేదిక తెప్పించుకొని దాని ఆధారంగా బాధ్యులపై చర్యలు తీసుకుంటాం. నీటి వనరులను ఎవరైనా ఆక్రమించేందుకు యత్నిస్తే చర్యలు తప్పవు.శ్రీనివాసరావు, నీటిపారుదలశాఖ, ఈఈ, మెదక్

# పనుల జాప్యం.. ప్రగతికి అవరోధం

సంగారెడ్డి : జిల్లాలో జడ్పీ నిధుల వినియోగం తీరిది.. జడ్పీ నిధులతో చేపట్టిన పనులు నత్త నడకను తలపిస్తున్నాయి. కేటాయించిన ఏడాదిలోపే నిధులను ప్రగతి పనులకు వినియోగించాలనే నిబంధనలు ఉన్నా.. జిల్లాలో రెండేళ్లుగా తీవ్ర జాప్యం నెలకొంది. 2020-21లో 56 పనులు, 2021-22లో 192 పనులు వివిధ దశల్లో ఉండటమే ఇందుకు నిదర్శనం. పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారుల పర్యవేక్షణలోపం, గుత్తేదారులకు సకాలంలో బిల్లులు చెల్లించకపోవడమే ప్రధాన కారణమనే ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో కథనం.

ఇతర పథకాలకు మళ్లించడంతో..



జిల్లా పరిషత్, మండల పరిషత్‌లకు ప్రభుత్వం పలు రకాల పద్దుల కింద నిధులు కేటాయిస్తోంది. గత డిసెంబరులో జిల్లాకు భారీగా నిధులు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు వెలువరించింది. ఆ తర్వాత జడ్పీ నుంచి రూ.12 కోట్లు, మండల పరిషత్‌ల నుంచి రూ.18కోట్లను 'మన ఊరు-మన బడి' పథకానికి మళ్లించారు. ఏడాది నుంచి 15వ ఆర్థిక సంఘం నిధులు ఒక్కపైసా మంజూరు కాలేదు. జడ్పీకి ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు రూ.4.27 కోట్ల నిధులను స్పెషల్ మ్యాచింగ్ గ్రాంటు కింద నెలవారీగా కేటాయించారు. వాటిని ఖర్చు చేసేందుకు మార్గదర్శకాలు జారీ చేయలేదు. దీంతో ఈ నిధులు కోశాగారంలో మూలుగుతున్నాయి.

క్షేత్ర స్థాయిలో పరిస్థితి.. అందోలు మండలం అక్సాన్‌పల్లిలో అదనపు తరగతుల భవన నిర్మాణానికి రూ.5లక్షలు కేటాయించారు. ప్రస్తుతం ఆయా పనులు పునాది స్థాయిలోనే ఉన్నాయి.

నాగల్‌గిద్ద మండలం శేరితండాలో సామాజిక భవన మరమ్మతులకు రూ.5 లక్షలు విడుదల చేసినా పనులు ఇప్పటికీ చేపట్టలేదు.

అందోలు మండలం పోతిరెడ్డిపల్లిలో అంబేద్కర్ విగ్రహం నుంచి బేగరి కిష్టయ్య ఇంటి వరకు సీసీ డ్రెయిన్ నిర్మాణానికి రూ.2 లక్షలు మంజూరయ్యాయి. ఇప్పటి వరకు పనులు ప్రారంభించలేదు.

మార్చి నెలాఖరు వరకు పూర్తి చేస్తాం..

సీహెచ్ ఎల్లయ్య, జడ్పీ సీఈవో

జిల్లాలో జడ్పీ నిధుల ద్వారా చేపడుతున్న పనులను వేగవంతం చేస్తాం. ప్రతి నెలా ఆయా పనులపై సమీక్ష నిర్వహించి, బిల్లులు త్వరగా అందేలా ఇంజినీరింగ్ అధికారులకు ఆదేశాలు ఇస్తున్నాం. నిర్దేశించిన కాల పరిమితిలో పనులు చేపట్టకపోతే రద్దు చేస్తాం. వచ్చే మార్చి 31 నాటికి పనులన్నీ పూర్తి చేసేలా ముందుకు సాగుతాం.

# భద్రకాళి చెరువుపై ఎందుకింత నిర్లక్ష్యం!

మహబూబాబాద్ : నగరం నడిబొడ్డున ఉన్న భద్రకాళి చెరువుపై అధికారుల నిర్లక్ష్యం వీడటం లేదు. 1986 నుంచి 2014 వరకు వరంగల్ నగర ప్రజల దాహం తీర్చింది. రెండు, మూడేళ్లుగా సుందరీకరణ పనుల పేరుతో చెరువు అనవాళ్లు కనిపించకుండా చేస్తున్నారని సామాజిక కార్యకర్తలు వాపోతున్నారు. వరంగల్, హనుమకొండ నగరాల వారధిగా విస్తరించి ఉన్న చెరువు కట్ట పటిష్ఠతను గ్రేటర్ ఇంజినీర్లు పూర్తిగా విస్మరించారు. గత 10-12 ఏళ్లుగా భద్రకాళి వరదనీటి తాకిడి ఎక్కువగా ఉంటుందని తెలిసి కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించారు. నాలుగైదేళ్లుగా వర్షకాలంలో చెరువు కట్టకు ఎక్కడో ఒక దగ్గర బుంగ పడుతున్నా తాత్కాలిక మరమ్మతులతో సరిపెట్టారు. హనుమకొండ పద్మాక్షిగుట్ట రోడ్డు, హంటర్‌రోడ్డు, ఎన్టీఆర్‌నగర్, పోతననగర్ వైపు భద్రకాళి బండ్ సుందరీకరణ పేరుతో పాత కట్టను చదునుచేసి ఎత్తు తగ్గించారు. చెరువు లోపలి వైపు మట్టి నింపారు. ఇలాంటి కారణాలతోనే వరంగల్ పోతననగర్ వైపు కట్ట తెగిందని నిపుణులంటున్నారు. వరంగల్ జిల్లాలో అతిభారీ వర్షాలు కురుస్తాయని



వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర పురపాలక శాఖ కూడా ఆదేశాలు జారీ చేసింది. స్థానిక అధికారులు దీన్ని పెడచెవిన పెట్టారు. ఐదు రోజుల కిందట హంటర్‌రోడ్డు బొందివాగు నాలా ద్వారా వరదనీరు పోటెత్తి భద్రకాళి చెరువు, బండ్ సమాంతరంగా వరద నీరు పారింది. ముందస్తు జాగ్రత్తలు తీసుకోక పోవడంతో కట్ట తెగింది.

కొనసా..గుతున్న అభివృద్ధి పనులు: భద్రకాళి బండ్ అభివృద్ధి పనులు ఏళ్ల తరబడి కొనసాగుతూనే ఉన్నాయి. కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) ఆధ్వర్యంలో ఐదేళ్ల కిందట ప్రారంభమైన పనులు డీ, ఈ జోన్లలో ఇంకా పూర్తి కాలేదు. గ్రేటర్ వరంగల్ ఆధ్వర్యంలో స్మార్ట్‌సిటీ పథకం ద్వారా సుమారు 4.5 కి.మీ. విస్తీర్ణంలో రెండో విడత భద్రకాళి బండ్ పనులు రెండేళ్లుగా జరుగుతున్నాయి. ఎప్పటిల్లోగ పూర్తవుతాయో అడిగే దిక్కులేదు. స్మార్ట్‌సిటీ పథకం బిల్లులు రావడం లేదని కొన్ని నెలల పాటు పనులు ఆపేశారు. ప్రస్తుతం నిధుల కొరత లేకున్నా పనులు మాత్రం నెమ్మదిగా సాగుతున్నాయి.

# గ్రీన్‌ల్యాండ్ రక్షణకు చర్యలేవీ?

మహబూబాబాద్ : జిల్లా కేంద్రంలో కొన్ని చోట్ల గ్రీన్‌ల్యాండ్స్(మిగులు స్థలం) పరిరక్షణలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. పట్టణంలోని హస్తినాపుర కాలనీలో రైల్వే ట్రాక్ పక్కన ఉన్న కోట్ల రూపాయలు విలువ చేసే 6,989 చదరపు గజాల మిగులు స్థలం చుట్టూ ఎలాంటి రక్షణ చర్యలు తీసుకోకపోవడంతో.. కొందరి అక్రమార్కుల కన్ను పడినట్లు సమాచారం. ఎల్ఎస్ నెంబరు 12063/99/డబ్ల్యూ, 6/2000 సంవత్సరంలో 652, 653, 654, 655, 656 సర్వేనంబర్లతో పాటు మరో ఐదు నంబర్లలో కొందరు వ్యక్తులు వెంచర్ చేసి అప్పటి గ్రామ పంచాయతీకి రెండెకరాలు గ్రీన్‌ల్యాండ్ కింద కేటాయించారు. ఈ స్థలంలో రెండు ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల కోసం సుమారు 20 గుంటల స్థలం కేటాయించగా భవనాలు నిర్మించారు. మిగిలిన సుమారు 7 వేల గజాల స్థలంలో బల్లపరుపు రాళ్లు ఉండటంతో అలాగే వదిలేశారు. 2014లో ప్రస్తుత ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ ఈ మిగులు స్థలంలో రూ.50 లక్షలతో చేపట్టనున్న పురపాలక సంఘం భవన నిర్మాణానికి భూమి పూజ



చేశారు. విషయం తెలుసుకున్న కొందరు గ్రీన్‌ల్యాండ్‌లో శాశ్వత నిర్మాణాలు చేపట్టొద్దని అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో.. ఆ భవన నిర్మాణం నిలిచిపోయింది.

ఆక్రమణదారుల కన్ను

రైల్వే ట్రాక్ సమీపంలో ఉన్న కొంత భూమిలో కొందరు వ్యక్తులు నిర్మాణాలు చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారుల కళుగప్పి ఓ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు, ఆ మిగులు స్థలంపై కన్నేశారు. విడతల వారీగా రాళ్లను తొలగించి ఆ ప్రాంతాన్ని చదును చేస్తున్నా.. పురపాలక అధికారులు పట్టించుకోవడం లేదు. పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న గ్రీన్‌ల్యాండ్స్ రక్షణకు కొన్ని చోట్ల పార్కులు ఏర్పాటు చేశారు. మరికొన్ని ప్రాంతాల్లో పట్టణ ప్రకృతి వనాలు, ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేసి చుట్టూ ప్రహరీ, ఇనుప కంచెను నిర్మాణం చేశారు. సుమారు రూ.15 కోట్ల విలువైన ఈ స్థలం విషయంలో మాత్రం అధికారులు ఎలాంటి పట్టింపు లేనట్లుగా వ్యవహరిస్తున్నారు. మిగులు స్థలం అని బోర్డు ఏర్పాటు చేసి, చుట్టూ హద్దులు నిర్ణయించి రక్షణ చర్యలు చేపట్టకపోవడంతో.. సందేహాలు వ్యక్తమవుతున్నాయి. రైల్వే ట్రాక్ సమీపంలో స్థలం బల్ల పరుపు రాయి ఉండడంతో రాతి శిల్పాలను ఏర్పాటు చేసి ఆహ్లాదకరంగా తీర్చిదిద్దేందుకు అధికారులు దృష్టి సారించాలి. అలాగే దీని సమీపంలో ఉన్న ఓ వేడుకల మందిరంలో కూడా ఇటీవల మిగులు స్థలం కలిసినట్లు ప్రచారం సాగుతోంది. అధికారులు ఇప్పటికైనా.. సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేసినట్లయితే కోట్ల విలువైన భూమి అన్యాక్రాంతం కాకుండా ఉంటుంది.

పరిశీలించి చర్యలు తీసుకుంటాం - కె.ప్రసన్నరాణి, కమిషనర్

హస్తినాపురం కాలనీలో చాలా చోట్ల గ్రీన్‌ల్యాండ్స్ ఉన్నాయి. వాటిలో కొన్నింటికి రక్షణ చర్యలు తీసుకున్నాం. ప్రభుత్వ సంక్షేమ వసతి గృహం పక్కనే ఉన్న స్థలాన్ని పరిశీలించి తగిన రక్షణ చర్యలు చేపడతాం. ఆహ్లాదకరమైన ప్రదేశంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తాం.

# వరదల ఉగ్రరూపం.. రహదారుల ధ్వంసం!!



మహబూబాబాద్ : కుండపోతగా కురిసిన వానలు.. ఉగ్రరూపం దాల్చిన వరదలు.. రహదారులను దెబ్బతీశాయి. చాలా చోట్ల కోతకు గురయ్యాయి.. వంతెనలు ధ్వంసమయ్యాయి. దారుల అంచులు కొట్టుకుపోయి ప్రమాదకరంగా మారాయి. వాహనదారులు ప్రయాణాలు చేయడానికి సాహసించడం లేదు. అధికారులు తాత్కాలిక మరమ్మతులు చేస్తున్నారు. ఆర్అండ్‌బీకు చెందిన 135 రోడ్లు 79.91 కిలోమీటర్ల కొట్టుకుపోవడంతో పాటు కోతకు గురయ్యాయి. నష్టం సుమారు రూ. 24 కోట్లు ఉంటుందని, 56 కల్వర్టులు, వంతెనలు దెబ్బతిన్నాయని వీటి నష్టం రూ.55.52 కోట్లు ఉంటుందని అధికారులు చెబుతున్నారు. దెబ్బతిన్న దారుల అంచుల నష్టం రూ.1.34 కోట్లు ఉందని ఇంజినీరింగ్ అధికారులు అంచనా వేశారు. తాత్కాలిక మరమ్మతులకు రూ.6.34 కోట్లు, శాశ్వత మరమ్మతులకు సుమారు రూ.150 కోట్లు ఖర్చు అవుతుందని అంచనాలు రూపొందించారు. పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్‌శాఖకు చెందిన 314 రోడ్లు 434.51 కిలోమీటర్ల మేర దెబ్బతిన్నాయి.

నర్సంపేట మండలంలోని మహేశ్వరం నుంచి పర్శనాయక్‌తండాకు వెళ్లే రోడ్డు ఇది. ఎనిమిదేళ్ల కిందట బీటీ వేశారు. మహేశ్వరం, పర్శనాయక్‌తండా, కమ్మపల్లి, దాసరిపల్లి, నాగుర్లపల్లి గ్రామాలకు ఇదే రహదారి. నిత్యం వందలాది వాహనాలు తిరుగుతుంటాయి. ఇటీవల వాగు ఉధృతికి రోడ్డు సగం వరకు కోతకు గురైంది.

దుగ్గొండి మండలం తిమ్మంపేట నుంచి నర్సంపేట మండలం కమ్మపల్లి గ్రామాల మధ్య ప్రధాన లింకు రోడ్డు ఇది. ఐదు నెలల కిందట బీటీ చేశారు. ఇటీవల వరదల సందర్భంగా కల్వర్టుకు గండి పడింది. రెండు మండలాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. తక్షణ మరమ్మతులకు రూ.2 లక్షలతో ప్రతిపాదనలు పంపించామని పీఆర్ డీఈ ఇజ్జగిరి తెలిపారు. మండంలోని చంద్రయ్యపల్లి వద్ద వరదలకు కొట్టుకుపోయిన రోడ్డు ఇది. మండలంలో కొమ్మాల- రాంచంద్రాపురం, గీసుకొండ - మొగిలిచెర్ల, వంచనగిరి- స్తంభంపెల్లి, మనుగొండ- చంద్రయ్యపల్లి రోడ్లు దెబ్బతిన్నాయి. వాహనాలు వెళ్లలేని పరిస్థితి. రూ.3.5 కోట్లతో మరమ్మతులకు ప్రతిపాదనలు పంపినట్లు పీఆర్ డీఈ జ్ఞానేశ్వర్ తెలిపారు.

మండల కేంద్రం నుంచి చంద్రుగొండ, గొల్లపల్లి, బంజరుపల్లి మీదుగా వరంగల్‌కు వెళ్లే రోడ్డు ఇది. 20 కిలోమీటర్లు ఉంటుంది. చంద్రుగొండ-నెక్కొండ మధ్య కిలోమీటర్ మేర రోడ్డు పూర్తి ధ్వంసం అయింది. రెండేళ్ల క్రితం కురిసిన భారీ వర్షాలకు కూడా రోడ్డు దెబ్బతినడంతో తాత్కాలిక మరమ్మతులు చేశారు. ఇటీవల ప్యాచ్ వర్క్ కూడా చేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పూర్తి ధ్వంసమై వాహనాలు వెళ్లలేని పరిస్థితి నెలకొంది.

వరంగల్ నగరంలోని అండర్ బ్రిడ్జి వద్ద రోడ్డు దుస్థితి ఇది. పదేళ్ల కిందట సీసీరోడ్డు వేశారు. చింతల్, పాలగుట్ట, శివనగర్, గణపతినగర్ కాలనీ మీదుగా వరంగల్ రైల్వే స్టేషన్ వరకు, అటు నుంచి ఖిలావరంగల్ వరకు ఈ మార్గం గుండా నిత్యం వేలాది వాహనాలు తిరుగుతాయి. రూ.15 కోట్లతో అండర్ బ్రిడ్జి నుంచి చింతల్ వరకు సీసీ పునరుద్ధరణకు ప్రతిపాదించారు.

మండలంలోని గోవిందాపూర్ శివారు లైన్‌తండా, మూడుచెక్కలపల్లి గ్రామాలను కలిపే రోడ్డు ఇది. మూడు నెలల కిందటే వేశారు. వరదలకు సుమారు వంద మీటర్ల వరకు తారు కొట్టుకుపోయి కంకర తేలింది. గోవిందాపూర్, లైన్‌తండా, మూడు చెక్కలపల్లి గ్రామాల ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు.

రంగంపేట కూడలి భద్రకాళి ఆలయం వంతెన రెయిలింగ్ ఇది. ఇటీవల భారీ వరదలకు దెబ్బతిని ప్రమాదకరంగా మారింది. నగరంలోని పలు ప్రధాన, అంతర్గత రోడ్లు కోతకు గురయ్యాయి. బొందివాగు నాలా వరదనీటి ప్రవాహనికి హంటర్‌రోడ్, సంతోషిమాత గుడి, సీఎస్సాఆర్ గార్డెన్ కూడలిలో కొత్తగా వేసిన బీటీ రోడ్డు పాడైంది. పోతననగర్ నాలా ఉధృతితో కొత్తగా తారువేసిన రోడ్లు కోతకు గురయ్యాయి.

రవాణా వ్యవస్థను మెరుగు పరిచాం

- నాగేందర్‌రావు, ఆర్అండ్‌బీ ఎస్ఈ, వరంగల్

వరదల కారణంగా రహదారులు, వంతెనలు దెబ్బతిన్నాయి. పలు చోట్ల రాకపోకల పునరుద్ధరణకు తాత్కాలిక మరమ్మతులు చేపట్టాం. ప్రయాణాలు కొనసాగుతున్నాయి. శాశ్వత మరమ్మతులకోసం అంచనాలు రూపొందించి సర్కారుకు పంపించాం.

# మహిళా డెయిరీ మరో ముందడుగు



మహబూబాబాద్ : ములుకనూర్ డెయిరీ ఏర్పాటు చేసుకొని మహిళలు ఏ రంగంలోనైనా రాణిస్తారని నిరూపించారు. వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా పాలు, పాల పదార్థాలు నాణ్యమైనవి తయారు చేసి మార్కెట్‌లో సత్తా చాటారు. డెయిరీ రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా పాల డెయిరీని ఆధునీకరించుకుంటూ ముందుకు సాగుతున్నారు. జాతీయ పాడి పరిశ్రమాభివృద్ధి సంస్థ సహకారంతో రూ.12 కోట్లతో ఆధునిక యంత్రాలు ఏర్పాటు చేసుకొన్నారు. మహాసభ నిర్వహించుకుంటున్న డెయిరీపై ప్రత్యేక కథనం. రూ.150 కోట్ల వ్యాపారంమహిళా డెయిరీ పరిధిలో 200 పాల సంఘాల్లోని 23,827 మంది సభ్యులు ఉన్నారు. ఆయా సంఘాల ద్వారా రోజుకు 65వేల లీటర్ల పాల సేకరణ చేస్తూ, 80 వేల లీటర్ల ఉత్పత్తుల అమ్మకాలతో గతేడాది రూ.150 కోట్ల మేర వ్యాపారం చేసింది. మరోవైపు సభ్యుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తోంది. గిట్టుబాటు ధర కల్పించడంతోపాటు వచ్చే లాభాలను ఏటా బోనస్ రూపంలో పంపిణీ చేసి అండగా నిలుస్తోంది. గత బతుకమ్మ పండగకు సగటున మహిళలకు రూ.5వేల నుంచి రూ.10వేల బోనస్ పంచుతున్న ఏకైక డెయిరీ ములుకనూర్ కావడం గమనార్హం. పాడి పశువులకు రాయితీపై దాణా, మందులు పంపిణీ చేస్తున్నారు. సభ్యురాలు, సభ్యురాలి భర్త మృతి చెందితే బీమా కల్పిస్తోంది.

నాణ్యతలో కచ్చితత్వం

జాతీయ పాడి పరిశ్రమాభివృద్ధి సంస్థ సహకారంతో నూతన ప్లాంటు ఏర్పాటు చేసింది. కొత్త ప్లాంటులో 1.50 లక్షల లీటర్ల పాల నిల్వ సామర్థ్యంతో గంటకు 10వేల లీటర్ల పాలను శుద్ధి చేసే ఆధునిక యంత్రాలను ఏర్పాటు చేశారు. వేడి నీళ్లు, సబ్బు నీళ్లు, శుద్ధనీటితో పాల ప్యాకెట్లు శుద్ధిచేస్తారు. పాల నాణ్యత, ఉష్ణోగ్రతను ఈ యంత్రాలు నియంత్రిస్తాయి. నిర్దేశించిన నాణ్యత లేకుంటే మోటార్లు పని చేయవని డెయిరీ జనరల్ మేనేజరు భాస్కర్‌రెడ్డి తెలిపారు. కొత్త యంత్రాలతో పాలు, పెరుగు, మజ్జిగ, పన్నీరు, బాదం, స్వీట్లు తదితర పాలపదార్థాలు తయారు చేయనున్నారు.

నేడు 21వ మహాసభ

ములుకనూర్ మహిళా డెయిరీలో సోమవారం 21వ మహాసభ నిర్వహించనున్నట్లు డెయిరీ అధ్యక్షురాలు బుర్ర ధనశ్రీ, జీయం భాస్కర్‌రెడ్డి తెలిపారు. డెయిరీ పరిధిలోని పాల సంఘాల అధ్యక్షులు హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.

# ఆర్టీసీకి రూ.3.54 కోట్ల నష్టం

మహబూబాబాద్ : అధిక వర్షాలతో చెరువులు, వాగులు పొంగి పొర్లాయి. చాలా చోట్ల రోడ్లు దెబ్బతిన్నాయి. వరద రహదారులపైకి చేరడంతో అనేక గ్రామాలకు రాకపోకలు నిలిచాయి. నష్టాలను అధిగమించి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న తరుణంలో భారీ వర్షాల కారణంగా ఆర్టీసీ సంస్థ నష్టాన్ని చవిచూసింది. 50 శాతం మాత్రమే బస్సులు నడిచాయి. శుక్ర, శనివారాల్లోనూ అన్ని మార్గాలకు బస్సులు వెళ్లలేదు. ఈ నాలుగు రోజుల్లో ఆర్టీసీకి రూ.3.54 కోట్ల నష్టం వచ్చింది.

డిపోల్లోనే బస్సులు ఆర్టీసీ వరంగల్ రీజియన్‌లోని తొమ్మిది డిపోల పరిధిలో 984 బస్సులు నిత్యం వివిధ ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తుంటాయి. గత నాలుగు రోజుల్లో 250 బస్సులే తిరిగాయి. వరదలు, రోడ్లు కోతలకు గురైన కారణంగా అనేక ప్రాంతాలకు సర్వీసులు నడవలేదు. డిపోల్లోనే నిలిపివేశారు. నాలుగు రోజుల్లో రూ.5.65 కోట్ల ఆదాయం రావాల్సి ఉండగా రూ.2.11 కోట్లు మాత్రమే వచ్చింది. హనుమకొండ - కరీంనగర్, సిద్దిపేట, హుస్నాబాద్, హనుమకొండ - ఏటూరునాగారం, వాజేడు, హనుమకొండ - వర్ధన్నపేట, మహబూబాబాద్, నర్సంపేట, ఖమ్మం తదితర ప్రధాన మార్గాలు, వివిధ గ్రామీణ ప్రాంతాలకు చాలా బస్సుల రాకపోకలు నిలిచాయి.

అనుకూలమైన మార్గాల్లో నడిపాం

జే.శ్రీలత, ఆర్ఎం

ఆర్టీసీ రీజియన్‌కు రూ.3.54 కోట్ల నష్టం వచ్చింది. రహదారులు దెబ్బతిన్న, వరద నీటి ప్రభావం ఉన్న ప్రాంతాలు మినహా అనుకూలమైన ప్రాంతాలకు సర్వీసులు నడిపించాం. లాభ నష్టాలను ఆలోచించకుండా ప్రయాణికుల సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకుని బస్సులు నడిపిస్తున్నాం.

# ఎర్రబారుతున్న పత్తి

మెట్‌పల్లి: గత ఏడాది పత్తికి బహిరంగ మార్కెట్‌లో అధిక ధర పలికింది. దీంతో రైతులు తెల్ల బంగారం సాగుకు ముందుకు వచ్చారు. రోహిణి కార్తెకు అంటే జూన్ నాటికి దుక్కులు దున్ని సిద్ధం చేశారు. నల్లరేగడి నేలల్లో తొలకరి వర్షాలకు ముందే, ఎర్రనేలల్లో తొలకరి వర్షాల తరవాత పత్తి విత్తనాలు విత్తారు. తరవాత ఎండలు తీవ్రం కావడంతో విత్తనాలు మొలకెత్త లేదు. దీంతో రెండోసారి విత్తగా ఆశాజనకంగా మొలకెత్తాయి. అయితే వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పత్తి పంటలో కలుపు మొక్కల బెడద పెరిగింది. మరోవైపు మొక్కలు ఎర్రబారి ఎదుగుదల నిలిచిపోవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.

జిల్లాలో ఈ ఏడాది సుమారు 46 వేల ఎకరాలకు పైగా పత్తిసాగు చేసినట్లు వ్యవసాయశాఖ అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. రైతులు పత్తి సాగుకు వేసవిలోనే దుక్కులు సిద్ధం చేసి తొలకరి వర్షాలకు విత్తనాలు విత్తారు. పంట సాగు ఆరంభంలోనే వాతావరణ ప్రతికూల పరిస్థితులు నెలకొనడంతో రైతులు అయోమయానికి లోనయ్యారు. విత్తనాలు మొలకెత్తి నెలన్నర అవుతుంది. ఆరంభంలోనే ఎడతెరిపి లేకుండా వర్షాలు కురవడంతో కలుపు మొక్కల సమస్య ఎక్కువగా ఉంది. మొక్కలు చిన్నగా ఉండటంతోపాటు భూమిలో అధిక తేమశాతం



వల్ల ఎర్రబారి ఎదుగుదల లేక నిలిచిపోయాయి. మొక్కలు ఆశించిన స్థాయిలో పెరుగుదల లేక దిగుబడిపై ప్రభావం చూపనుందని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.

రూ. 1.50 లక్షల పెట్టుబడి పెట్టా

నాకున్న అయిదు ఎకరాలతో పాటు మరో అయిదు ఎకరాలు కౌలుకు తీసుకుని ఈ ఏడాది పత్తి సాగు చేశాను. దుక్కులు దున్నడానికి రూ.50 వేలు, కౌలుకు రూ.50 వేలు, రెండు పర్యాయాలు విత్తటంతో విత్తనాలకు రూ. 40 వేలు, కూలీలకు రూ.10 వేలు మొత్తం రూ.1.50 లక్షలు పెట్టుబడి అయింది. పత్తి పంటలో కలుపు మొక్కల బెడద తీవ్రమైంది. ఎడతెరిపి లేని వర్షాల వల్ల మొక్కలు ఎర్రబారడంతో పెరుగుదల ఆదిలోనే నిలిచిపోయింది. వర్షాలు తగ్గుముఖం పట్టిన తరవాత పక్షం రోజుల వరకు సస్యరక్షణ చర్యలు చేపట్టడం సాధ్యపడదు. రైతులు అప్పుల్లో కూరుకుపోయే ప్రమాదం నెలకొంది. ప్రభుత్వం ఆర్థిక తోడ్పాటు కల్పించాలి.

ముదాం రాకేశ్, కౌలు రైతు, మామిడిపల్లి

రెండున్నర ఎకరాల్లో సాగు

నాకున్న తొమ్మిది ఎకరాల్లో గత ఏడాది పూర్తిస్థాయిలో వరిసాగు చేశాను. పత్తికి బహిరంగ మార్కెట్‌లో మంచి ధర లభించడంతో ఈ ఏడాది రెండున్నర ఎకరాల్లో పత్తి, ఆరు ఎకరాల్లో వరి సాగు చేశాను. పొలంలో నీరు నిలిచి ఉండటంతో పత్తిమొక్కలు ఎర్రబారుతున్నాయి. వర్షాలు మరో వారం రోజుల పాటు కొనసాగితే పత్తి తొలగించి వరినాట్లు వేసే ఆలోచన ఉంది. దీనివల్ల సుమారు రూ.30 వేల వరకు పెట్టుబడి వ్యయం కానుంది.

పుల్కం మహేందర్, నర్సింగాపూర్, చందుర్తి మండలం

నీరు నిల్వ ఉండకుండా చూడాలి

పత్తి సాగు చేసిన రైతులు వ్యవసాయ క్షేత్రాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలి. నీరు ఉంటే కాలువల ద్వారా బయటకు పంపించాలి. వర్షాలు తగ్గుముఖం పట్టగానే కూలీల సహాయంతో కలుపు మొక్కలు తొలగించాలి. దీంతో ఎర్రబారిన మొక్కలు తొందరగా పెరుగుదలకు వస్తాయి. 19-19-19, యూరియా, పోషక విలువలు కల్గిన ద్రావణం పిచికారీ చేయాలి. భూమిలో తేమశాతం తగ్గగానే దమ్ము, గొర్రు కొట్టాలి. రైతులు అధైర్య పడొద్దు. పత్తిసాగు సస్యరక్షణకు సమయం ఉంది. భాస్కర్, జిల్లా వ్యవసాయాధికారి

# అసంపూర్తి పనులు.. తప్పని వెతలు

మెట్‌పల్లి: మెట్‌పల్లి మండలంలోని పెద్దాపూర్ శివారులో 1983లో ఎస్సారెస్పీ క్వార్టర్లలో బాలుర గురుకుల పాఠశాలను ఏర్పాటు చేశారు. గురుకుల పాఠశాలను ఇంటర్మీడియట్ కళాశాలగా అప్‌గ్రేడ్ చేశారు. 2017లో నూతన భవన నిర్మాణానికి రూ.4.25 కోట్లు మంజూరైనా పూర్తిస్థాయిలో పనులు చేయలేదు. పాత గదులు శిథిలావస్థకు చేరుకోవడంతో అసంపూర్తి భవనంలో కొన్ని తరగతులను కొనసాగిస్తున్నారు. తలుపులు లేక ఇటీవల కురిసిన భారీ వర్షానికి వరండా నుంచి గదుల్లోకి వర్షపు నీరు చేరింది. గురుకుల పాఠశాల, కళాశాలలో సుమారు 600 మంది విద్యార్థులు ఉన్నారు. ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు వేర్వేరుగా వసతి ఉంది. ప్రథమ సంవత్సరం విద్యార్థులకు వసతి గదులు బాగానే ఉన్నప్పటికి, ద్వితీయ సంవత్సరం విద్యార్థులున్న వసతి గదులు కొద్దిగా ఉరుస్తున్నాయి. ఐదో తరగతి నుంచి పదో తరగతి వరకు విద్యార్థులకు వసతి గదులు సరిగా లేవు. రేకుల గదుల్లో కొన్ని తరగతుల వారిని ఉంచగా కిటికీలు సరిగా లేక, కోతులు రేకులపైకి ఎక్కడంతో వరుసగా కురుస్తున్న వర్షాలకు నీరు లీకవుతుంది. దీంతో వర్షాలు కురిసినపుడు విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ గడపాల్సి వస్తోంది.

ఇళ్లకు వెళ్లిన విద్యార్థులు

రూ.4.25 కోట్లతో చేపట్టిన 24 గదుల నిర్మాణం పూర్తయింది. గదులకు ఇంకా తలుపులు బిగించలేదు. విద్యుత్ సౌకర్యం కూడా ఏర్పాటు చేయలేదు. ఇటీవల కురిసిన భారీ వర్షానికి తలుపుల లేక, పైఅంతస్తులో పనులు పూర్తికాక వర్షపు నీరు వరండా నుంచి తరగతి గదుల్లోకి చేరింది. వసతికి ఉపయోగిస్తున్న కొన్ని గదులు వర్షానికి తడిగా మారాయి. భారీ వర్షానికి విద్యార్థులు ఇబ్బందులు పడుతుండడంతో పాటు ప్రభుత్వం సెలవులు ప్రకటించడంతో తల్లిదండ్రులు తమ పిల్లలను ఇళ్లకు తీసుకెళ్లారు. శనివారం కేవలం ఒక విద్యార్థి మాత్రమే ఉండగా, మిగతా అందరూ ఇళ్లకు వెళ్లిపోయారు.

ఇబ్బందులు పడుతున్నాం

నూతనంగా నిర్మిస్తున్న భవనం పనులు ఇంకా పూర్తి కాలేదు. గదులకు తలుపులు, విద్యుత్ సౌకర్యం లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పాత రేకుల షెడ్డు గదుల పైకి కోతులు ఎక్కి అదిలించడంతో వర్షం కురిసినపుడు నీరు లీకవుతుంది. వర్షాల దృష్ట్యా ప్రభుత్వం సెలవులు ప్రకటించడంతో విద్యార్థులను తల్లిదండ్రులు ఇళ్లకు తీసుకెళ్లిపోయారు. మళ్లీ ఆదివారం అందరూ తిరిగి వస్తారు. సోమవారం నుంచి తరగతులు జరుగుతాయి. విద్యాసాగర్, ప్రిన్సిపల్

# కేటీపీఎస్‌లో రూ. 15 కోట్లతో వార్షిక మరమ్మతులు

పాల్వంచ : రాష్ట్ర గ్రిడ్‌లో కీలకపాత్ర పోషిస్తున్న పాల్వంచలోని కొత్తగూడెం థర్మల్ విద్యుత్కేంద్రం (కేటీపీఎస్) వార్షిక మరమ్మతులకు జెన్కో యాజమాన్యం సన్నాహాలు చేస్తోంది. కర్మాగారాల్లో రెండేళ్లకోసారి ఓవరాల్ పనులు నిర్వహించాలి. కేటీపీఎస్ ఐదో దశలో 250 మెగావాట్ల సామర్థ్యం గల 10వ యూనిట్‌లో వార్షిక మరమ్మతులు ఇప్పటికే పూర్తిచేయాల్సి ఉంది. ఆరో దశలో 500 మెగావాట్ల సామర్థ్యం గల 11వ యూనిట్ ఓవరాల్ పనుల సమయమూ దగ్గర పడుతోంది. గత వార్షిక మరమ్మతులు సకాలంలో పూర్తిచేయకపోవడం, పదో యూనిట్‌లో పలుమార్లు సాంకేతిక లోపాలు తలెత్తడం, బాయిలర్ ట్యూబ్ లీకేజీల పరంపర నేపథ్యంలో వీలైనంత త్వరగా పనులు చేపట్టడం అనివార్యమైంది.

అధునాతన సాంకేతికతకు ప్రాధాన్యం

గత వార్షిక మరమ్మతులు పదో యూనిట్‌లో 2021, జులై 6న..



పదకొండో యూనిట్‌లో 2021, డిసెంబరు 10న పూర్తిచేశారు. ఈ సారి కూడా ఆయా యూనిట్‌లలో 45 రోజుల చొప్పున పనులను చేపట్టనున్నారు. సంబంధిత ఒప్పంద సంస్థ బీహెచ్ఈఎల్ నిపుణులు, ఇంజినీర్లు, ఉద్యోగులు మరమ్మతులు పూర్తిచేయనున్నారు. పదో యూనిట్‌లో క్రితం సారి రూ.32 కోట్ల భారీ వ్యయంతో హ్యూమన్ మెషీన్ ఇంటర్ఫేస్(హెచ్.ఎం.ఐ), డిజిటల్ కంట్రోల్ సిస్టం(డీసీఎస్) సాంకేతిక విధానాన్ని వినియోగించడం విశేషం. ఈసారి రూ.9 కోట్లతో 'హియర్ ప్రీ హీటర్' అనే ఆధునిక యంత్రాన్ని వినియోగించనున్నారు. పదకొండో యూనిట్‌లో అన్నిరకాల పనులకు రూ.6 కోట్ల వరకు ఖర్చు చేయనున్నారు. రెండు యూనిట్లు కలిపి మొత్తం రూ.15 కోట్ల అంచనా వ్యయంతో ఓవరాల్ పనులు చేపట్టేందుకు సంబంధిత యంత్రాంగం సిద్ధమవుతోంది.

10, 11వ యూనిట్ల వార్షిక మరమ్మతుల గడువు ఇప్పటికే ముగిసింది. వచ్చే నవంబరులో తొలుత 11వ యూనిట్‌లో ఓవరాల్ పనులు ప్రారంభించనున్నాం. డిసెంబరులో పదో యూనిట్ పనుల నిర్వహణ ఉంటుంది. జెన్కో యాజమాన్యం ఇప్పటికే ఆ దిశగా కసరత్తు ప్రారంభించింది. ఇందులో భాగంగా అంచనాలపై కార్యాచరణ ప్రారంభించాం. ఎం. ప్రభాకర్‌రావు, సీఈ

# తరుణ వ్యాధుల వేళ.. ఆరోగ్యం జాగ్రత్త

ఖమ్మం : మైదాన ప్రాంతాల్లో తరుణ వ్యాధులు విజృంభించే సమయమిది. కీటక, నీటి జనిత సంబంధ రోగాలూ వ్యాప్తి చెందుతాయి. ఈ క్రమంలో గర్భిణులు ఆరోగ్య సంరక్షణలో అప్రమత్తంగా ఉండాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. కలుషిత ఆహారం, మురుగు, నిల్వ నీరుపై వాలే దోమల కారణంగా ఇన్‌ఫ్లుయెంజా, డెంగీ, గన్యా, మలేరియా, టైఫాయిడ్, హెపటైటిస్-ఎ వంటి వ్యాధులు సోకే ప్రమాదం ఉంది. స్క్రబ్‌టైఫస్ అనే ప్రాణాంతక జ్వరం కూడా వ్యాప్తిచెందుతోంది. దగ్గు, జలుబు, వాంతులు, విరోచనాలు, గొంతు, కడుపు నొప్పి, శ్వాసకోశ సమస్యలతో కూడిన జ్వరం, తీసుకునే ఆహారం జీర్ణం కాకపోవడం వంటివాటిని తరుణ వ్యాధులుగా గుర్తించవచ్చు. ఈ సమయంలో హైరిస్క్ ప్రసవ సమయం దగ్గరపడిన గర్భిణులు చాలా అప్రమత్తంగా ఉండాలని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

పరిశుభ్రత.. ముందు జాగ్రత్తలు మేలు

గర్భిణులు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వాలి. తేమగా ఉన్న ప్రాంతాలు, జారుడు ప్రదేశాలకు వెళ్లొద్దు. దోమకాటుకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. దోమ తెరలు వినియోగించాలి. హైరిస్క్ ఉన్నవారిలో సహజంగానే రక్తం గడ్డకట్టే గుణం ఎక్కువగా ఉంటుంది. డెంగీ, మలేరియా, గన్యా వంటి విషజ్వరాలు సోకితే ప్రమాదం మరింత ఎక్కువ. గర్భస్థ శిశువు ఆరోగ్యంపైనా ఇది ప్రభావం చూపుతుంది. కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలి. లేదంటే డయేరియా బారినపడే అవకాశముంది. కలుషిత ఆహారాన్ని దరిచేరనీయొద్దు. ఆకుకూరలు, కూరగాయలు బాగా శుభ్రం చేసుకుని వండుకోవాలి. సాధారణ స్థితిలో ప్రొటీన్లు, పోషక విలువలు బాగా ఉన్న ఆహారాన్ని తీసుకోవచ్చు. జనసంచార ప్రదేశాలకు వెళ్లాల్సి వస్తే తప్పనిసరిగా మాస్క్ ధరించాలి. వర్షాల కారణంగా రవాణా వ్యవస్థ దెబ్బతినే అవకాశం ఉంది. ఈ పరిస్థితుల్లో కాన్పు సమయానికి కొద్ది రోజుల ముందే ఆసుపత్రులకు చేరుకోవాలి.

గండం గట్టెక్కి.. బిడ్డను ముద్దాడి

వరదల వేళ ఆసుపత్రులకు గర్భిణుల తరలింపు

37 మందికి సురక్షితంగా కాన్పు

ఆపద పొంచిఉందని గుర్తించినప్పుడు ముందు జాగ్రత్తలు తీసుకుంటే సురక్షితంగా బయటపడగలం. లేదంటే ఊహించని కష్టాలు ఎదురవడం తథ్యం. వరదల వేళ నిండు గర్భిణుల విషయంలోనూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉన్నతాధికారులు, వైద్యారోగ్య శాఖ బృందం ముందుచూపుతో వ్యవహరిస్తున్నారు. ప్రసవ సమయం దగ్గరపడిన వారిని ముందే ఆసుపత్రులకు తరలించి సురక్షిత కాన్పులు జరిగేలా చూస్తున్నారు.ప్రస్తుత వర్షాలకు మన్యం ప్రాంత వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. కొన్ని మారుమూల గ్రామాలతో సంబంధాలూ తెగిపోయే అవకాశముంది. ఈ సమయాల్లో ఎవరికైనా అత్యవసర వైద్యం అవసరమైతే పడరాని పాట్లు పడాల్సిందే. ముఖ్యంగా గర్భిణులకు పురిటినొప్పులొస్తే ఆ బాధ వర్ణనాతీతం. తరలించేందుకు వాహనాల్లేక.. మార్గం సక్రమంగా లేక ప్రసవ వేదనతో తల్లడిల్లాల్సిన పరిస్థితి. గతంలో ఆపద ఎదురైనప్పుడు జెట్టీలు, కావళ్లు కట్టి.. ఎన్నో ప్రమాదాలు దాటి గర్భిణులను ఆసుపత్రులకు చేర్చారు. ఈ పరిస్థితి ఇంకెవరికీ ఎదురుకావొద్దన్నదే జిల్లా వైద్యశాఖ ఆలోచన. దీంతో ప్రసవ అంచనా సమయానికి (ఇ.డి.డి.-ఎస్టిమేటెడ్ డెలివరీ డేట్) 15 రోజుల ముందే సమీప ఆసుపత్రులకు తరలిస్తున్నారు. తాము వెళ్లలేమని మొండికేసిన వారికి కౌన్సెలింగ్ ఇస్తున్నారు. ఇటీవల వర్షాల నేపథ్యంలో చర్ల, దుమ్ముగూడెం, ఇల్లెందు, ములకలపల్లి, పాల్వంచ మండలాలకు చెందిన 126 మందిని గుర్తించి.. వారిలో 115 మందిని స్థానిక సామాజిక, ప్రాథమిక, ఏరియా ఆరోగ్య కేంద్రాలకు తరలించారు. మరో 11 మంది నివాస ప్రాంతాలు వరద ప్రభావానికి గురయ్యే అవకాశం లేకపోవడంతో ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. ఆసుపత్రుల్లో చేరిన వారిలో ఇప్పటి వరకు 37 మందికి వైద్య సిబ్బంది సురక్షిత కాన్పు చేయడం విశేషం.

# వానల వేళ పంటలు జాగ్రత్త



ఖమ్మం : ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉద్యాన పంటలకు పెట్టింది పేరు. మామిడి, జామ, నిమ్మ, బొప్పాయి వంటి వాటితో పాటు సొర, బీర, కాకర, బోడకాకర, పొట్ల, వంగ, టమాట, మిరప లాంటి పంటలను అధిక విస్తీర్ణంలో సాగు చేస్తున్నారు. భారీ వర్షాల కారణంగా వివిధ దశల్లో ఉన్న ఉద్యాన పంటలు దెబ్బతినే ప్రమాదం ఉంది. రైతులు సకాలంలో తగిన జాగ్రత్తలు తీసుకుని నష్ట నివారణ చర్యలు చేపట్టాలని ఖమ్మం జిల్లా వైరా కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ జె. హేమంత్‌కుమార్, శాస్త్రవేత్త వి.చైతన్య తెలిపారు.

మామిడి...: ప్రస్తుతం కోతలు పూర్తయి, శాఖీయ దశలో ఉన్నాయి. తోటలో అధికంగా ఉన్న నీటిని తీసివేయాలి. లి విరిగిన కొమ్మలను కత్తిరించి పైభాగాన బోర్డోపేస్టు లేదా కాపర్ ఆక్సీక్లోరైడ్‌ను పూతగా పూయాలి. లి ఒక్కో చెట్టుకు 500 గ్రాముల యూరియా, 417 గ్రాముల మ్యూరేట్ ఆఫ్ పొటాష్, 25 కిలోల పశువుల ఎరువును వేయాలి. లి చెట్లు త్వరగా కోలుకునేందుకు పొటాషియం నైట్రేట్ 10 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

జామ...: జామ కాత దశలో లేత తోటలు శాఖీయ దశలో ఉన్నాయి రీమొక్క మొదళ్ల వద్ద కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా/లీ చొప్పున వేయాలి. లి పొటాషియం నైట్రేట్ 10 గ్రా./లీ నీటికి కలిపి పిచికారీ చేయాలి

బొప్పాయి...: ప్రస్తుతం లేత తోటలు, శాఖీయ దశలో, ముదురు తోటలు కాయ ఎదుగుదల దశలో ఉన్నాయి. లి మెటలాక్సిల్ ఎంజెడ్ 3 గ్రా. లేదా కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా/లీ. నీటికి కలిపి మొదళ్ల దగ్గర పోయాలి. లి సూక్ష్మపోషకాల మిశ్రమాన్ని 5 గ్రా/లీ నీటికి కలిపి పిచికారీ చేయాలి. పండు కుళ్లు నివారణకు హెక్సాకొనజోల్ 2 మి.లీ. లేదా డైఫెన్ కొనజోల్ 0.5 మి.లీ.ం0.5మి.లీ.(స్టిక్కర్) జిగురు మందును పిచికారీ చేయాలి

నిమ్మ...: ప్రస్తుతం నిమ్మ శాఖీయ దశలో ఉంది. విరిగిన కొమ్మలను కత్తిరించి పైభాగాన బోర్డు మిశ్రమాన్ని వేయాలి. లి 8 సంవత్సరాల పైబడి కాపునిస్తున్న తోటల్లో చెట్టుకు 500 గ్రా.లు యూరియా, 70 గ్రా.ల పొటాష్‌ను వేసుకోవాలి. చెట్టు మొదళ్ల దగ్గర 1 శాతం బోర్డో మిశ్రమం లేదా కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా./లీ. నీటికి కలిపి పోయాలి

కూరగాయల పంటలు...: పందిరిపై కాకుండా కింద పాకించి ఉంటే మొక్కలకు వెదురు కర్రలతో ఊతమివ్వాలి. ఆకులపై ఆశించే అక్షంతల పురుగు, చిత్తపురుగుల నివారణకు వర్షాలు ఆగిన వెంటనే క్లోరిపైరిఫాస్ 2 మి.లీ. లేదా థయోడికార్బ్ 1 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. ఆకుమచ్చ తెగులు నివారణకు కార్బండాజిమ్ 1 గ్రా/లీ. లేదా మాంకోజెబ్ 2.5గ్రా./లీ. నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి. లి బూజు తెగులు నివారణకు మెటలాక్సిల్ ం మాంకోజెబ్ 2 గ్రా/లీ. కలిపి పిచికారీ చేసుకోవాలి.

# జలాశయాలు నిండినా... సాగర్ పైనే ఆశలు



ఖమ్మం : జిల్లాలో ఈ సీజన్‌లో ఆలస్యంగానైనా వర్షాలు విస్తారంగా కురిశాయి. చెరువులు, కుంటలు, మధ్యతరహా ప్రాజెక్టులు నిండుకుండలను తలపిస్తున్నాయి. వరుణుడి కరుణతో మెట్ట పంటల సాగుకు భరోసా కలిగింది. ఖరీఫ్‌లో వరి సాగుచేసే రైతులు మాత్రం నాగార్జునసాగర్ జలాశయం వైపు ఆశగా ఎదురుచూస్తున్నారు. చెరువులు, బావుల కింద ఆయకట్టుకు ఢోకా లేకున్నా.. వైరా, పాలేరు, లంకాసాగర్ మధ్యతరహా జలాశయాల కింద మాత్రం సాగర్ జలాల ఊతం కావాల్సిందే. ప్రస్తుతం జలాశయాల్లోని నీటిమట్టాలు నాట్లు వేసేంత వరకు సరిపోతాయి. ఆ తర్వాత వరుస తడులు సాగర్ జలాలొస్తేనే సాధ్యమవుతాయి. పాలేరు రిజర్వాయర్ ఆధారంగా భక్తరామదాసు ఎత్తిపోతల పథకం ఉన్నా.. జలాశయంలోకి సాగర్ నీరు విడిచిన తర్వాతే పథకం నీటిని ఎత్తిపోసి ఆయకట్టుకు అందిస్తున్నారు. కేవలం పాలేరు రిజర్వాయర్‌లోకి చేరిన వరద ఆధారంగా ఎత్తిపోతల పథకం పనిచేయలేదు. దీంతో సాగర్ జలాశయం వైపు.. చూపు అనివార్యమవుతోంది.

ఈ సారి.. పరిస్థితి విభిన్నం

జిల్లాలో చెరువులు, కుంటల కింద 1.21 లక్షలు, వైరా, లంకాసాగర్ జలాశయాల కింద 24,740 ఎకరాల ఆయకట్టులో మాత్రమే ఖరీఫ్ వరి పంట సాగుకు అవకాశం ఉంది. మధ్య మధ్యలో వర్షాలు పడితేనే అంతా సజావుగా 'సాగు'తుంది. మొత్తం ఆయకట్టులో పంటలు సాగు చేయాలంటే మాత్రం సాగర్ నీరు కావాల్సిందే. గతేడాది జులై 21న పాలేరు రిజర్వాయర్ నుంచి సాగర్ ఆయకట్టుకు జలాలు విడుదల చేశారు. అప్పటికే నాగార్జున సాగర్ జలాశయం పూర్తిగా నిండింది. దీంతో ఎడమ కాలువకు జలాలు వెంటనే ఇచ్చారు. ఈ ఏడాది వర్షాల రాక ఆలస్యంతో పరిస్థితి భిన్నంగా ఉంది. సాగర్ జలాలు ఎప్పుడు ఇస్తారో ఇంకా స్పష్టత రాలేదు.

ప్రవాహాలూ అంతంతే...

కర్ణాటకలో ఆలమట్టి డ్యాం పూర్తిగా నిండాలి. తర్వాత దిగువకు నీరు విడుదల చేస్తే నారాయణపూర్ నుంచి జూరాల, అక్కడ్నుంచి శ్రీశైలం జలాశయానికి వరద చేరుకుంటుంది. గత నాలుగు రోజులుగా ఆలమట్టి నుంచి జూరాల మీదుగా శ్రీశైలానికి వరద ప్రవాహం కొనసాగుతోంది. ఈ ప్రాజెక్టులో సగమైనా నీరు చేరలేదు. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885కి గాను ప్రస్తుతం 843.90 అడుగులకు జలాలు చేరాయి. 68.13 టీఎంసీలు అందుబాటులో ఉన్నాయి. నీటిమట్టం 515 అడుగులకు చేరుకుంది. కనీసం 540 అడుగులకు వరద చేరితేనే రెండు తెలుగు రాష్ట్రాల్లో ఖరీఫ్‌కు జలాలు విడుదల చేస్తారు. ప్రస్తుత నీటి నిల్వ 140.97 టీఎంసీలకు చేరుకోవడంతో ఆశలు రేకెత్తుతున్నాయి.

సాగర్ జలాలపై స్పష్టత రావాలి:

శంకర్‌నాయక్, నీటిపారుదల శాఖ సీఈ, ఖమ్మం

గోదావరి ఉప్పొంగుతున్నా కృష్ణా బేసిన్‌లో నీటి ప్రవాహం లేదు. సాగర్ నీటి విడుదలపై ఇప్పుడే ఏం చెప్పలేం. ఎగువన ఆలమట్టి నుంచి శ్రీశైలం జలాశయానికి కొంత వరద వస్తోంది. అక్కడి నుంచి నాగార్జున సాగర్‌కు వచ్చి చేరాల్సి ఉంది. ఇటీవల కురిసిన వర్షాలకు చెరువులు, కుంటల కింద మాత్రం ఖరీఫ్ వరి సాగుకు నీరు సరిపోతుంది.

# విలువైన భూములకు ఇదేనా పరిహారం?

ఖమ్మం : సూర్యాపేట-దేవరపల్లి, నాగపూర్-అమరావతి గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారులు రెండూ చింతకాని మండలం నుంచి వెళ్తుండటంతో రైతులు సారవంతమైన భూములను కోల్పోవాల్సి వస్తోంది. కొదుమూరు సరిహద్దుల్లో రెండు రహదారులు కలుస్తుండటంతో.. ఆ ప్రాంతంలో ఎగ్జిట్‌కు అనుకూలంగా రింగ్ ఏర్పాటు చేయాల్సి వస్తోంది. ఇందుకు అదనంగా 36 ఎకరాలు సేకరించాల్సి రావటం రైతులను కోలుకోలేని దెబ్బతీస్తోంది. పరిహారం కూడా బహిరంగ మార్కెట్ ప్రకారం ఇవ్వడంలేదంటూ బాధిత రైతు కుటుంబాలు కన్నీరుమున్నీరవుతున్నాయి.

2 హైవేలు.. 447 ఎకరాలు..సూర్యాపేట-దేవరపల్లి జాతీయ రహదారి ఏర్పాటు కోసం చింతకాని మండలంలోని బస్వాపురం, రామకృష్ణాపురం, రాఘవాపురం, కొదుమూరు గ్రామాల్లో 214 ఎకరాల భూ సేకరణ పూర్తయింది. నాగపూర్-అమరావతి హైవేకు ఇదే మండలంలోని వందనం, కొదుమూరు, నేరడ, నాగిలిగొండ, కోమట్లగూడెం, ప్రొద్దుటూరులో 233 ఎకరాల మేర సేకరించారు. ఈ హైవేలు ఖమ్మం జిల్లా కేంద్రానికి, కలెక్టరేట్‌కూ కూతవేటు దూరం నుంచే వెళ్తున్నాయి. ఆ ప్రాంతంలో భూముల విలువ ఎకరా రూ.కోట్లల్లో ఉంది. వందనం, కొదుమూరులో ఎకరా బహిరంగ మార్కెట్‌లో రూ.2 కోట్లు పలుకుతుందని రైతులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం నిర్వాసితులకు ఎకరాకు రూ.20 లక్షల చొప్పున పరిహారం ఇచ్చి చేతులు దులుపుకొంటోందని బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఖమ్మం కలెక్టరేట్ నిర్వాసితులకు ఇచ్చిన మాదిరిగానే ఎకరాకు రూ.కోటి పరిహారం ఇవ్వాలని రైతులు, సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు.

అంతా సన్న, చిన్నకారు రైతులే..

హైవేల కింద భూములు కోల్పోతున్న వారిలో ఒకరిద్దరు మినహా



మిగిలిన వారంతా సన్న, చిన్నకారు రైతులే. వారసత్వాగా వచ్చిన ఎకరం, రెండెకరాలూ కోల్పోతుండటంతో ఎలా జీవించాలని మనోవేదన చెందుతున్నారు. భూమినే నమ్ముకొని జీవిస్తున్నామని.. పరిహారంలో అన్యాయం జరుగుతోందని వాపోతున్నారు.

రహదారి ఏర్పాటుతో నాకున్న పట్టా భూమిలో నాలుగు ఎకరాలు కోల్పోతున్నా. ఎకరాకు కేవలం రూ.19.30 లక్షలు పరిహారం ఇస్తామన్నారు. మమ్మల్ని నిర్బంధించి సేకరణ చేపట్టారు. మా వద్ద బహిరంగ మార్కెట్ విలువ ఎకరా రూ.2 కోట్లు ఉంది. కనీసం రూ.కోటికి తగ్గకుండా పరిహారం ఇవ్వాలి.

వేముల సతీశ్, నిర్వాసితుడు, కొదుమూరు

ఉన్నతాధికారుల ఆదేశాలతో రహదారుల భూ సర్వే చేపడుతున్నాం. ప్రజాప్రయోజనార్థం.. ఎస్‌అండ్‌బీ యాక్ట్ 1923, సెక్షన్ 22 ప్రకారం భూముల్ని సేకరిస్తున్నాం. సర్వేకు అనుకూలించని రైతుల భూములను సబ్‌డివిజన్ చేస్తున్నాం. ఎవరికీ ఇబ్బందులు కలగనీయం. శ్రీనివాసులు, ఏడీ, సర్వే ల్యాండ్ రికార్డ్స్

# వరద మోపిన ఆర్థిక భారం!

వరంగల్ : భారీ వర్షాలతో ఉమ్మడి వరంగల్‌లో అనేక ఊళ్లు, కాలనీలు నీట మునిగాయి. వరదలు ఇళ్లపై పడగ విప్పడంతో బతుకు జీవుడా అంటూ అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని బయటపడ్డ జనం మానసికంగా కుంగిపోయారు. వారిప్పుడు ఆర్థిక కష్టాలు వెంటాడుతున్నాయి. వరదల్లో చిక్కుకుని నష్టపోయిన వారిలో ఎక్కువశాతం పేద, మధ్య తరగతి వర్గాలే. వరద ధాటికి ఇంట్లో సామగ్రి పాడైపోయి, కార్లు, ద్విచక్రవాహనాలు, ఆటోలు దెబ్బతిన్నాయి. ఇప్పుడు తమకు కలిగిన నష్టాన్ని అంచనా వేస్తూ ఆర్థికంగా పడిన దెబ్బపై ఆందోళన చెందుతున్నారు. నెల వేతనం, రోజూ కూలీనాలీ చేసుకుంటే బతికే వర్గాలు తాజా విపత్తు తెచ్చిన కష్టం నుంచి ఎలా గట్టెక్కాలో తెలియక సతమతమవుతున్నారు. హనుమకొండలోని బృందావన్‌కాలనీలో కార్లు, టీవీలు, వాషింగ్‌మెషిన్లు, రిఫ్రిజిరేటర్లు పాడైపోయాయి. ఇంత ఖరీదైన వస్తువులు ఎలా బాగు చేయాలని, మళ్లీ ఎలా కొనగలమని ప్రజలు గుండెలు బాదుకుంటున్నారు. వరంగల్ నగరంలో అనేక వాహన షో రూంలలోకి నీరు చేరడంతో వాహనాలన్నీ దెబ్బతిన్నాయి. ములుగు రోడ్డులో ఒక కారు షో రూంలో వరద చేరడంతో కార్లను బయటకు తీసి ఒక పెట్రోలు బంకులో నిలిపి షోరూంను శుభ్రం చేసుకున్నారు.ములుగు జిల్లా కొండాయి, దొడ్ల, మల్యాల గ్రామాల్లో



అనేక ఇళ్లలోని సామగ్రి మొత్తం ఊడుచుకుపోయింది. ఒక్కో ఇంట్లో కనీసం రూ. లక్షకు నష్టపోయామని ఆయా గ్రామాల ప్రజలు చెబుతున్నారు.హనుమకొండలోని నయీంనగర్‌కు చెందిన కడారి శ్రీనివాస్ కిరాణ దుకాణం, ఫొటోస్టూడియో సొంతంగా నడిపిస్తారు. వరదలు పోటెత్తడంతో దుకాణం మొత్తం మునిగింది. సుమారు. 4 లక్షల సరకు తడిసి దెబ్బతిన్నది. హార్డ్‌డిస్క్‌లు తడిసిపోయాయి. దుకాణంలోని సరకులు అప్పోసప్పో చేసి కొనుక్కోవచ్చు.. కానీ హార్డ్‌డిస్క్‌లో ఎన్నో శుభకార్యాలకు సంబంధించిన డేటా ఉందని, ఇప్పుడు అది పాడైపోవడంతో తన పరిస్థితి ఇప్పుడెలా అంటూ శ్రీనివాస్ వాపోయారు. నగరంలోని సుమారు 200 కాలనీలు వరద గుప్పిట చిక్కుకోగా రూ. లక్షలాది విలువైన సామగ్రి వరదలో కొట్టుకుపోయాయి.

భూపాలపల్లి జిల్లా మోరంచపల్లికి చెందిన దంపతులు వీరయ్య, విజయ తమ ఇంట్లో సామగ్రి మొత్తం పోయాయని కన్నీరుమున్నీరవుతున్నారు. పంట కోసం అప్పు తెచ్చిన రూ.50వేల నగదు, కుమారుడు ఉపయోగించే ల్యాప్‌టాప్, ఐఫోన్, ఏసీ, రిఫ్రిజిరేటర్, స్కూటీ ఇలా విలువైన వస్తువులేవీ మిగల్లేదని, రూ. 5 లక్షల వరకు ఈ కుటుంబం నష్టపోయింది. ఇలా మోరంచ పల్లిలో 300 కుటుంబాలు ఉండగా ఒక్కో కుటుంబం లక్షల్లో నష్టపోయింది. ఇదే జిల్లాలోని చిట్యాల మండలం వెంకటేశ్వరపల్లిలో సైతం అనేక ఇళ్లు ధ్వంసమై ప్రజలు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయారు.హనుమకొండ కిషన్‌పురకు చెందిన విజయ్ బైక్ మెకానిక్. గత మూడు రోజుల్లో వర్షానికి పాడైన బైక్‌లు సుమారు 150 వచ్చాయని, ఫిల్టర్లు, కండెన్సర్లు, స్పార్క్ ప్లగ్‌లు, ఇతర విడిభాగాలు దెబ్బతిన్నాయని, ఒక్కో బైక్‌కు తక్కువలో తక్కువ కనీసం రూ. 800 నుంచి రూ. 1500 అవుతుందని విజయ్ చెబుతున్నారు. ఇక నగరంలో వందలాది కార్లు కూడా దెబ్బతిన్నాయి.

# అపరిశుభ్రంగా పాఠశాలల ప్రాంగణాలు

జనగామ : అకాల వర్షాలు కురుస్తుండడంతో ప్రభుత్వం పాఠశాలలకు సెలవులు ప్రకటించింది. సోమవారం తిరిగి ప్రారంభం కానున్నాయి. భారీ వర్షాలు, గాలి దుమారానికి పలు పాఠశాలల్లో చెట్లు విరిగిపడ్డాయి. పాఠశాలల ఆవరణలు బురదమయమయ్యాయి. నిన్న మొన్నటి వరకు పంచాయతీ కార్మికులతో పాఠశాలలను శుభ్రం చేయించే వారు. వారు సమ్మెబాట పట్టడంతో పలు పంచాయతీల్లో పారిశుద్ధ్య సేవలు అటకెక్కాయి. తాజాగా సమ్మె ప్రభావం పాఠశాలలపై పడనుంది. పంచాయతీల్లో తాత్కాలిక సిబ్బందిని నియమించి వీధుల్లో పారిశుద్ధ్య పనులు చేపడుతున్నా.. పాఠశాలల్లో పని చేసేందుకు వీరు ససేమిరా అంటున్నారు.ఆవరణల్లో బురద

ప్రస్తుతం బడుల ఆవరణలు అపరిశుభ్రంగా ఉన్నాయి. ఆరేడు రోజులుగా పాఠశాలలను తెరవకపోవడంతో పాములు, తేళ్ల లాంటివి పాఠశాలల్లో చేరి ఉంటాయి. పాఠశాలల ఆవరణలో చెత్తా చెదారం చేరింది. తరగతిగదుల పైకప్పులపై ఆకులు, చెత్తా చెదారం చేరడంతో వర్షపు నీరు వెళ్లే మార్గం లేక ఎక్కడికక్కడ నిలిచిపోయింది. గతంలో పంచాయతీ సిబ్బంది చొరవ తీసుకొని భవనాలపైకి ఎక్కి వర్షపు నీరు వెళ్లేలా శుభ్రం చేసేవారు. ఇటీవల కురిసిన వానలకు పాఠశాలల



గోడలు, పైకప్పులు నానిపోవడంతో కూలిపోయే ప్రమాదం ఉంది.

ఉపాధ్యాయులు ముందుగా వస్తే మేలు

పాశాలలను శుభ్రం చేసే మాటను అలా ఉంచితే చాలా పాఠశాలల్లో ఉపాధ్యాయుల కంటే విద్యార్థులే ముందు వస్తారు. విద్యార్థులు తరగతి గదుల తలుపులు తీసి ముందే కూర్చోవాలనే ఉత్సాహంతో ముందూ వెనుక చూసుకోకుండా వెళ్తారు. విద్యార్థులు కూర్చొని రాసుకునే రాత బల్లల సొరుగుల్లో, తలుపుల వెనుక, గోడల వెంట, మధ్యాహ్న భోజనానికి సంబంధించి బియ్యం, కూరగాయల సంచుల కింద పాములు, తేళ్ల వంటివి చేరే ప్రమాదం పొంచి ఉంది. ఉపాధ్యాయులు ముందుగా పాఠశాలలకు వచ్చి అన్నింటినీ పరిశీలించిన తర్వాతే పిల్లలను లోపలికి రప్పించాలి.తల్లిదండ్రులు ఇలా చేయాలి

తల్లిదండ్రులు తమ పిల్లల పుస్తకాల సంచుల్లో నుంచి పుస్తకాలను తీసి దులపాలి. పిల్లలు వేసుకునే ఏకరూప దస్తులను కూడా దులిపి దగ్గరుండి ధరించేలా చూడాలి. వారు వేసుకునే బూట్లు సాక్సులను నిత్యం శుభ్రం చేసే అలవాటు చేయాలి. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండి వడ్డించే భోజనమాతలు కూడా బియ్యం బస్తాలను చూసుకొని బియ్యం తీయాలని అధికారులు సూచిస్తున్నారు.

# పండక్కి ఊరెళ్తున్నారా.. ఫాస్టాగ్ యాప్‌లో నగదు చూసుకోండి

చౌటుప్పల్ : సంక్రాంతి వచ్చిందంటే హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారిపై వాహనాల జాతరే. ఆంధ్రాలో వైభవంగా జరుపుకునే ఈ పర్వదినానికి హైదరాబాద్‌లో నివసించే తెలుగు ప్రజలు భారీగా సొంతూళ్లకు వెళ్తుంటారు. నిత్యం భాగ్యనగరంలోని కూడళ్ల వద్ద ఏర్పడే ట్రాఫిక్ జామ్ తెలుగు రాష్ట్రాల వారధిపై నెలకొంటుంది. టోల్‌ప్లాజాల వద్ద కూడా రద్దీ సాధారణం. దీన్ని నివారించడానికి కేంద్ర ప్రభుత్వం ఫాస్టాగ్ విధానం తీసుకొచ్చింది. కానీ చాలా మంది వాహనదారులు ఫాస్టాగ్ యాప్‌లో నగదు నిల్వ ఉందో లేదో చూసుకోవడం లేదు. నేరుగా టోల్‌ప్లాజాకు వచ్చాక బ్యారియర్ పైకి లేవకపోవడంతో ఫాస్టాగ్ బ్లాక్ లిస్టులో పడిందని తెలుసుకొని వెనక్కి వెళ్లి రెండింతల టోల్ రుసుము చెల్లించాల్సి వస్తోంది. ఇంకొందరు ఇప్పటికీ ఫాస్టాగ్ తీసుకోవడం లేదు. విద్యాసంస్థలకు ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు సంక్రాంతి సెలవులు ప్రకటించాయి.

పంతంగి టోల్‌ప్లాజా వద్ద సాధారణ రోజుల్లో 30 వేలకు పైగా, సెలవు దినాల్లో 35-36 వేల వరకు వాహనాలు వెళ్తుంటాయి. సంక్రాంతి వేళ 50 వేల వరకు ఉంటాయి. రోజు 500కు పైగా వాహనాలు రెండింతల నగదు చెల్లించి వెళ్తుంటాయి. నగదు చెల్లించే వాటిలో రోజూ 100-130 వాహనాల ఫాస్టాగ్‌లు బ్లాక్ లిస్టులో పడినవే ఉంటున్నాయి. నగదు అయిపోతే ఫాస్టాగ్‌ను వెంటనే రీఛార్జి చేసుకుంటే సమస్య ఉండదు. కొందరైతే టోల్‌ప్లాజా దగ్గరికి వచ్చాక రీఛార్జి చేస్తున్నారు. యాక్టివేషన్ కావడానికి సమయం పడుతుంది. అందుకే ఇంటి నుంచి బయలుదేరే సమయంలోనే ఫాస్టాగ్‌లో నగదు చూసుకుంటే మంచిది.

**పంతంగి వద్దనే రద్దీ**

హైదరాబాద్- విజయవాడ జాతీయరహదారి 270 కిలోమీటర్ల పరిధిలో విస్తరించి ఉంది. పంతంగి, కొర్లపహాడ్‌తోపాటు జగ్గయ్యపేట సమీపంలోని చిల్లకల్లు వద్ద టోలుగేట్లు ఉన్నాయి. వీటిలో పంతంగి వద్దనే రద్దీ ఎక్కువగా ఉంటుంది. ఈ టోల్‌గేట్ దాటాక రద్దీ అంతగా ఉండదు. ఎందుకంటే నార్కట్‌పల్లి నుంచి కొన్ని వాహనాలు మిర్యాలగూడ మీదుగా అద్దంకి, చెన్నై వైపు వెళతాయి. కొర్లపహాడ్ టోల్‌గేట్ దాటాక మరికొన్ని వాహనాలు ఉమ్మడి ఖమ్మం జిల్లా వైపు, మిగతావి విజయవాడ వైపు బయలుదేరుతాయి. ఇలా మూడు దారుల వైపు వాహనాలు వెళ్లడంతో ట్రాఫిక్ జామ్ మిగతా రెండు టోల్‌ప్లాజాల వద్ద అంతగా ఉండదు.

**ప్రయాణికులూ.. ఇవి పాటించండి..**

ఫాస్టాగ్ ఉంటే అర నిమిషంలోనే టోల్‌ప్లాజాను దాటొచ్చు. వాహనం అద్దానికి అతికించిన ట్యాగ్‌ను మూడు సెకన్లలోపే సెన్సార్ స్కాన్ చేస్తుంది. ఫాస్టాగ్ లేకుంటే నగదు మార్గంలో టోల్‌రుసుం చెల్లించాలంటే సాధారణంగా నాలుగైదు నిమిషాలు పడుతుంది. ఒకటే నగదు చెల్లింపు కేంద్రం కావడంతో ముందు వరుసలో వాహనాలు బారులు తీరితే అరగంట, గంట పట్టొచ్చు.

ఫాస్టాగ్ ఉన్నా అందులో నగదు నిల్వ లేకుంటే ఆ వాహనాన్ని టోల్‌గేట్ వద్ద సిబ్బంది వెనక్కి పంపిస్తారు. ఇలా వెనక్కి వెళ్లాల్సి వచ్చినప్పుడు రద్దీ వేళ వెనకాల అనేక వాహనాలు బారులు తీరి ఉంటాయి. అప్పుడు ముందుకు కదల్లేరు.. వెనక్కి పోలేరు. కనుక ట్యాగ్‌లో నగదు చూసుకొని బయలుదేరడం మంచిది. వాహనం అద్దానికి లోపలి నుంచి ఫాస్టాగ్ అతికిస్తారు. అద్దం పగిలినా, దానిపై దుమ్ము పేరుకుపోయినా సెన్సార్ స్కాన్ చేయదు. అద్దంపై దుమ్ము లేకుండా శుభ్రంగా తుడవాలి. అత్యవసర సమయంలో 1033 నంబరుకు ప్రయాణికులు ఫోన్ చేయాలి. ప్రమాదాలు జరిగిన వెంటనే క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించేందుకు ప్రతి 20 కిలోమీటర్లకు ఒక అంబులెన్సు, దెబ్బతిన్న వాహనాలను పక్కకు తరలించేందుకు క్రేన్‌ను జీఎమ్మార్ సంస్థ ఏర్పాటు చేసింది.

**రెండింతల రుసుం చెల్లించాలి**

**శ్రీధర్‌రెడ్డి, మేనేజర్, జీఎమ్మార్ సంస్థ**

ప్రతి వాహనదారుడు ఫాస్టాగ్ తీసుకొని ప్రయాణించడం మేలు. ఫాస్టాగ్ లేకుంటే టోల్ రుసుము రెండింతలు చెల్లించాల్సిందే. ట్రాఫిక్ జామ్‌లో చిక్కుకుంటే ఇంధనం, సమయం వృథా అవుతాయి. ఫాస్టాగ్ లేకపోతే వాహనదారుడికి నష్టంతోపాటు తోటి వాహనదారులకు ఇబ్బంది కలిగే అవకాశం ఉంది. ఇప్పటికే ఫాస్టాగ్ తీసుకున్న వారు యాప్‌లో నగదు ఎంత నిల్వ ఉందో చూసుకొని బయలుదేరాలి.

# ఇంతింతై ఎదిగేందుకు..!

నల్గొండ : మహిళల వ్యాపార అభివృద్ధికి అవసరమైన రుణం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. పొదుపు సంఘాల్లో సభ్యులు నూతనంగా ఆహార శుద్ధి కేంద్రాలు ఏర్పాటు చేసుకునేందుకు ప్రోత్సాహం అందించాలని సంకల్పించింది. ప్రభుత్వం మంజూరు చేస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధి సాధిస్తూ మహిళలు ఆదర్శంగా నిలుస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రోత్సాహంతో జిల్లాలో ఆహార శుద్ధి (ఫుడ్‌ప్రాసెసింగ్)యూనిట్ల ఏర్పాటుతో.. నాణ్యమైన ఆహార ఉత్పత్తులు అందుబాటులోకి వస్తున్నాయి. మహిళలకు ఉపాధి అవకాశాలు మరింత పెరిగేందుకు ఇది దోహదపడనుంది.

**వ్యాపారాభివృద్ధికే రుణాలు**

నల్గొండ జిల్లాలోని ఎనిమిది పురపాలికల పరిధిలో సుమారు 2 లక్షల మంది సభ్యులు ఉన్నారు. ఏటా స్త్రీనిధి, బ్యాంకు లింకేజీ రుణాలు పొందుతున్నారు. కానీ అందులో కేవలం 20 శాతం మంది మాత్రమే ఆదాయాభివృద్ధిపై దృష్టి సారించగా.. మిగిలిన 80 శాతం మంది ఇతర అవసరాలకు వాడుతున్నట్లు అధికారులు గుర్తించారు. దీంతో మహిళా సాధికారత ఆశించిన స్థాయిలో సాధించడం లేదు. దీన్ని గుర్తించిన ప్రభుత్వం వ్యాపారంలో రాణించే విధంగా మహిళలను ప్రోత్సహించేందుకు ప్రణాళికలు తయారు చేసింది. మరో పక్కన మార్కెట్‌లో విచ్చలవిడిగా కల్తీ ఆహార పదార్థాలు లభిస్తున్నాయి. వాటి ద్వారా ప్రజల ఆరోగ్యం దెబ్బతింటోంది. కల్తీకి చెక్ పెట్టి ప్రజలకు మంచి నాణ్యమైన ఆహార పదార్థాలు అందించడమే లక్ష్యంగా మహిళల ద్వారా ఆహార శుద్ధి యూనిట్ల స్థాపనకు ప్రోత్సాహం అందిస్తోంది. తొలిదశలో వ్యక్తిగతంగా రూ.40,000 చొప్పున రుణాలు అందిస్తోంది. ఆశించిన ఫలితాలు వస్తే విడతల వారీగా రుణాలను రూ.5 లక్షల వరకు వరకు పెంచే అవకాశం ఉన్నట్లు మెప్మా అధికారులు తెలిపారు.

**మార్కెట్‌లోకి ఉత్పత్తులు**

జిల్లాలో ఇప్పటికే తయారు చేస్తున్న ఉత్పత్తులను సహజ బ్రాండ్ పేరుతో మార్కెట్ చేస్తున్నారు. నాణ్యమైన ఆహార పదార్థాలను ఆర్డర్లపై సరఫరా చేస్తూ ఆర్థికంగా బాటలు పర్చుకుంటున్నారు. ప్రధాంగా చికెన్, మాంసం, చేపలు, కూరగాయల పచ్చళ్లు, పసుపు, కారంపొడి, ముడి పండి, లడ్డూలు, మిఠాయిలు తయారీ చేస్తున్నారు. వీటిని ప్రభుత్వ వసతిగృహాలు, ఫంక్షన్లకు సరఫరా చేస్తూ మహిళలు ఆర్థికంగా పుంజుకుంటున్నారు.ప్రోత్సాహం బాగుందికళమ్మ, పవిత్ర సమభావన సంఘం, నల్గొండఆహార పదార్థాలు తయారు చేసి ఉపాధి పొందేందుకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోంది. పీఎం స్వానిధికి తోడు ఫుడ్‌ప్రాసెసింగ్ యూనిట్‌కు తొలి దశ రూ.40,000 వరకు మంజూరు చేశారు.

# అదనపు బాదుడు!



వడ్డేపల్లి : విద్యుత్తు వినియోగదారులకు రాష్ట్ర ఉత్తర విద్యుత్తు పంపిణీ సంస్థ(టీఎస్ఎన్పీడీసీఎల్) షాక్ ఇచ్చింది. కొత్త సంవత్సరంలో అదనపు బాదుడుకు తెరలేపింది. ఇప్పటికే అభివృద్ధి ఛార్జీల పేరిట వసూలు చేస్తోంది.. తాజాగా ఏసీడీ ఛార్జీలు పేరిట వసూళ్లకు దిగింది. బిల్లులను చూసి ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఏసీడీ అంటే ఏమిటో తెలియక అయోమయమవుతున్నారు.ఎన్పీడీసీఎల్ పరిధిలో జనవరి నెలలో వినియోగదారులకు జారీ చేసిన కరెంటు బిల్లులో వాడుకున్న విద్యుత్తు ధర కంటే ఏసీడీ ఛార్జీలు అధికంగా వస్తున్నాయి. ఇవి ఎందుకు వేశారో తెలియక కరెంటు ఆఫీసులకు వెళ్లి అధికారులను అడుగుతున్నారు. గత ఏడాది అదనపు లోడ్ వాడుతున్నారని డెవలప్‌మెంటు ఛార్జీలు వసూలు చేశారు. తక్కువ లోడ్‌తో మీటరు అనుమతి పొంది, అధికంగా కరెంటు వాడుతున్నందున వసూలు చేస్తున్నామని తెలిపారు. ఈ క్రమంలో ఇల్లు అద్దెకు ఇస్తే కిరాయిదారులు ఈ ఛార్జీలు చెల్లించాలా లేదా యజమానులు చెల్లించాలా అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది.

**లెక్కించేది ఇలాగట...**

ఏడాదికాలంగా వినియోగించిన విద్యుత్తు, సర్వీసు సామర్థ్యాలను లెక్కగట్టి ప్రస్తుతం బిల్లులో ఏసీడీ కింద వేస్తున్నారు. వినియోగదారులు 2021 ఏప్రిల్ నుంచి 2022 మార్చి వరకు.. 12 నెలల బిల్లులను మొత్తం కూడి 12తో భాగించి వచ్చిన సగటు విలువను రెండుతో గుణిస్తారు. వచ్చిన మొత్తాన్ని అదనపు వినియోగ డిపాజిట్(ఏసీడీ)గా బిల్లులో ముద్రించారు.

**ఏసీడీ అంటే..**

ఏసీడీ అంటే అదనపు వినియోగ డిపాజిట్(అడిషనల్ కన్జంప్షన్ డిపాజిట్). వినియోగదారులు మీటరు కోసం దరఖాస్తు చేసినపుడు కిలోవాట్‌కు కొంత మొత్తం చొప్పున లోడ్ ఛార్జీలతో పాటు రూ.200 మాత్రమే డిపాజిట్‌గా తీసుకొని మీటర్లు జారీ చేశారు. దాని కంటే అధికంగా విద్యుత్తు వాడినట్లు తేలితే ఏసీడీ కింద వసూలు చేస్తున్నారు.

**ఇవి ఛార్జీలు కాదు.. డిపాజిట్టు మాత్రమే..**

**- కె.వెంకటరమణ, ఎస్ఈ, ఎన్పీడీసీఎల్ హనుమకొండ సర్కిల్**

విద్యుత్ నియంత్రణ మండలి(ఈఆర్సీ) నిబంధనలకు లోబడి వినియోగదారుల నుంచి రెండు నెలల డిపాజిట్టును విధించాలని కంపెనీ నిర్ణయించింది. అందుకే ఏసీడీ అనేది కరెంటు ఛార్జీలు కాదు కేవలం డిపాజిట్టు మాత్రమే. వినియోగదారులు మీటరు తీసుకునే సమయంలో ఎంత కరెంటు వాడుకుంటారో తెలియదు కాబట్టి రూ.200 నామమాత్రపు డిపాజిట్టు తీసుకొని మీటరు మంజూరు చేశాం. వినియోగదారులు సంవత్సరం మొత్తం చెల్లించిన కరెంటు ఛార్జీల సగటు లెక్కించి ఏసీడీ నిర్ణయిస్తున్నాం. ఇది పాత విధానమే.

**బిల్లు 9,812 వచ్చింది-జి.రాజిరెడ్డి, విశ్రాంత ఇంజినీర్, నీటిపారుదల శాఖ, హనుమకొండ**

మాకు ఐదు మీటర్లు ఉన్నాయి వీటన్నిటికి కలిపి కరెంటు బిల్లు రూ.1954 రాగా, ఏసీడీ రూ.9,812 చెల్లించాలని వచ్చింది. ఇది ఎందుకు వేశారని అడిగితే ఈ ఏడాది కొత్తగా విధిస్తున్నారని చెప్పారు. పదేళ్ల క్రితం తీసుకున్న మీటరుకు ఇప్పుడు వినియోగం లెక్కించి రెండు నెలల డిపాజిట్టు ఉంచమనడం ఏమిటో అర్థం కావడం లేదు. వినియోగదారుల నుంచి రెవెన్యూ రాబట్టేందుకే వేస్తున్నారు. ఎలాంటి సమాచారం లేకుండా ఏకంగా రూ.వేలకు వేలు పెంచి బిల్లు ఇవ్వడం సరికాదు.

**అదనపు భారం మోపడం దారుణం: ఎన్.శ్రీనివాస్, గుంటూర్‌పల్లి**

విద్యుత్తు వినియోగదారులపై ఏసీడీ పేరుతో రుసుంల భారం వేయడం దారుణం. అడిగితే సరైన సమాధానం లేదు. ఇవి చెల్లించడం సామాన్య, మధ్యతరగతి కుటుంబాలపై భారం. సంస్థకు వచ్చిన నష్టాలను పూడ్చుకునేందుకు అదనపు ఛార్జీలు వసూళ్లకు పూనుకోవడం వినియోగదారులను వంచించడమే. నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి.

**ప్రత్యామ్నయం చూసుకోవాలి: వి.శ్రీనివాస్, వ్యాపారి, నర్సంపేట**

డిపాజిట్టు అని కొద్ది మంది, ఛార్జీలు అని కొద్ది మంది అంటున్నారు. చాలా అన్యాయం. భారమైనా చెల్లించక తప్పడం లేదు. సంస్థ నష్టాలు పూడ్చుకునేందుకు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించకుండా రెగ్యులర్‌గా బిల్లులు చెల్లించే వినియోగదారులపైన మళ్లీ భారం వేయడం సరికాదు.

# మాస్టర్ ప్లాన్ మంటలు



జగిత్యాల : జగిత్యాల జిల్లా కేంద్రంలో ప్రతిపాదిత మాస్టర్ ప్లాన్ మంటలు రేపుతోంది. 2041 మాస్టర్ ప్లాన్‌కు ప్రభుత్వం పచ్చజెండా ఊపిన నేపథ్యంలో పురపాలక సంఘం నోటిఫికేషన్ జారీ చేసింది. రహదారుల విస్తరణ, ఇండస్ట్రియల్, బఫర్, కమర్షియల్, పబ్లిక్, సెమీ పబ్లిక్, పార్క్, ప్లేగ్రౌండ్స్ తదితర జోన్లను ప్రతిపాదించారు. కొత్త మాస్టర్‌ప్లాన్‌లో విస్తీర్ణాన్ని 6084.77 హెక్టార్లుగా ప్రతిపాదించారు. ముఖ్యంగా 823.43 హెక్టార్లు పట్టణ ప్రాంతాన్ని 216.88 హెక్టార్లు రహదారుల విస్తరణ, 209.77 హెక్టార్లు కొత్త రహదారుల నిర్మాణం, 324.39 హెక్టార్లు రిక్రియేషన్, పార్కులు, 309.84 హెక్టార్లు కమర్షియల్ జోన్, 2423.10 హెక్టార్లు రెసిడెన్షియల్ జోన్, 238.68 హెక్టార్లు అడవులు, 546.18 హెక్టార్లు చెరువులు 372.12 హెక్టార్లు గుట్టలుగా ప్రతిపాదించారు. కొత్త ప్రణాళిక ప్రకారం నర్సింగాపూర్ కండ్లపల్లి, తిమ్మాపూర్ ప్రాంతాలను పార్కులు, ప్లేజోన్, రిక్రియేషన్ జోన్లుగా.. తిప్పన్నపేట, హస్నాబాద్, లింగంపేట శివారు ప్రాంతాలను ఇండస్ట్రియల్ జోన్‌గా మోతె శివారును పబ్లిక్, సెమీ పబ్లిక్ జోన్లుగా ప్రతిపాదించారు.

**రైతుల ఆందోళనలు**

తెలంగాణ పట్టణ ప్రణాళిక చట్టం-2020లోని సెక్షన్ 9 (2)ను అనుసరించి ఆయా పంచాయతీల నుంచి సమ్మతి అవసరముండగా హస్నాబాద్, నూకపల్లి, ధరూర్, తిప్పన్నపేట, తిమ్మాపూర్, మోతె గ్రామ పంచాయతీలు అనుకూలంగా తీర్మానాలిచ్చాయి. అయితే ప్రతిపాదిత మాస్టర్‌ప్లాన్‌తో తాము నష్టపోతామని పట్టణ ప్రజల్లో గుబులు రేపుతుండగా సమీప గ్రామాల రైతులు భగ్గుమంటున్నారు. గ్రామ సభలు నిర్వహించకుండానే సమ్మతి తెలుపుతూ తీర్మానించిన సర్పంచులు సైతం మాస్టల్ ప్లాన్ తమకు వద్దంటూ అధికారులకు విన్నవిస్తున్నారు. తీర్మానంలో ఏముందో తమకు తెలియదని అధికారుల ఒత్తిడితో సంతకాలు చేశామంటున్నారు. కొత్త రహదారుల ప్రతిపాదన పలు జోన్ల ఏర్పాటుతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు ఆందోళన చెందుతున్నారు. సోమవారం నర్సింగాపూర్, మోతె, తిమ్మాపూర్ రైతులు కలెక్టరేట్‌కు తరలివచ్చి ప్రజావాణిలో అధికారులతో తమ గోడు వెళ్లబోసుకున్నారు. మంగళవారం పురపాలక కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి మాస్టర్ ప్లాన్ ఫ్లెక్సీని దహనం చేశారు.

ప్లాన్‌లో ఏముంది?కొత్త మాస్టర్ ప్లాన్ ప్రకారం.. బఫర్‌జోన్, ఇండస్ట్రియల్, రిక్రియేషన్, పబ్లిక్ సెమీ పబ్లిక్ జోన్లలో నిర్మాణాలకు అనుమతులు లభించవు. దీంతో ఆయా ప్రాంతాల భూముల యజమానులు, రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ప్రతిపాదించిన కొత్త రహదారుల్లో నివాస స్థలాలు, పంట పొలాలుండటంతో నిరసన వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా జగిత్యాల-కరీంనగర్-జగిత్యాల-నిజామాబాద్ వైపు ప్రధాన రహదారిని 100 అడుగుల నుంచి 160 అడుగులకు విస్తరించాలని ప్రతిపాదించారు. యావర్‌రోడ్డును 100 అడుగులు, బైపాస్ రోడ్డు 100 అడుగులు, కొత్త బస్టాండ్ నుంచి ఎల్.జి.రాం లాడ్జి వరకు 80 అడుగులు.. అక్కడి నుంచి టవర్ వరకు 50 అడుగులు, టవర్ నుంచి మార్కెట్ వరకు 50 అడుగులు, టవర్ నుంచి గంజ్‌వైపు, లడ్డుఖాజా వైపు 40 అడుగులుగా ప్రతిపాదించారు. ఎల్.జి.రాం వెనక రహదారిని 40 అడుగులు, సర్దార్‌సత్రం నుంచి కాంతిభవన్ అరవింద్‌నగర్ మీదుగా అష్టలక్ష్మి ఆలయం వరకు 40 అడుగులు, గొల్లపల్లి రహదారిని 80 అడుగులు, ధర్మపురి రహదారి 100 అడుగులు, జంబిగద్దె ప్రాంతంలో 60 అడుగులు రహదారిగా ప్రతిపాదించగా పొన్నాల గార్డెన్ నుంచి హౌజింగ్‌బోర్డు వైపు ప్రస్తుతం ఉన్న 60 అడుగుల రోడ్డును 40 అడుగులకు, తీన్‌ఖని రహదారిని 60 నుంచి 40 అడుగులకు కుదించాలని ప్రతిపాదించారు.తిప్పన్నపేట నుంచి పెంబట్ల కోనాపూర్ వైపు 160 అడుగులు ధర్మపురి జాతీయ రహదారి-పెంబట్ల-కోనాపూర్ రహదారిని కలిపేలా పొలాల్లోంచి 200 అడుగుల రహదారి, గోపాల్‌రావుపేట నుంచి తిమ్మాపూర్ రహదారిని కలిపేలా 60 అడుగులు, నల్లగుట్ట నుంచి పొలాస వైపు 200 అడుగుల రహదారిని ప్రతిపాదించారు. ధర్మపురి రహదారిలో సుమంగళి గార్డెన్ సమీపంలో సర్వే నంబర్లు 327, 283, 285లో పార్కుగా చూపించారు. అక్కడి నుంచి ముప్పారపు చెరువు వైపు 40 అడుగుల రహదారిని ప్రతిపాదించారు.మాస్టర్ ప్లాన్‌లో కొన్ని కొత్త రహదారులు ప్రతిపాదించారు. హౌజింగ్‌బోర్డు నుంచి అచ్చు బండపోచమ్మ గుడి నుంచి అంతర్గాం వెళ్లే కెనాల్ రహదారిని 80 అడుగులుగా కొత్త రహదారిని ప్రతిపాదించారు. శ్రీనగర్ కాలనీ నుంచి లింగంపేట రహదారిని కలిపేలా 40 అడుగుల రహదారి, పొన్నాల గార్డెన్ చౌరస్తా నుంచి 1262, 1258, 1266, 1300 సర్వే నంబర్ల మీదుగా గుట్టరాజేశ్వర స్వామి వరకు 40 అడుగుల కొత్త రహదారి ప్రతిపాదించారు. కరీంనగర్ ప్రధాన రహదారి ధరూర్‌వాగు వద్ద నుంచి పంట పొలాల్లోంచి ఇటువైపు అంతర్గాం కెనాల్ రహదారిని కలిపే విధంగా అటువైపు నర్సింగాపూర్ రహదారిని కలిపేలా 60 అడుగుల కొత్త రహదారిని ప్రతిపాదించారు.

# బియ్యం పక్కదారి.. చర్చ మరోసారి

నల్గొండ : ప్రభుత్వానికి కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) ఎగవేసిన మిర్యాలగూడలోని పలు రైస్‌మిల్లర్లపై పోలీసులు తాజాగా కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయడం, హుజూర్‌నగర్‌లోని పలు మిల్లులపై కేసులు నమోదు చేయడంతో.. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా భారీ సంఖ్యలో సీఎంఆర్ పక్కదారి పట్టించిన మిల్లర్లపై ఎలాంటి చర్యలు తీసుకుంటారనే దానిపై మరోసారి చర్చ మొదలైంది. ఉమ్మడి జిల్లాలో 12 మిల్లులు సుమారు రూ.150 కోట్ల బియ్యం ఎగవేతకు పాల్పడినట్లు గతంలోనే సంబంధిత అధికారులు నిర్ధరించారు. అందులో ఒక్క సూర్యాపేట జిల్లాలోని ఆరు మిల్లుల్లోనే రూ. 128 కోట్ల అవకతవకలు జరిగినట్లు తెలిసింది. రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని ప్రభుత్వానికి సీఎంఆర్ అప్పగించకుండా బహిరంగ మార్కెట్లో బియ్యాన్ని విక్రయించి వీరు సొమ్ము చేసుకున్నట్లు అధికారులు గుర్తించారు. కోదాడ మండలం కాపుగల్లులోని ఓ మిల్లులో రూ.30 కోట్ల బియ్యం పక్కదారి పట్టగా.. అధికారులు ఇప్పటికీ వీరిపై సరైన చర్యలు తీసుకోలేదన్న ఆరోపణలున్నాయి. వారి నుంచి భారీ సంఖ్యలో ముడుపులు అందడంతోనే చర్యలకు వెనుకాడుతున్నారన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. గరిడేపల్లి మండలం గడ్డిపల్లిలోని ఓ రైస్‌మిల్లులోనూ సుమారు రూ.35 కోట్ల విలువైన సీఎంఆర్ బియ్యం రావాల్సి ఉండగా..రాజకీయ ఒత్తిళ్లతో అధికారులు అటువైపు చూడటం లేదన్న వాదన ఉంది.

**మితిమీరిన రాజకీయ జోక్యం**

రూ.కోట్ల విలువైన ధాన్యం పక్కదారి పట్టినా, సీఎంఆర్ బియ్యం ఎగవేసినా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మితిమీరిన రాజకీయ జోక్యంతో అసలు నిందితులను కాపాడుతున్నారన్న వాదన ఉంది. రూ.20 కోట్ల విలువైన సీఎంఆర్ బియ్యాన్ని ఎగవేసిన తుంగతుర్తి నియోజకవర్గంలోని ఓ మిల్లర్‌పై చర్యలు తీసుకోకుండా ఉన్నతస్థాయిలో రాజకీయ పైరవీ చేయడంతో జిల్లా ఉన్నతాధికారి సైతం ఏం చేయలేని పరిస్థితి నెలకొంది. ఈ దందాలో సూర్యాపేట జిల్లాలోని ఓ ఉన్నతాధికారితో పాటూ సంబంధిత శాఖలో పనిచేసే ముగ్గురు అధికారులు క్రియాశీలంగా వ్యవహరిస్తున్నట్లు గతంలోనే నిఘా వర్గాలు ధ్రువీకరించాయి. బియ్యం నిల్వలపై తప్పుడు నివేదికలు ఇస్తున్న మిల్లులతో పాటూ ఆ తప్పుడు నివేదికలు ఇచ్చే మిల్లులకు వంత పాడుతున్న అధికారులపై త్వరలోనే ప్రభుత్వం చర్యలు తీసుకోనుందని ఓ ఉన్నతాధికారికు ధ్రువీకరించారు. ఇప్పటికీ రాష్ట్రంలోనే అతి ఎక్కువగా ప్రభుత్వానికి సీఎంఆర్ ఇవ్వాల్సిన జిల్లాల్లో సూర్యాపేట ప్రథమ స్థానంలో ఉంది. క్షేత్రస్థాయిలో ధాన్యం సేకరణ నుంచి, మిల్లుల నుంచి సీఎంఆర్ సేకరణ వరకు ప్రతి వ్యవస్థలో అక్రమాలు జరగడంతోనే జిల్లాలో ఈ పరిస్థితి వచ్చిందని సంబంధిత అధికారులే వ్యాఖ్యానిస్తున్నారు. 'గత కొంత కాలంగా జిల్లా ఉన్నతాధికారి పోస్టు ఖాళీగా ఉండటం, ధాన్యం సేకరణలో అవకతవకలపై పాల్పడిన మిల్లులపై చర్యలు తీసుకునే విషయంలో రాజకీయ జోక్యంతో ఏం చేయలేని పరిస్థితి నెలకొంది. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా అక్రమాలతో మా పరువుపోయే పరిస్థితి నెలకొంది..'..అని ఓ ఉన్నతాధికారి 'ఈనాడు 'తో వ్యాఖ్యానించడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. మిల్లర్లపై చర్యల విషయంపై సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టరు మోహన్‌రావును సంప్రదించగా...ఆయన అందుబాటులోకి రాలేదు.

ఈ నెలాఖరు వరకు గడువుగతేడాది వానాకాలం, యాసంగి సీజన్‌లకు సంబంధించి సీఎంఆర్ బకాయిల వసూళ్లను మిల్లర్ల నుంచి ఈ నెల 31లోగా సేకరించాలని ప్రభుత్వం గడువు విధించింది. ఇది డిసెంబరు 31తోనే ముగియగా.. మిల్లర్ల విజ్ఞప్తి మేరకు గడువును ఈ నెలాఖరుకు పెంచారు. దీంతో ప్రభుత్వం నుంచి ధాన్యం తీసుకొని ఎఫ్‌సీఐకి బియ్యం అందించని మిల్లల నుంచి పూర్తి స్థాయిలో సీఎంఆర్ బియ్యం సేకరించేలా మూడు జిల్లాల పౌరసరఫరాల శాఖ అధికారులు రంగంలోకి దిగారు. ఉమ్మడి జిల్లాలో గతేడాది వానాకాలం సీజన్‌కు సంబంధించి 4.42 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం సేకరించాల్సి ఉండగా.. ఇప్పటి వరకు నల్గొండ జిల్లాలో మాత్రమే లక్ష్యం పూర్తి కాగా...యథాప్రకారం యాదాద్రి, సూర్యాపేట జిల్లాల్లో ఇంకా పెండింగ్‌లో ఉన్నాయి. నల్గొండ జిల్లాలో గతేడాది వానాకాలం సీజన్‌లో వంద శాతం సీఎంఆర్ ధాన్యం సేకరణ పూర్తి కాగా...యాసంగికి సంబంధించి నల్గొండ, యాదాద్రి జిల్లాల్లో 60 శాతం పూర్తికాగా... సూర్యాపేటలో మాత్రం కేవలం 32 శాతం మాత్రమే పూర్తికావడం అధికారుల పనితీరుకు నిదర్శనంగా నిలుస్తోంది.

# నవీకరణకు దూరం.. సరఫరా సందిగ్ధం

మెదక్ : జిల్లాలో చౌక దుకాణాలు ఇంకా తెరుచుకోలేదు. ప్రతి నెలా 5 నుంచి బియ్యం పంపిణీ చేయాలని ఆదేశాలున్నా.. సాఫ్ట్‌వేర్ నవీకరణ చేపట్టకపోవడంతో పంపిణీకి నోచుకోలేదు. మరోవైపు కేంద్రం ఐదు కిలోలు ఉచితంగా ఇవ్వాలని నిర్ణయించగా, రాష్ట్ర ప్రభుత్వం తన వాటాపై ఎటూ తేల్చకపోవడంతో గందరగోళ పరిస్థితి నెలకొంది. దీంతో లబ్ధిదారులు అయోమయంలో పడ్డారు. రేషన్ బియ్యంపై ఆధారపడ్డ వారికి ఎదురుచూపులు తప్పడం లేదు.

**ఆదేశాలిచ్చి.. నిలిపివేసి..**

దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారికి కేంద్రం చౌక దుకాణాల ద్వారా బియ్యం అందిస్తోంది. కరోనా కారణంగా 2020 ఏప్రిల్ నుంచి ఉచితంగా పంపిణీ చేసిన కేంద్రం ఈ ఏడాది మొత్తం ప్రతి లబ్ధిదారుడికి ఐదు కిలోల చొప్పున ఇవ్వాలని నిర్ణయించింది. మొన్నటి వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒక్కో లబ్ధిదారుడికి పది కిలోల చొప్పున అందజేశాయి. పంపిణీపై రాష్ట్ర ప్రభుత్వ వాటా తేల్చకపోవడంతో జాప్యం జరుగుతోంది. ఈనెల 5 నుంచి అందించాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. దీంతో ఎంఎల్ఎస్ పాయింట్ల నుంచి రేషన్ దుకాణాలకు పంపించారు. ఈ క్రమంలో నిలిపివేయాలని, 7 నుంచి ఇవ్వాలని ఆదేశాలున్నాయని డీలర్లు తెలిపారు. 10వ తేదీ దాటినా ఇంతవరకు స్పష్టత రాలేదు.

10 కిలోలే ఉండటంతో.. : డిసెంబరు వరకు కార్డుదారులకు పది కిలోలు చొప్పున ఇవ్వగా.. ఈ-పాస్ యంత్రంలో ఈ మేరకు నమోదై ఉంది. జనవరి నుంచి ఐదు కిలోలే కావడంతో సదరు సాఫ్ట్‌వేర్ నవీకరణ పూర్తికాలేదు. ఇది గందరగోళానికి దారి తీసింది. ఒక వేళ దుకాణాలు తెరిచినా ఎంత పరిమాణంలో ఇవ్వాలనేది స్పష్టత లేకపోవడంతో డీలర్లు మిన్నకుండిపోయారు. దుకాణాల్లో నిల్వలు అలాగే ఉండిపోయి. జిల్లాలో వేలాది మంది రేషన్ బియ్యంపై ఆధారపడి బతుకుతున్నారు. ఆలస్యం కావడంతో ఇబ్బందులు పడుతున్నారు. డీలర్లను కదిలించినా వృథా ప్రయాసే అవుతోంది. ఈ విషయమై జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి శ్రీనివాస్‌ను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా.. బియ్యం పంపిణీపై ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదని స్పష్టంచేశారు. అక్కడి నుంచి రాగానే డీలర్లకు సమాచారం చేరవేస్తామని వివరించారు.వెంటనే అందించాలి: అనిల్, చిన్నగొట్టిముక్లప్రతి నెలా 1 నుంచి బియ్యం పంపిణీ చేస్తారు. ఈ సారి పదో తారీఖు దాటినా ఇంకా ఇవ్వడం లేదు. చాలా మంది ఇబ్బందులు పడుతున్నారు.




## ఉండేది బెంగుళూరు.. ఏపీలో బయోమెట్రిక్‌తో పింఛన్లు పంపిణీ చేస్తుంటాడు.. అదెలాగో తెలిస్తే..

ప్రకాశం : వలంటీర్ల దురాగతాలు రోజుకొకటి వెలుగు చూస్తున్నాయి. మొన్న వృద్ధురాలి హత్య.. నిన్న యువతికి వేధింపులు.. నేడు మరొకటి. ఇప్పుడు చెబుతున్న వలంటీర్ ఉండేది బెంగుళూరులో. కానీ ప్రకాశం జిల్లాలోని ఓ గ్రామంలో బయోమెట్రిక్‌తో పింఛన్లు పంపిణీ చేస్తుంటాడు. అదెలాగో తెలిస్తే.. మీరు కూడా ఈ వలంటీర్ మహా ముదురు అనక మానరు. ప్రకాశం జిల్లా పామూరు మండలం కందులవారిపల్లిలో రాచగొర్ల గురుప్రసాద్ అనే వ్యక్తి వలంటీర్‌గా పని చేస్తున్నాడు. నిజానికి ఇతను ఉండేది బెంగుళూరు. ఇక్కడ పింఛన్ల పంపిణీ వంటి కార్యకలాపాలు మాత్రం యథావిధిగా జరిగిపోతూ ఉంటాయి. మరి వేలిముద్రలు ఎక్కడి నుంచి వస్తాయి? అంటారా? అందుకే మనోడు మహా ముదురని చెప్పింది. ప్లాస్టిక్ వేలి ముద్రలను తయారు చేసి తన సోదరుడు గురుస్వామికి ఇచ్చాడు.

ఇక ఆ ప్లాస్టిక్ వేలిముద్రల సాయంతో గురుస్వామి పింఛన్లు పంపిణీ చేస్తుంటాడన్న మాట. మరో విషయం ఏంటంటే.. ఈ తమ్ముడు సారూ.. లబ్దిదారుల ఇళ్లకు వెళ్లడు. వారినే తమ ఇంటికి పిలిపించుకుని ప్లాస్టిక్ వేలిముద్రలతో బయోమెట్రిక్ వేసి లబ్ధిదారులకు పింఛను పంపిణీ చేస్తాడు. ఇలా తాజాగా కొందరు లబ్ధిదారులకు పింఛను పంపిణీ చేయడంతో మిగిలిన లబ్దిదారులు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో వలంటీర్ గురుప్రసాద్ బాగోతం వెలుగు చూసింది. అధికారులు విచారణ చేపట్టారు.

## అసలు సూత్రధారి సూర్యనారాయణే.. ఆయన వల్ల ఖజానాకు రూ.124 కోట్ల నష్టం



అమరావతి: వాణిజ్య పన్నుల శాఖ ఉద్యోగి, ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కేఆర్ సూర్యనారాయణ వ్యాపారులతో కుమ్మక్కై ఖజానాకు రూ.124 కోట్ల నష్టం కలిగించారని పోలీసుల తరఫున రాష్ట్ర పబ్లిక్ ప్రాసిక్యూటర్ యర్రంరెడ్డి నాగిరెడ్డి హైకోర్టుకు నివేదించారు. ఈ వ్యవహారంలో కీలక సూత్రధారి సూర్యనారాయణేనని పేర్కొన్నారు. ఇతర నిందితులు, వ్యాపారులతో సూర్యనారాయణ వందల సంఖ్యలో ఫోన్‌కాల్స్ మాట్లాడారని, ఇందుకు సంబంధించి పక్కా ఆధారాలున్నాయని ఆయన కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. తమపై ఎలాంటి లావాదేవీలు నడిపారు, ఎలా ప్రభుత్వ ఖజానాకు నష్టం చేకూర్చారు వంటి కీలక వివరాలను వ్యాపారులు వాంగ్మూలాల రూపంలో తెలియచేశారని వివరించారు. తనకు వ్యతిరేకంగా వాంగ్మూలాలు ఇస్తే అంతుచూస్తానని, వ్యాపారాలు ఎలా చేస్తారో చూస్తానంటూ వ్యాపారులను సూర్యనారాయణ బెదిరించారని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. సూర్యనారాయణ నుంచి కీలక సమాచారం రాబట్టాల్సి ఉన్నందున ఆయనను కస్టడీలోకి తీసుకుని విచారించాల్సి ఉందన్నారు. అందువల్ల అతనికి ముందస్తు బెయిల్ మంజూరు చేయవద్దని కోర్టును కోరారు. అంతకు ముందు సూర్యనారాయణ తరఫున సీనియర్ న్యాయవాది వైవీ రవిప్రసాద్ వాదనలు వినిపిస్తూ.. ఏ విచారణల నివేదికల ఆధారంగా కేసు నమోదు చేశారో.. ఆ నివేదికల్లో సూర్యనారాయణ పేరు లేదన్నారు. గవర్నర్‌ను కలిసి జీపీఎఫ్ మొత్తాల మళ్లింపుపై ఫిర్యాదు చేసిన నాటినుంచే సూర్యనారాయణకు ప్రభుత్వం నుంచి వేధింపులు మొదలయ్యాయన్నారు.

అందులో భాగంగానే ఈ కేసు నమోదైందన్నారు. ఈ కేసులో మిగిలిన నిందితులకు బెయిల్ మంజూరు చేసిందని తెలిపారు. సూర్యనారాయణకు సైతం బెయిల్ ఇవ్వాలని, ఏ షరతులు విధించినా వాటికి కట్టుబడి ఉంటామని రవిప్రసాద్ తెలిపారు. ఇరుపక్షాల వాదనలు విన్న హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ కంచిరెడ్డి సురేష్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.

## బాబాయ్‌ని హత్య చేసిన వ్యక్తి బయట.. కోడికత్తి శ్రీను జైల్లో..




న్యూఢిల్లీ: కోడికత్తి శ్రీను పాపం జైల్లో ఉన్నాడని, బాబాయ్ వివేకను హత్య చేసిన వ్యక్తి బయట ఉన్నారని నరసాపురం ఎంపీ రఘురామ కృష్ణంరాజు అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన ఢిల్లీ ()లో మీడియాతో మాట్లాడుతూ నాలుగేళ్లుగా కోడి కత్తి శ్రీను జైల్లో ఉన్నాడని, పొడిపించుకున్నవారు కోర్టుకు వెళ్ళారని, జగన్మోహన్ రెడ్డి, శ్రీను కలిసి అనుకున్నారా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. కోడికత్తి శ్రీను జీవితం కూడా మొద్దు శ్రీను జీవితంలా అవుతుందేమో తెలియదన్నారు. జైల్లో కూడా ఎవరో బిహారీ అతను ఉన్నాడని అంటున్నారని రఘురామ అన్నారు. వాలంటీర్ల కిరాతకాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయని, మొన్న విశాఖలో ఓ వాలంటీర్ మహిళను హత్య చేశాడని, నిన్న మరో వాలంటీర్ వివాహితను తీసుకెళ్ళాడని రఘురామ అన్నారు. వాలంటీర్‌లు స్వేచ్ఛగా ఎవరి ఇంటికి పడితే వారి ఇంటికి వెళ్ళే హక్కు ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు. దీనికి సీఎం జగన్ బాధ్యత వహించాల్సిందేనన్నారు. ఎంత సేపు ఓట్లు కొనుగోలు కోసం మాత్రమే ప్రయత్నం చేస్తున్నారని, వాలంటీర్‌లు బియ్యం ఇవ్వడం కోసం వచ్చి డబ్బులు కావాలా? బియ్యం కావాలా? అని అడుగుతున్నారని, ఒంగోలులో ఒక వాలంటీర్ తమ్ముడు అన్న వేలిముద్రను తయారు చేసి ముద్ర వేస్తున్నారన్నారు. అసలు వాలంటీర్ బెంగుళూరులో ఉంటున్నాడన్నారు. సోషల్ మీడియాలో వాలంటీర్ వ్యవస్థ పై జోకులు వేస్తున్నారని, ఈ వ్యవస్థ పై ఒక్కసారి ఆలోచించాలన్నారు. పులివెందులలో ఇవాళ చంద్రబాబు నాయుడు బహిరంగ సభ ఉందని, ఎన్ని అడ్డంకులు సృష్టించినా.. బహిరంగ సభ హిట్ అవుతుందన్నారు. నారా లోకేష్ యువగళం పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ఎల్లుండి నుంచి జనసేన యాత్ర ఉంటుందని రఘురామ పేర్కొన్నారు.

## వినుకొండలో ఫ్లెక్సీ వార్.. లోకేశ యువగళం ఫ్లెక్సీలకు దొరకని హొర్డింగ్స్

పల్నాడు: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ యువగళం పాదయాత్ర మొదలైనప్పటి నుంచి అధికారపక్షం ఏదో రకంగా ఆటంకాలు సృష్టిస్తూనే ఉన్న విషయం తెలిసిందే. పలు చోట్ల సభలకు అనుమతివ్వకపోవడం, మాట్లాడనీయకుండా మైక్‌లు లాగేసుకోవడం, ఎక్కువ మంది పాదయాత్రకు రానీయకుండా అడ్డుకోవడం... ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో రకాలకు ఇబ్బందులకు గురిచేస్తూనే ఉంది. ఇప్పుడు తాజాగా ఫ్లెక్సీల వార్ తెరపైకి వచ్చింది. టీడీపీ యువనేత లోకేశ్ ప్రస్తుతం గుంటూరు జిల్లాలో పాదయాత్ర చేస్తున్నారు. ఈ సందర్భంగా వినుకొండలో ఈరోజు సాయంత్రం భారీ బహిరంగ సభ జరుగనుంది. ఈ క్రమంలో వినుకొండలో లోకేశ్ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని టీడీపీ నిర్ణయించింది. అయితే టీడీపీకి ఆ అవకాశం ఇవ్వకుండా ఎమ్మెల్యే బొల్లా పేరిట వినుకొండ




పట్టణమంతా వైసీపీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. లోకేశ్ యువగళం ఫ్లెక్సీలకు హోర్డింగ్‌లు దొరకకుండా చేశారు. దీంతో ఫ్లెక్సీలు పెడదామనుకున్న టీడీపీ శ్రేణులకు నిరాశే ఎదురైంది. వైసీపీ ఎమ్మెల్యే బొల్లా తీరుపై టీడీపీ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ఎప్పుడూ శంకుస్థాపనలే.. ఏ ఒక్క ప్రారంభోత్సవమైన చేశారా జగన్ గారు?



విశాఖపట్నం: ఏపీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిపై టీడీపీ నేత గంటా శ్రీనివాస్ రావు ట్విట్టర్ వేదికగా ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ నాలుగన్నరేళ్లలో శంకుస్థాపనలే తప్ప ఒక్క ప్రారంభోత్సవం కూడా జరగలేదని విమర్శించారు. జగన్ సీఎం అయ్యాక అప్పులు ఎక్కువయ్యాయని.. ఆర్‌బీఐ దగ్గర సెక్యూరిటీలు తాకట్టు పెట్టని మంగళవారం ఒకటి కూడా లేదన్నారు. ఈ నాలుగేళ్లలో ఏ ఒక్క చిన్న ప్రాజెక్టు అయిన పూర్తి చేసి ప్రారంభించామని ప్రజలకు చెప్పగలరా జగన్ అంటూ గంటా ప్రశ్నించారు. **గంటా ట్వీట్ ఇదే...** "ఎప్పుడూ శంకుస్థాపనలే కానీ ఈ నాలుగున్నరేళ్లలో ఏ ఒక్క ప్రారంభోత్సవమైనా చేశారా జగన్మోహన్ రెడ్డి గారు? ఈ నాలుగున్నారేళ్లలో కొత్తగా వచ్చిన కంపెనీ ఒక్కటీ లేదు. ఒప్పందం చేసుకున్న కంపెనీలు రివర్స్ పాలనతో పక్క రాష్ట్రాలకు వలస వెళ్లి పోయాయ్. ఇక ఉద్యోగాలేమొస్తాయ్. ఆదాయం ఏం వస్తుంది. అయినా ఏముందిలే అప్పులు చేసి బ్రతికేయగలరు కదా...!. మీరు ముఖ్యమంత్రి అయ్యాక అప్పు చెయ్యని నెల.. ఆర్‌బీఐ దగ్గర సెక్యూరిటీలు తాకట్టు పెట్టని మంగళవారం ఒకటి కూడా లేదు కదా.. ఎన్నికలు సమీపిస్తుండటంతో చివరి సంవత్సరంలో హడావుడిగా నిన్న విశాఖపట్నంలో ఇనార్బిట్ మాల్ శంకుస్థాపన దగ్గర నుంచి చూస్తే... ఈ సంవత్సరం మే 3న భోగాపురం విమానాశ్రయం, అదానీ డేటా సెంటర్కు శంకుస్థాపన.. ఇదే సంవత్సరం మే 22న మచిలీపట్నం పోర్టుకు శంకుస్థాపన... ఇదే సంవత్సరం ఫిబ్రవరి 15న కడప స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన.. గత సంవత్సరం జులై 20న రామాయపట్నం పోర్టుకు శంకుస్థాపన.... ఇలా ప్రతి కార్యక్రమం కూడా శంకుస్థాపన పేరిట ప్రజలను మభ్యపెడుతూ వారిని మోసం చేస్తూనే ఉన్నారు. చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేసి ప్రాజెక్ట్ పనులు ప్రారంభించిన వాటికి మీరు మళ్ళీ రెండో సారి శంకుస్థాపన పేరుతో హడావుడి చేసి ఆ రోజు తెచ్చిన పలుగు, పార, తట్ట కూడా అక్కడే వదిలేసి వెళ్ళిపోయారు. ఈరోజుకి మీరు శంకుస్థాపన చేసిన ఏ ఒక్క చోటు కూడా ఒక్క చిన్న ఇటుక కూడా వెయ్యలేదు మడమ తిప్పడం మాట తప్పడం మా ఇంటావంటా లేదని విశ్వసనీయత అనే పదానికి నేను "పేటెంట్" అని చెప్పుకుని తిరుగుతున్నారు కదా. నేను మిమ్మల్ని సూటిగా అడుగుతున్నాను. మీకు నిజంగా చిత్తశుద్ధి కానీ దైర్యం కానీ ఉంటే మీరు అధికారంలోకి వచ్చిన ఈ నాలుగున్నరేళ్లలో ఏ ఒక్క చిన్న ప్రాజెక్టు అయిన పూర్తి చేసి ప్రారంభించామని మీరు కానీ మీ నాయకులు కానీ నిర్భయంగా ఆధారాలతో ప్రజలకు చూపించగలరా...?" అంటూ గంటా శ్రీనివాసరావు ట్వీట్ చేశారు.

## కొడాలి నానిపై గట్టి అభ్యర్థిని సెట్ చేసిన చంద్రబాబు!





గుడివాడ : ఏపీ లో అసెంబ్లీ ఎన్నికల కు ఇంకా దాదాపు 8 నెలల సమయం ఉంది. ఈ నేపథ్యంలో వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి రావడమే లక్ష్యంగా టీడీపీ అధినేత చంద్రబాబు రాష్ట్రాన్ని చుట్టేస్తున్న సంగతి తెలిసిందే. మరోవైపు ఆయన తనయుడు నారా లోకేశ్ యువగళం పేరుతో చేస్తున్న పాదయాత్ర పల్నాడు జిల్లాలోకి ప్రవేశించింది. ఇంకోవైపు ఎక్కడికక్కడ చంద్రబాబు వచ్చే ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ను ప్రకటిస్తూ వస్తున్నారు. ఇందులో భాగంగా కృష్ణా జిల్లాలో కీలకమైన గుడివాడ నియోజకవర్గంలో చంద్రబాబు అభ్యర్థిని ఫిక్స్ చేశారని తెలుస్తోంది.

గతం లో టీడీపీ తరపున గెలిచి ఆ తర్వాత వైసీపీ లోకి ఫిరాయించి తన పై, తన కుమారుడి పై అసభ్య వ్యాఖ్యలు చేస్తున్న కొడాలి నాని ని ఎలాగైనా ఓడించాలని చంద్రబాబు కంకణం కట్టుకున్నారని చెబుతున్నారు. గుడివాడ నుంచి 2004, 2009ల్లో టీడీపీ అభ్యర్థిగా గెలుపొందిన కొడాలి నాని 2014, 2019ల్లో వైసీపీ నుంచి గెలుపొందారు. వచ్చే ఎన్నికల్లోనూ మరోసారి ఆయన వైసీపీ నుంచి బరిలోకి దిగడం ఖాయం. ఈ నేపథ్యంలో గత 20 ఏళ్లుగా గుడివాడ ఎమ్మెల్యేగా ఉన్న కొడాని నాని ని ఎలాగైనా ఓడించాలని చంద్రబాబు కృతనిశ్చయంతో ఉన్నారని టాక్. ఈ నేపథ్యంలో ఆయన పై టీడీపీ తరపున పోటీ చేసే అభ్యర్థిని ఫైనల్ చేశారని అంటున్నారు. అందులోనూ గుడివాడ మొదటి నుంచి టీడీపీ కంచుకోట. టీడీపీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఇక్కడ నుంచే తొలిసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఇప్పటివరకు జరిగిన ఎన్నికల్లో ఎక్కువసార్లు టీడీపీ అభ్యర్థులే గెలుపొందారు. ఈ నేపథ్యంలో గుడివాడ లో వచ్చే ఎన్నికల్లో టీడీపీ జెండా ను ఎగురవేయాలనే లక్ష్యంతో చంద్రబాబు ఉన్నారు. ప్రస్తుతం గుడివాడ టీడీపీ ఇంచార్జిగా రావి వెంకటేశ్వరరావు ఉన్నారు. ఈయన గతం లో 1999లో టీడీపీ తరఫున ఎమ్మెల్యేగా పనిచేశారు. టీడీపీ తరఫున గుడివాడ నియోజకవర్గంలో రావి ధీటుగానే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అయితే ఇటీవల కాలం లో వెనిగండ్ల రాము అనే ప్రవాసాంధ్రుడు ఒకరు టీడీపీ తరఫున కార్యక్రమాలు భారీ ఎత్తున నిర్వహిస్తున్నారు. ఫౌండేషన్ ఏర్పాటు చేసి సేవా, సహాయ కార్యక్రమాలు చేపడుతున్నారు. టికెట్ కోసం రావి వెంకటేశ్వరరావుతో వెనిగండ్ల రాము పోటీ పడుతున్నారు. ఆర్థిక బలం పుష్కళంగా ఉండటంతో రాముకే చంద్రబాబు టికెట్ ఖరారు చేశార ని చెబుతున్నారు. ఇప్పటికే రాము గుడివాడ నియోజకవర్గంలో చురుగ్గా పర్యటిస్తున్నారు. ఇప్పటివరకు గుడివాడ లో టీడీపీ తరఫున పోటీ చేసే అభ్యర్థి ఎవరో తెలియక ఆ పార్టీ శ్రేణులు కూడా అయోమయంలో ఉన్నాయని అంటున్నారు. ఇప్పుడు ఎన్నికల ముందు గట్టి అభ్యర్థిని ప్రకటించడం ద్వారా ఆ పార్టీ శ్రేణుల్లో జోష్ వస్తుందని టీడీపీ అధిష్టానం భావిస్తోంది.

వెనిగండ్ల రాము అయితే కొడాలి నానికి గట్టిపోటీ ఇవ్వగలరని ఆత్మవిశ్వాసం వ్యక్తం చేస్తోంది.




దిల్లీ: సామాజిక మాధ్యమాల్లో చిన్నారులకు సంబంధించిన అశ్లీల దృశ్యాలు, అత్యాచార వీడియోల వ్యాప్తిని నియంత్రించాలంటూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు మూసివేసింది. ఈ అంశంలో సుప్రీంకోర్టు నియమించిన నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదికను పరిశీలించిన న్యాయస్థానం.. వీడియోల వ్యాప్తి కట్టడి చర్యల్లో గణనీయమైన పురోగతి సాధించినట్లు గుర్తించింది. ఈ క్రమంలోనే ఈ వ్యాజ్యాన్ని మూసివేస్తున్నట్లు తెలిపింది.

## జగన్ని ఓడించాలంటే... బాబు లెక్కలు ఇవేనా...?



కడప : ఏపీలో బలమైన పార్టీగా వైసీపీ ఉంది. అలాగే యంగ్ లీడర్ గా జగన్ ఏపీ పాలిటిక్స్ లో సరైన సమయంలో సెట్ అయి కూర్చున్నారు. జగన్ తన ఫ్యూచర్ గోల్స్ మీద స్పష్టంగా ఉన్నారు. ఏపీలో సమీప భవిష్యత్తులో రాజకీయంగా ప్రత్యర్థులు లేకుండా చేసుకోవాలని జగన్ చూస్తున్నారు. ఏపీలో టీడీపీ గట్టిగా ఉన్నా దాని అధినాయకుడు చంద్రబాబు ఏజ్ ఏడున్నర పదులుగా ఉంది. ఇక బాబుకు తగిన వారసుడిగా లోకేష్ ఇంకా రుజువు చేసుకోలేకపోతున్నారు. ఇతర పార్టీలు ఉన్నా కూడా ఈ రోజుకి వైసీపీకి ధీటుగా నిల్చేటంత పరిస్థితి లేదు. దాంతో 2024 ఎన్నికలను జగన్ అతి పెద్ద సవాల్ గా చూస్తున్నారు. ఈసారి కనుక అధికారం దక్కించుకుంటే మరిన్ని ఎన్నికల దాకా తిరుగు ఉండదని భావిస్తున్నారు. దాంతో జగన్ దూకుడు మామూలుగా లేదు. ఆయన అభ్యర్థుల ఎంపిక నుంచి ఎన్నికల దాకా ఒక బ్లూ ప్రింట్ ని రెడీ చేసి పెట్టుకున్నారు. ఇక జగన్ 2014 లో ఓటమి తరువాత తన బలాన్ని అమాంతం పెంచుకున్నారు. ప్రాంతాల వారీగా వైసీపీని స్ట్రాంగ్ చేస్తూనే సామాజిక పరంగా కూడా వైసీపీతో లేని కులాలను ఆకట్టుకున్నారు. అలా దక్షిణ ఉత్తర కోస్తా జిల్లాలలో పట్టు పెంచుకుంటూ టీడీపీకి బేస్ ఓట్ బ్యాంక్ గా ఉన్న బీసీలను తిప్పుకుంటున్నారు. ఇక వైసీపీకి హార్డ్ కోర్ రీజియన్ గా రాయలసీమ ఉంది. అలాగే బేస్ ఓటు బ్యాంక్ గా ఎస్సీస్, ఎస్టీస్, మైనారిటీస్, రెడ్డీస్ ఉన్నారు. జగన్ వైపు ఉన్న ఈ వర్గాలు ప్రాంతాలతో కచ్చితంగా ఆయనకు వైసీపీకి 45 పర్సెంటేజికి తగ్గకుండా ఎటువంటి పరిస్థితుల్లో అయినా ఓట్ బ్యాంక్ అలా నిలబడుతుంది. అదే టైం లో ఎలా చూసుకున్నా అరవై నుంచి డెబ్భై సీట్లకు తగ్గకుండా సునాయాసంగా గెలుచుకుంటారు. అంటే జగన్ మీద వైసీపీ మీద నెగిటివిటీ ఎంత వచ్చినా ఆయన మ్యాజిక్ ఫిగర్ కి పాతిక సీట్ల దూరంలోనే ఉంటారు అన్న మాట. అయితే ఇపుడు ఏపీలో ఎంతటి తీవ్ర వ్యతిరేకత అయితే వైసీపీకి లేదు. దాంతో పొత్తులు ఉన్నా ఎన్ని ఎత్తులు వేసినా జగన్ సులువుగా వంద సీట్లను సాధించగలరు. మరి జగన్ని 88 మార్క్ మ్యాజిక్ ఫిగర్ నుంచి వెనక్కి పంపించడం ఎలా. ఇదే రాజకీయంగా తల పండిన చంద్రబాబుని గట్టిగా పట్టుకున్నదని అంటున్నారు. దాంతో చంద్రబాబు తన రాజకీయానికి పదును పెడుతున్నారు. జగన్ కి కోస్తాలో ఒక వైపు జనసేనతో కలసి చెక్ పెడుతున్నారు. అలాగే బలమైన కాపు ఓటర్లలో భారీ చీలిక తెస్తున్నారు. బీసీలను తిప్పుకుంటున్నారు. ఇది చాలదన్నట్లుగా వైసీపీ ఓటు బ్యాంక్ గా ఉన్న ట్రెడిషనల్ ఓటు బ్యాంక్ ని కొల్లగొట్టేందుకు బలమైన హామీలు ఇస్తున్నారు. ఇపుడు ఏకంగా రాయలసీమ జిల్లాలలో భారీగా వైసీపీకి గండి కొట్టేలా ప్లాన్ చేస్తున్నారు. రాయలసీమలో 52 సీట్లు ఉన్నాయి. అక్కడ కనీసంగా టీడీపీ గెలుస్తోంది. ఈసారి అలా కాకుండా పాతిక ముప్పయి సీట్లకు తక్కువ కాకుండా టీడీపీని గెలిపించుకుంటే ఏపీలో వైసీపీ అధికారంలోకి రావడానికి ఇబ్బంది పడుతుంది. ఒక్కసారి ఫ్లాష్ బ్యాక్ లోకి వెళ్తే 2014లో 52 సీట్లకు గానూ టీడీపీ డజన్ కంటే కాస్తా అటు ఇటూగా రాయలసీమలో గెలుచుకుంది. అయితే నాడు కోస్తా జిల్లాలు హెల్ప్ చేశాయి. బీసీలు దన్నుగా ఉన్నారు. జగన్ అనుభవం కూడా నాడు తక్కువ. ఇపుడు అలా కాదు జగన్ చేతిలో అధికారం ఉంది. ఆయన రాటుదేలారు. దాంతో జగన్ని ఓడించాలంటే సీమలో ఎంత ఎక్కువ సీట్లు వస్తే అంత టీడీపీకి మేలు అంతకు అంత జగన్ కి నష్టం. అందుకే చంద్రబాబు సీఎం జిల్లాల మీద ఫుల్ ఫోకస్ పెట్టారు. కోస్తా జిల్లాల విషయంలో ఆయన బేఫికర్ గా ఉన్నారు. జనసేన తో పాటు లోకేష్ ఆ జిల్లాలలో అన్నీ చూసుకుంటారు అన్నది బాబు ఆలోచన. అందుకే ఆయన ఏకంగా సీమలో ప్రాజెక్టుల సందర్శన పేరిట నాలుగు రోజులు గడపబోతున్నారు. అలాగే పులివెందులలో సభ పెట్టబోతున్నారు. జగన్ సొంత జిల్లా నుంచే వ్యతిరేకత తీసుకువస్తే వైసీపీని ఓడించడం సులువు అవుతుందని లెక్క వేస్తున్నారు. మరి బాబు చాణక్యాన్ని వైసీపీ ఎలా అడ్డుకుంటుంది. జగన్ వద్ద ఉన్న అస్త్రాలు ఏంటి అన్నది కూడా చూడాల్సి ఉంది.

# స్టైలిష్ అందాలతో పిచెక్కిస్తోంది

చాలా మంది హీరోయిన్స్ స్కిన్ షో చేస్తారు. కానీ అందులో కొంత మంది అందాల ఆరబోత ఫోటోలు మాత్రమే అందరి దృష్టిని ఆకర్షిస్తాయి.. సోషల్ మీడియా లో వైరల్ అవుతాయి. స్కిన్ షో చేసినంత మాత్రాన అందంగా ఉంటారు అనుకుంటే పొరపాటే. కానీ భూమి ఫెడ్నేకర్ మాత్రం స్కిన్ షో తో పిచ్చెక్కిస్తుంది. సుదీర్ఘ కాలం పాటు అసిస్టెంట్ కాస్టింగ్ డైరెక్టర్ గా చేసిన భూమి ఫెడ్నేకర్ 2015 సంవత్సరం లో ధామ్ లాగ కె హైసా సినిమా ద్వారా నటిగా మారింది. మొదటి సినిమా తోనే ఫిలిం ఫేర్ అవార్డును సొంతం చేసుకున్న ఈ ముద్దుగుమ్మ ప్రస్తుతం బాలీవుడ్ లో బిజీగా ఉంది. గత ఏడాది



ఈమె నటించిన మూడు సినిమాలు ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. సోషల్ మీడియా లో ఈ అమ్మడు షేర్ చేసే ఫోటోల తో రెగ్యులర్ గా వైరల్ అవుతూనే ఉంటుంది. తాజాగా మరోసారి ఈ అమ్మడు తన అందాలతో పిచెక్కిస్తోంది. సాధారణంగా అందాల విందు చేస్తేనే ఈమె ఫోటోలు తెగ వైరల్ అవుతాయి. అలాంటిది ఈ రేంజ్ లో స్టైల్ ఐకాన్ గా హాట్ ఫోజ్ లతో కెమెరా ముందు నిల్చుంటే మామూలుగా ఉండదని మరోసారి నిరూపితం అయ్యింది.

బీచ్ అందాలను భూమి ఆస్వాదిస్తూ నెటిజన్స్ తన అందాలను ఆస్వాదించే విధంగా విందు చేసింది. ప్రస్తుతం ఈ అమ్మడు మూడు సినిమాల్లో నటిస్తోంది. ఆ సినిమాలు ఇదే ఏడాది ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇక మరో రెండు మూడు సినిమాలు కూడా చర్చల దశలో ఉన్నట్లు తెలుస్తోంది. మొత్తానికి భూమి ఇంతగా అందాల విందు చేస్తుంది కనుకే ఈ రేంజ్ లో ఆఫర్లు వస్తున్నాయనే టాక్ వినిపిస్తుంది.

# రాజకీయాలు తెలియవు సరే కానీ ఊర్వశీ..!

పవన్ కల్యాణ్ మేనియా లో చిక్కుకుంది ఊర్వశి రౌతేలా. బ్రో పవన్ మాయలో తరించిపోతోంది ఈ హిందీ బ్యూటీ. బ్రో సినిమా లో ఒక ప్రత్యేక నంబర్ లో కనిపించిన ఊర్వశి ఇంతకుముందు ఎరక్కపోయి ఏపీ రాజకీయాల్లో ఇరుక్కుపోయిన సంగతి తెలిసిందే. పవన్ కల్యాణ్ ఏపీ సీఎం! అంటూ తెలిసో తెలియకో సోషల్ మీడియాల్లో వ్యాఖ్యానించింది. అయితే దీని పై పెద్ద ఎత్తున ట్రోలింగ్ సాగింది. అయినదానికి కానిదానికి సోషల్ మీడియా లనే ప్రామాణికంగా భావించే యూత్ ఊర్వశి పై ఒక రేంజు లో విరుచుకుపడ్డారు. బ్రో ప్రీరిలీజ్ వేడుక పూర్తయిన తర్వాత సోషల్ మీడియాల్లో ఊహించని వ్యాఖ్యలు చేసిన ఊర్వశి అడ్డంగా బుక్కయింది. పవన్ ని తెలిసే ముఖ్యమంత్రిని చేసేశావా? అంటూ చాలా మంది దునుమాడారు. అయితే ఊర్వశి పాత ట్వీట్ ని తొలగించకుండానే




కొత్త ట్వీట్ వేసి మరోసారి అభాసుపాలైంది. ఈసారి ట్వీట్ లో ఏపీ సీఎం అనే పదాల ను తొలగించిన ఊర్వశి అదే మ్యాటర్ ని కాపీ పేస్ట్ చేసింది. అయితే ఇందులో మరిన్ని తప్పులు దొర్లడంతో మరోసారి నెటిజనుల దృష్టిలో పడింది. టుమారో రిలీజ్.. జులై 28 అనే హ్యాష్ ట్యాగ్ ను కాపీ పేస్ట్ చేసేప్పుడు అలానే వదిలేయడంతో అది తప్పుగా అన్వయించబడింది. టుమారో రిలీజ్ అంటూ తప్పుడు ప్రచారం చేసింది ఊర్వశి. నిజానికి ఈరోజు బ్రో సినిమా విడుదలైంది. ఊర్వశి బ్రో సినిమా పై ట్వీట్ చేసేప్పుడు అస్సలు జాగ్రత్త తీసుకోకుండా ఇలా చేసింది. పవన్ కి ఉన్న మేనియా గురించి ఫ్యానిజం గురించి తెలిసీ ఇదంతా చేసిందా.. ? లేక తెలిసీ తెలియక అలా చేసిందా? అన్న డౌట్లు అందరి లో ఉన్నాయి. రాజకీయాల్లో అవగాహన లేదు సరే కనీసం సినిమా ప్రపంచానికి చెందిన నువ్వు కనీసం రిలీజ్ డేట్ గురించి అయినా సరిగా చెప్పవా? అంటూ ట్రోలింగ్ సాగుతోంది. నిజానికి బ్రో సినిమా లో కేవలం కొన్ని నిమిషాల పాటు కనిపించే ప్రత్యేక గీతం లో మాత్రమే ఊర్వశి రౌతేలా నర్తించింది. అంతకుమించి ఈ సినిమా తో తనకు ఎలాంటి సంబంధం లేదు. కానీ ప్రమోషన్ కార్యక్రమాల కు సహకరిస్తూ తనదైన మంచితనాన్ని చాటుకుంటోంది. అయినా నెటిజనులు ఏదో ఒక కొంటె షాక్ చూపిస్తూ ఊర్వశిని ట్రోల్ చేసేందుకు ప్రయత్నించడం ఏమిటో అర్థం కానిది!




# అక్కడ టాటూ కనిపించేలా అనసూయ ఫోజులు..!



హాట్ అండ్ బోల్డ్ యాంకర్ ని ప్రేక్షకుల కు స్పెషల్ గా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. హీరోయిన్లను తలదన్నే అందం ఆమెది. యాంకర్ గా కెరీర్ మొదలుపెట్టి, బుల్లితెరకు అందాన్ని తీసుకువచ్చింది. అనసూయకి ముందు కూడా చాలా మంది యాంకర్లు ఉన్నారు. కానీ, యాంకరింగ్ కి గ్లామర్ సొగసులు అద్దింది మాత్రం అనసూయ అని నిర్మొహమాటంగా చెప్పొచ్చు. యాంకరింగ్ తో తన కెరీర్ ని మొదలుపెట్టిన ఆమె, ఇప్పుడు వెండి తెరపై అవకాశాల ను అందుకుంటూ ముందుకు దూసుకుపోతోంది.కాగా, అనసూయ సోషల్ మీడియా లోనూ ఎప్పుడూ చురుకుగా ఉంటుంది. ముఖ్యంగా ట్రెండీ దుస్తుల్లో మెరుస్తూ, ఫోటోలను షేర్ చేస్తూ, అభిమానుల ను అలరిస్తూ ఉంటుంది. ముఖ్యంగా సోషల్ మీడియాలో మరింత గ్లామరస్ ఫోటోల ను షేర్ చేస్తూ ఉంటుంది. అందుకే, తాజాగా మరోసారి ట్రెండీ లుక్ లో కనిపించింది. జీన్స్ మీద స్లీవ్ లెస్ టీషర్ట్ ధరించింది. అయితే, ఆ టాప్ లో తన ఎదపై ఉన్న టాటూ సైతం క్లియర్ గా కనపడుతుండటం విశేషం. మినిమమ్ మేకప్ తో, తన ఫ్రంట్, బ్యాక్ అందాలు కనిపించేలా ఫోటోలు షేర్ చేయడం విశేషం. ఫ్యామిలీతో కలిసి ఇటీవల అనసూయ ట్రిప్ కి వెళ్లింది. ఈ ఫోటోలు కూడా అక్కడే దిగినట్లుగా ఉన్నాయి. చల్లగాలి ని ఆస్వాదిస్తూ, ఈ ఫోటోలు దిగినట్లు కనపడుతోంది. ఇక, ప్రస్తుతం ఆమె ఫోటోలు నెట్టింట వైరల్ గా మారాయి. అనసూయ ఇలా ఫోటో షేర్ చేస్తే, అలా వైరల్ అవుతూ ఉంటాయి.

ఈ ఫోటోలు కూడా ఇప్పుడు ఆకట్టుకుంటున్నాయి. నెటిజన్లు లైకుల వర్షం, కామెంట్ల వరద కురిపిస్తున్నారు. ఇదిలా ఉండగా, ప్రస్తుతం అనసూయ పుష్ప2 లో నటిస్తున్నారు. మొదటి భాగం లోనూ ఆమె కీలక పాత్ర పోషించారు. ఇక, ఆమె నటించిన విమానం సినిమా ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ మూవీలో అనసూయ నటన కు ప్రశంసలు దక్కాయి. కమర్షియల్ గా ఈ మూవీ పెద్ద గా క్లిక్ కాకపోయినా ఓటీటీ లో మాత్రం విమానం చిత్రానికి విశేష ఆదరణ దక్కింది. ఇక దర్శకుడు కృష్ణవంశీ తెరకెక్కించిన ఎమోషనల్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ రంగమార్తాండ మూవీలోనూ అనసూయ కు మంచి పాత్ర దక్కడం విశేషం.

# సితారామం జోడి.. ఇంకా అదే జోష్!







సీతారామం మూవీ తో టాలీవుడ్ లోకి అడుగుపెట్టిన బాలీవుడ్ ముద్దుగుమ్మ మృణాల్ ఠాకూర్. ఈ బ్యూటీ మొదటి చిత్రంతోనే తెలుగు ప్రేక్షకుల ని తనవైపుకి తిప్పుకుంది. అద్భుతమైన పెర్ఫార్మెన్స్ తో ఆకట్టుకుంది. ఈ చిత్రం తర్వాత ప్రస్తుతం మరో మూడు సినిమాలు చేసే అవకాశం మృణాల్ ఠాకూర్ సొంతం చేసుకుంది. నాని, విజయ్ దేవరకొండల తో కమిట్ అయిన సినిమాలు షూటింగ్ దశలో ఉన్నాయి. మాస్ మహారాజ్ రవితేజకి జోడీ గా గోపీచంద్ మలినేని దర్శకత్వంలో మూవీకి మృణాల్ రీసెంట్ గా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇలా వరుస అవకాశాలు అందుకుంటూ ఈ బ్యూటీ దూసుకుపోతోంది. మరో వైపు సీతారామం సక్సెస్ తో దుల్కర్ సల్మాన్ క్రేజ్ కూడా టాలీవుడ్ లో పెరిగింది.

ప్రస్తుతం వెంకీ అట్లూరి దర్శకత్వంలో లక్కీ భాస్కర్ అనే సినిమాని అఫీషియల్ గా ఎనౌన్స్ చేశారు. సితారా ఎంటర్టైన్మెంట్స్ లో ఈ మూవీ తెరకెక్కనుంది. ఇదిలా ఉంటే దుల్కర్ సల్మాన్ బర్త్ డే సందర్భంగా మృణాల్ ఠాకూర్ అతనికి విషెష్ చెప్పింది. ఇంటరెస్టింగ్ ఫోటోల ని తన ఇన్ స్టాగ్రామ్ లో షేర్ చేసుకొని విషెస్ తెలియజేయడం విశేషం. ఈ ఫోటోలు సోషల్ మీడియా లో ప్రస్తుతం వైరల్ గా మారాయి. సీతారామం సినిమా టైం లో తీసుకున్న ఇంటరెస్టింగ్ ఫోటోలని మృణాల్ ఠాకూర్ షేర్ చేసింది. అద్భుతమైన కోస్టార్, యూనిక్ యాక్టర్ అయిన దుల్కర్ కి సీతగారు హార్ట్ వార్మింగ్ విషెస్ అంటూ ఆమె ఇన్ స్టాగ్రామ్ లో పోస్ట్ పెట్టింది. ఈ విషెష్ కి దుల్కర్ సల్మాన్ కూడా రిప్లై ఇచ్చినట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా సీతారామం సినిమా జోడీ గా దుల్కర్, మృణాల్ టాలీవుడ్ ప్రేక్షకుల కి ఎప్పటికి గుర్తుండిపోతారు. ఇక లక్కీ భాస్కర్ మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్ తో పాటు సితారా ఎంటర్టైన్మెంట్స్ అతనికి బర్త్ డే విషెస్ చెప్పింది. ప్రస్తుతం దుల్కర్ సల్మాన్ నుంచి కింగ్ ఆఫ్ కోటా అనే మూవీ పాన్ ఇండియా స్థాయి లో తెరకెక్కుతోంది. మాఫియా బ్యాక్ డ్రాప్ కథతో ఈ మూవీ ఉంటుందని తెలుస్తోంది.

# అవి చెత్త సీన్స్ అని ముందే అనిపించింది

మిల్కీ బ్యూటీ ఇండస్ట్రీలో అడుగు పెట్టి చాలా సంవత్సరాలు అయింది. ఇప్పటికి కూడా ఈ అమ్మడు మెగాస్టార్.. సూపర్ స్టార్స్ వంటి స్టార్ హీరోల తో నటించే అవకాశాలు దక్కించుకుంటుంది అంటే ఈ అమ్మడి స్టార్ డమ్.. సత్తా ఏ స్థాయి లో ఉందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. రజినీకాంత్ తో కలిసి నటించిన జైలర్ సినిమా ప్రమోషన్ కార్యక్రమాల్లో ఈ అమ్మడు పాల్గొంటుంది. తాజాగా ఒక మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తనకు అత్యంత నిరాశ ను మిగిల్చిన సినిమా గురించి మాట్లాడింది. సూపర్ స్టార్ విజయ్ తో నటించే అవకాశం రావడం గొప్ప విషయం. అలాంటిది తమన్నా కు విజయ్ తో 'సుర' సినిమా లో నటించే అవకాశం దక్కింది. ఆ సినిమా తీవ్రంగా నిరాశ పరచడంతో పాటు విమర్శలు కూడా ఎదుర్కొంది. ఆ సినిమా చిత్రీకరణ సమయం లోనే కొన్ని సన్నివేశాలు చెత్తగా ఉన్నాయి అనిపించింది. కానీ ఒక సినిమా కు కమిట్ అయ్యాక మనము



ఏం చేయలేం. చేసుకుంటూ వెళ్లాల్సిందే. సుర సినిమా లో ఆ సన్నివేశాల్లో నా నటన కూడా అస్సలు బాగోలేదు అనే విషయం నాకు కూడా తెలుసు అంటూ తమన్నా చెప్పుకొచ్చింది.

సుర సినిమా లోని పాటలు మాత్రం ఇప్పటికి కూడా చాలా మందిని అలరిస్తూనే ఉన్నాయి. నేను కూడా అప్పుడప్పుడు ఆ పాటల ను వింటూనే ఉంటాను అంటూ తమన్నా చెప్పుకొచ్చింది. మొత్తానికి కెరీర్ లో చాలా నిరాశ ను కలిగించిన సినిమా గా సుర ఎప్పటికి నిలుస్తుందని తమన్నా పేర్కొంది. జైలర్ సినిమా లో రజినీకాంత్ కు జోడీ గా నటించిన ఈ అమ్మడు భోళా శంకర్ సినిమా లో చిరంజీవికి జోడీ గా నటిస్తున్న విషయం తెల్సిందే. హీరోయిన్ గా ఈ అమ్మడి కెరీర్ ఈ రెండు సినిమాల ఫలితం పై ఆధారపడి ఉంటుంది అంటూ సినీ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# నడుము సైజు మారాలని హింసించారన్న నటి

హూమా ఖురేషి .. పరిచయం అవసరం లేదు. బాలీవుడ్ లో క్రేజీ నాయికగా కొనసాగుతున్న ఈ బ్యూటీ ఇంతకుముందు టాలీవుడ్ ఎగ్రెసివ్ హీరో గోపిచంద్ సినిమా లో ఆసక్తికర పాత్రతో తెలుగు వారికి సుపరిచితమైంది. ఆలియా నటించిన 'గంగూభాయి కథియావాడీ'లో ఓ పాట లో అద్భుతమైన అభినయంతో కట్టి పడేసిన హ్యూమాని అభిమానులు అంత తేలిగ్గా మర్చిపోలేరు. హ్యూమా ఓపెన్ మైండ్ సెట్.. ముక్కుసూటిదనం అభిమానుల హృదయాల్ని హత్తుకుంటాయి. తాజాగా బాడీ పాజిటివిటీ గురించి హుమా ఖురేషి చేసిన వ్యాఖ్యలు ఆశ్చర్యపరిచాయి. అధికబరువు బొద్దుతనాన్ని కలిగి యుండడం పై హూమా గళం విప్పింది. బాడీ పాజిటివిటీని స్వీకరించడం అవాస్తవిక అందం ప్రమాణాల ను తిరస్కరించడం గురించి మాట్లాడింది. అలాగే ఒక నిర్దిష్టమైన సన్నజాజి నడుమును మాత్రమే కలిగి ఉండాలనే సమాజం డిమాండ్ ను అంతగా పట్టించుకోకూడదని హ్యూమా అభిప్రాయపడింది. "పేకర్-స్ట్రెయిట్ హెయిర్ లేదా 24 ఇంచి నడుము కంటే చాలా ముఖ్యమైనది వ్యక్తిత్వం.. ఎవరైనా వ్యక్తిత్వాన్ని పెంపొందించడం పై దృష్టి పెట్టాలి. సన్నగా ఉన్నందుకు సిగ్గుపడే స్నేహితులు నాకు చాలా మంది ఉన్నారు. స్త్రీల శరారాకృతి ఎలా ఉన్నా ఎందుకని అంగీకరించలేరు? అంటూ



ప్రశ్నించింది. ఎవరి ఇష్టం వారిది.. ఎవరి శరీరం ఎలా ఉండా లో అది వారి ఇష్టం అని హుమా గట్టిగా వాదించారు. స్త్రీల రూపం బరువుపై సామాజిక తీర్పులను సవాల్ చేయాల్సిన అవసరం ఉందని హూమా బలంగా చెబుతోంది. "నా ఉద్దేశ్యం ప్రకారం.. ప్రస్తుతం అమెరికా లో మహిళల కు వారి శరీరాల పై హక్కు లేని కొన్ని రాష్ట్రాలు ఉన్నాయి. వారు చట్టబద్ధమైన గర్భస్రావం ప్రయత్నించరు. ఇది ఎంత విచారకరం? మన శరీరాల తో మనం ఏం చేయాలో ఎవరో నిర్ణయిస్తారు? ఇది అందరి సమస్యగా ఎందుకు ఉండాలి? ఇది స్త్రీ వ్యక్తిగత ఎంపిక కాదా?" అని హూమా ప్రశ్నించింది. నేను ఎప్పుడూ స్టార్ ల వెంట పడలేదు. నేను నిజంగా ఫలానా అమ్మాయిలా ఉండాలని ఎప్పుడూ కోరుకోలేదు. ఒకవేళ అలా మారినా అది నేను కాదు అని హూమా వ్యాఖ్యానించారు. "నేను ఎప్పుడూ రెడ్ కార్పెట్ పై నిరూపించే అమ్మాయిగా.. ప్రతి సంవత్సరం కేన్స్‌కి వెళ్లగల అర్హురాలిగా.. అన్నివిధాలా ఫ్యాషన్ రంగం లో రాణించే కళాకారిణిగా నన్ను నేను చూడాలనుకుంటున్నాను. నేను నా ఫ్యాషన్ ని ప్రేమిస్తున్నాను. నేను ఈ ప్రపంచాలన్నింటిని చుట్టేసే నటి గా ఉండాలనుకుంటున్నాను" అని హుమా నొక్కిచెప్పారు. ఇటీవల హ్యూమా భారతీయ చెఫ్, కుక్‌బుక్ రచయిత తర్లా దలాల్ జీవితంపై తెరకెక్కించిన బయోపిక్ 'తర్లా'లో కనిపించింది. ఈ చిత్రానికి పియూష్ గుప్తా దర్శకత్వం వహించారు. రోనీ స్క్రూవాలా, అశ్వినీ అయ్యర్ తివారీ , నితేష్ తివారీల సమర్పణలో ZEE5లో విడుదలైన ఈ బయోపిక్ విమర్శకుల నుండి మంచి స్పందనలు అందుకుంది. తదుపరి హ్యామా పూజా మేరీ జాన్ లో కనిపించనుంది. చేసే పనిలో అంకితభావం .. బాడీ పాజిటివిటీ ని ప్రోత్సహించడం లో తన కు ఉన్న నిబద్ధత హూమాను పరిశ్రమలో రోల్ మోడల్ గా మారుస్తూనే ఉంది.







## మళ్లీ వచ్చేది మా ప్రభుత్వమే.. సీఎంగా కేసీఆర్ హ్యాట్రిక్ ఖాయం: కేటీఆర్

హస్తినాపురం: రానున్న ఎన్నికల్లో మళ్లీ వచ్చేది భారాస ప్రభుత్వమేనని తెలంగాణ మంత్రి కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. పనిచేసే ప్రభుత్వాన్ని ప్రజలు వదులుకోరని వ్యాఖ్యానించారు. సీఎంగా కేసీఆర్ హ్యాట్రిక్ కొట్టబోతున్నారని చెప్పారు. హైదరాబాద్‌లోని హస్తినాపురంలో లబ్ధిదారులకు భూ క్రమబద్ధీకరణ పత్రాలను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. నగరంలో లక్ష రెండు పడక గదుల ఇళ్లు సిద్ధంగా ఉన్నాయని కేటీఆర్ అన్నారు. ఆగస్టు 15 నుంచి అక్టోబర్‌లోపు నియోజకవర్గానికి నాలుగు వేల డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పంపిణీ చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. గృహలక్ష్మి పథకం కింద ప్రతి నియోజకవర్గంలో మూడు వేల కుటుంబాలకు రూ.3లక్షల ఆర్థిక సాయం అందిస్తామని తెలిపారు. పక్కా ఇళ్ల విషయంలో కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలను ఈ సందర్భంగా కేటీఆర్ ఖండించారు. సీఎం కేసీఆర్ వయసుకు గౌరవం ఇవ్వకుండా.. నోటికొచ్చినట్లు అడ్డగోలుగా మాట్లాడే పార్టీలకు బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు.

**ఓఆర్ఆర్ చుట్టూ 159 కి.మీ. మెట్రో :** హైదరాబాద్ ప్రజల అవసరాల దృష్ట్యా ఇప్పటికే 70కి.మీల మెట్రో రైలు మార్గం పూర్తయిందని.. అతి తక్కువ ఖర్చుతో ఓఆర్ఆర్ చుట్టూ 159 కి.మీల మెట్రోకు ప్రణాళికలు రచించినట్లు కేటీఆర్ వివరించారు. త్వరగా భూసేకరణ పూర్తి చేసి మొత్తం 314 కి.మీ మెట్రో మార్గాన్ని నాలుగేళ్లలో ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు.

## గ్రూప్-1పై హైకోర్టులో విచారణ.. ఫలితాలపై నిలదీస్తే..!

హైదరాబాద్: తెలంగాణలో జరిగిన గ్రూప్–1పై హైకోర్టులో విచారణ జరిగింది. గ్రూప్–1లో బయోమెట్రిక్ ఏర్పాటు చేయలేదన్న పిటిషన్‌పై న్యాయస్థానం విచారించింది. ఇప్పటికే గ్రూప్–1 'కీ' విడుదల చేసినట్టు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. ఫలితాలు ఎప్పుడు ప్రకటిస్తారని ధర్మాసనం ప్రశ్నించింది. ఇంకా రిజల్ట్స్ తేదీని నిర్ణయించలేదని ప్రభుత్వ న్యాయవాది తెలిపారు. గురువారం ఏజీ వాదనలు వినిపిస్తారని చెప్పడంతో విచారణ రేపటికి కోర్టు వాయిదా వేసింది. ఇదిలా ఉంటే గ్రూప్–1 ప్రిలిమ్స్ తుది కీని విడుదల చేశారు. మంగళవారం టీఎస్‌పీఎస్సీ వెబ్‌సైట్‌లో ఫైనల్ కీని అందుబాటులో ఉంచారు. హైకోర్టులో ఉన్న కేసులపై స్పష్టత వచ్చాకే ఫలితాలు ప్రకటించాలని అధికారులు భావిస్తున్నట్లు తెలుస్తోంది.




## కాంగ్రెస్‌లో జూపల్లి చేరిక వాయిదా.. మళ్లీ ఎప్పుడంటే?..

న్యూఢిల్లీ: కాంగ్రెస్‌లో మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు చేరిక మరోసారి వాయిదా పడింది. ఈరోజు (బుధవారం) జూపల్లి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోవాల్సి ఉంది. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సమక్షంలో జూపల్లి హస్తం పార్టీ తీర్థంపుచ్చుకోవాల్సి ఉంది. అయితే అనివార్య కారణాలతో జూపల్లి చేరిక ఈరోజు జరగలేదని కాంగ్రెస్ సీనియర్ ఉపాధ్యక్షులు మల్లురవి ప్రకటించారు. తిరిగి రేపు అనగా గురువారం ఉదయం జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సమక్షంలో జూపల్లి కృష్ణారావు, కూచుకుల్లా రాజేష్ రెడ్డి, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే గురునాథ్ రెడ్డిలతో పాటు మరికొంతమంది నాయకులు కాంగ్రెస్‌లో చేరనున్నట్లు తెలిపారు. త్వరలోనే బీజేపీ నుంచి చేరికలు ఉంటాయని చెప్పారు. రాజకీయ పునరేకికరణలో భాగంగా రానున్న రోజుల్లో భారీగా చేరికలు ఉంటాయన్నారు. కొల్లాపూర్‌లో త్వరలోనే భారీ బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. సీనినటి,మాజీ ఎమ్మెల్యే జయసుధ బీజేపీలో చేరడం ఆమె వ్యక్తిగత నిర్ణయమని.. దానిపై ఎలాంటి వ్యాఖ్యలు చేయలేనని మల్లురవి పేర్కొన్నారు. కాగా.. తొలుత అనుకున్న ప్రకాశం ఈరోజు జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్‌లో చేరేందుకు ముహూర్తం ఖారారు చేశారు. ఉదయం 9 గంటలకు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున



ఖర్గే నివాసంలో చేరనున్నట్లు తొలుత ప్రచారం జరిగింది. ఇందు కోసం నిన్న (మంగళవారం) సాయంత్రమే జూపల్లి కృష్ణరావు, మరికొందరు మహబూబ్‌నగర్ జిల్లా నేతలు ఢిల్లీకి చేరుకున్నారు. అయితే రాష్ట్రపతితో ప్రతిపక్ష నేతల అపాయింట్మెంట్ నేపథ్యంలో ఖర్గే బిజీగా ఉన్నారు. ఈ నేపథ్యంలో జూపల్లి చేరిక మరోసారి వాయిదా పడింది. రేపు జూపల్లి సహా మరికొందరు నేతలు ఖర్గే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరనున్నట్లు మల్లురవి ప్రకటించారు. అయితే ఇప్పటికే కాంగ్రెస్‌లో కృష్ణారావు చేరిక పలుమార్లు వాయిదా పడుతూ వచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అనుకున్న ప్రకారం రేపు జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుంటారో లేదో చూడాలి.

## సకల హంగులతో కోహెడ మార్కెట్.. 199 ఎకరాల్లో రూ. 403 కోట్లకు పైగా ఖర్చుతో నిర్మిస్తాం : మంత్రి నిరంజన్ రెడ్డి



హైదరాబాద్ : సకల హంగులతో కోహెడ పండ్ల మార్కెట్‌ను నిర్మిస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు. 199 ఎకరాల్లో రూ. 403 కోట్లకు పైగా ఖర్చుతో అధునాతంగా నిర్మిస్తామని తెలిపారు. హైదరాబాద్ మంత్రుల నివాస సముదాయంలో కోహెడ పండ్లమార్కెట్ నిర్మాణంపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హోంమంత్రి మహమూద్ అలీ, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, ఎంఐఎం ఎమ్మెల్యేలు అక్బరుద్దీన్ ఓవైసీ, కౌసర్ మొహియుద్దీన్, అహ్మద్ బిన్ అబ్దుల్ల బలాలా, మార్కెటింగ్ డైరెక్టర్ లక్ష్మీబాయి, అదనపు సంచాలకులు లక్ష్మణుడు, ఆర్డీడీఎం పద్మహర్ష, డీఎంఓ ఛాయాదేవి, మార్కెట్ కార్యదర్శి నర్సింహారెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. కోహెడ మార్కెట్‌లో వ్యాపారులు, ట్రేడర్లు, రైతులకు అన్ని రకాల వసతులు ఏర్పాటు చేస్తామన్నారు. ఆసియాలోనే అత్యంత పెద్దదిగా కోహెడ మార్కెట్ ఉండబోతుందన్నారు. 48.71 ఎకరాల్లో షెడ్ల నిర్మాణం, 16.50 ఎకరాల్లో కోల్డ్ స్టోరేజీలను నిర్మిస్తామన్నారు. 11.76 ఎకరాలలో పండ్ల ఎగుమతులకై ఎక్స్ పోర్టు జోన్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. 56.54 ఎకరాల్లో రహదారులు, 11.92 ఎకరాల్లో పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు చేస్తాం. సీఎం కేసీఆర్ ఆమోదం తీసుకున్న తర్వాత మార్కెట్ నిర్మాణ ప్రణాళికను ప్రారంభిస్తాం అని నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు. మంత్రి నిరంజన్ రెడ్డి వివరించిన ప్రణాళిక పట్ల ఎంఐఎం ఎమ్మెల్యేలు సంతోషం వ్యక్తం చేశారు.

## మంత్రి హరీశ్‌రావు సమక్షంలో కాంగ్రెస్, బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరికలు



సంగారెడ్డి : అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులయ్యే వివిధ పార్టీల నుంచి స్వచ్ఛందంగా బీఆర్ఎస్‌లో చేరుతున్నారని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. జిల్లాలోని సదాశివపేటకు చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు సదాశివపేట యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాలనేత్ర గౌడ్, సదాశివపేట బీజేపీ వర్కింగ్ ప్రెసిడెంట్ ధనుంజయ్ గౌడ్ ఆధ్వర్యంలో 100 మంది బీజేపీ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి మంత్రి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకెళ్తుందన్నారు. ప్రతి రంగంలో తెలంగాణ నంబవర్ రాష్ట్రంగా నిలుస్తుందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలనలో పల్లెలు తల్లడిల్లాయని, కరెంట్ లేక ఎంతో మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాయమాటలతో మభ్యపెడుతున్న కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. ప్రతిపక్షాలకు రాష్ట్రంలో చోటులేదని స్పష్టం చేశారు. అభివృద్ధిని చూసి ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు సముచిత గౌరవం ఉంటదన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి పార్టీ అధ్యక్షుడు చింత ప్రభాకర్ రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

TSRTC కార్మికులకు డబుల్కా మీటాలాగా.. ఊహించని విధంగా వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా సీఎం కేసీఆర్ చేశారని మంత్రి మల్లారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల సీఎం చిత్రపటానికి భారాస నేతలతో కలిసి మంత్రి క్షీరాభిషేకం చేశారు. ఆర్టీసీ విలీనం ఎన్నికల స్టంటా?అని అడిగిన ప్రశ్నకు.. "ఎన్నికల స్టంట్ అనుకో.. ఏదైనా అనుకోండి.. మాది రాజకీయ పార్టీ.. ఎన్నికలకు వెళ్తున్నాం కాబట్టి ఎట్లైనా ఎన్నికల స్టంట్ ఉంటది" అని మంత్రి వ్యాఖ్యానించారు.

## తెలంగాణ అసెంబ్లీలో అరుదైన పరిస్థితి



హైదరాబాద్ : తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఆగస్టు 3 నుంచి నిర్వహించబోతున్న సంగతి తెలిసిందే. సమావేశాలు మొదలు కాబోతున్న నేపథ్యంలో అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఎమ్మెల్యేలు సభలో మాటల యుద్ధానికి సిద్ధమవుతున్నారు. అయితే, సభలో మాట్లాడడం సంగతి దేవుడెరుగు…అసలు ఈ సమావేశాలకు హాజరయ్యేందుకు తనకు అర్హత ఉందా లేదా అన్న డైలమాలో బీఆర్ఎస్ నేత, అనర్హత వేటు పడ్డ కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఉన్నారు. ఆయన ఎన్నిక చెల్లదంటూ ఇటీవల కోర్టు సంచలన తీర్పునిచ్చిన సంగతి తెలిసిందే. ఆ స్థానంలో జలగం వెంకట్ రావును ఎమ్మెల్యేగా పరిగణించాలంటూ కోర్టు చరిత్రాత్మక తీర్పునిచ్చింది. ఈ క్రమంలోనే గురువారం నాడు ప్రారంభం కాబోతున్న సమావేశాలకు ఈ ఇద్దరు నేతలలో ఎవరు హాజరు కాబోతున్నారు అన్నదానిపై సందిగ్ధత ఏర్పడింది. తన ఎన్నిక చెల్లదంటూ కింది కోర్టు ఇచ్చిన తీర్పును వనమా హైకోర్టులో సవాల్ చేయగా అక్కడ కూడా ఆయనకు చుక్కెదురయింది. దీంతో, తనను ఎమ్మెల్యేగా గుర్తించాలని కోరుతూ తెలంగాణ అసెంబ్లీ కార్యదర్శిని జలగం వెంకట్రావు కోరారు. అయితే, ఈ వ్యవహారంపై స్పీకర్ ఏ రకమైన నిర్ణయం తీసుకుబోతున్నారు అన్నది ఆసక్తికరంగా మారింది. కోర్టు తీర్పు ప్రకారం ఈ సమావేశాలకు వనమా హాజరయ్యే ఛాన్స్ లేదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు, ఎమ్మెల్యేగా జలగం వెంకట్రావు ప్రమాణస్వీకారం చేయలేదు కాబట్టి ఆయన హాజరవుతారా లేదా అన్నది స్పీకర్ నిర్ణయించాల్సి ఉంటుంది. ఒకవేళ స్పీకర్ అనుమతిస్తే అసెంబ్లీకి హాజరై జలగం ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసే అవకాశం ఉందని కూడా టాక్ వస్తుంది. కానీ, హైకోర్టు తుది తీర్పు వచ్చే వరకు ఈ వ్యవహారాన్ని స్పీకర్ పెండింగ్ లో పెడితే ఇటు వనమా అటు జలగంలలో ఏ ఒక్కరూ సభకు హాజరయ్యే ఛాన్స్ ఉండదు. ఏది ఏమైనా తెలంగాణ శాసనసభలో మునుపెన్నడూ లేని ఆసక్తికర పరిణామం జరగడం చర్చనీయాంశమైంది.




ఇంఫాల్: కల్లోలిత మణిపుర్‌లో ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకున్నప్పటి నుంచి.. దాదాపు 30 మంది అదృశ్యమైనట్లు తెలుస్తోంది. మూడు నెలల కాలంలో వీరంతా అదృశ్యమయ్యారు. వారిలో టీనేజర్ల నుంచి నడి వయసు వరకు ఉన్నారని మీడియా కథనాలు వెల్లడించాయి. 47 ఏళ్ల సమరేంద్ర సింగ్ పాత్రికేయుడు, సామాజిక కార్యకర్త. ఉద్రిక్తతలు మొదలైన కొద్దిరోజులకే అదృశ్యమయ్యాడు. ఇంతవరకూ అతడి జాడలేదని సింగ్ భార్య ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సింగ్ స్నేహితుడి జాడ కూడా లేదని తెలుస్తోంది. కాంగ్‌పోక్పీ ప్రాంతం వైపు వారు వెళ్లారని గుర్తించారు. తర్వాత నుంచి వారి ఫోన్లు స్విచ్చాఫ్ అయ్యాయి. జులై ఆరున ఆంక్షలు సడలించడంతో 17 ఏళ్ల హిజామ్ లువాంగ్బీ నీట్ కోచింగ్ నిమిత్తం ఇంటి నుంచి వెళ్లింది. పరిస్థితులు సద్దుమణిగాయని భావించిన ఆమె.. తర్వాత తన స్నేహితుడితో బైక్‌పై లాంగ్ డ్రైవ్‌కు వెళ్లింది. ఇక అప్పటి నుంచి వారి జాడలేకుండా పోయింది. వారి ఫోన్లు స్విచ్చాఫ్ అయ్యాయి. వారు ఇంఫాల్‌కు సమీపంలోని నంబోల్ వైపు వెళ్లినట్లు సీసీటీవీ దృశ్యాలను బట్టి పోలీసులు వెల్లడించారు. వారిద్దరి ఫోన్లు రెండు వేర్వేరు జిల్లాల్లో స్విచ్చాఫ్ అయ్యాయని తెలిపారు. ఇలా మూడు నెలల వ్యవధిలో అదృశ్యమైన వారి వెనక ఒక్కో కారణం ఉంది.

ఫిర్యాదులు అందిన వెంటనే తాము చర్యలు తీసుకుంటున్నామని పోలీసులు తెలిపారు. కానీ కనిపించకుండా పోయిన వారి జాడ మాత్రం దొరకడం లేదు. అదృశ్యమైన వారి సంఖ్య 30 మందిగా ఉన్నప్పటికీ.. ఇది మరింత పెరగొచ్చని పోలీసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక ఇప్పటివరకు ఆ రాష్ట్రంలో వివిధ కారణాలతో 6వేలకు పైగా ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి.

## ఢిల్లీలో భద్రత కట్టుదిట్టం చేయండి.. సీసీటీవీలతో నిఘా పెంచండి!

దిల్లీ: హరియాణాలో చెలరేగిన ఘర్షణలకు వ్యతిరేకంగా విశ్వహిందూ పరిషత్(వీహెచ్‌పీ), బజరంగ్ దళ్ మద్దతుదారులు దిల్లీలో నిరసనలు చేపడుతుండటంపై అధికార యంత్రాంగానికి సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. దిల్లీలో భారీ ఎత్తున భద్రతా బలగాలను మోహరించి, సీసీటీవీలతో గట్టి నిఘా ఉంచాలని సూచించింది. ఈ నిరసనల్లో ఎలాంటి ఉద్రిక్తతలు జరగకుండా నియంత్రించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరింది. హరియాణాలో హింస చెలరేగడంతో దేశ రాజధాని నగరంలోని సున్నిత ప్రాంతాల్లో ఇప్పటికే పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు. హరియాణాలోని మేవాట్‌లో జరిగిన ఘర్షణలను వ్యతిరేకిస్తూ వీహెచ్‌పీ, బజరంగ్ దళ్ శ్రేణులు దేశ రాజధాని నగరం దిల్లీ వ్యాప్తంగా దాదాపు 30 చోట్ల నిరసనలు చేపడుతున్నారు. హరియాణాలో చెలరేగిన మత ఘర్షణల్లో ఇప్పటివరకు ఆరుగురు ప్రాణాలు కోల్పోగా.. భారీగా ఆస్తినష్టం సంభవించింది. అయితే, దిల్లీలో నిర్వహించతలపెట్టిన ర్యాలీలపై స్టే విధించాలంటూ పిటిషన్ దాఖలైన నేపథ్యంలో సర్వోన్నత న్యాయస్థానం స్పందించింది.



ఈ నిరసనల్లో ఎలాంటి హింస గానీ, విద్వేష ప్రసంగాలు గానీ లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను సుప్రీంకోర్టు ఆదేశించింది. అందుకోసం పారామిలటరీ బలగాలతో సహా తగిన భద్రతా సిబ్బందిని మోహరించాలని సూచించింది. అంతేకాకుండా నిరసనలను రికార్డు చేసేలా తగినన్ని సీసీటీవీలు సైతం అమర్చాలని అధికారుల్ని ఆదేశించింది.

## నిద్రమత్తే ప్రాణం తీసిందా ? జనగామ జిల్లాల్లో రోడ్డు ప్రమాదం..ఒకరి మృతి, నలుగురికి తీవ్ర గాయాలు

జనగామ : జిల్లాలో ఘో రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. అతివేగం, నిద్రమత్తు ఓ ప్రాణాన్ని బలితీసుకోగా మరో నలుగురు తీవ్ర గాయాలపాలయ్యారు. వివరాల్లోకి వెళ్తే.. ఓ కుటుంబం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్నారు. ఈ క్రమంలో లింగాల ఘనపురం మండలం కుందారం కెనాల్ వద్ద వారు ప్రయాణిస్తున్న ఎర్టీగా వాహనం చెట్టును బలంగా ఢీకొనడంతో నుజ్జునుజ్జయింది. మృతురాలిని సింధూజగ గుర్తించారు. ఈ ప్రమాదంలో సింధూజ అనే మహిళ మృతి చెందగా మరో నలుగురికి తీవ్ర గాయలయ్యాయి. గమనించిన స్థానికులు క్షతగాత్రులను108 వాహనంలో చికిత్స నిమిత్తం ఏరియా దవాఖానకు తరలించారు. కాగా, అతివేగం, డ్రైవర్ నిద్రమత్తులో ఉండటం వల్లే ప్రమాదం జరిగినట్లుగా తెలుస్తున్నది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.




Printed, Published and owned by VISHWANATH V, Printed at Ratan Graphics D.No. 2-3-703/7, Ameerpet, Hyderabad - 500013 Telangana State and Published from D.No. 5-87, Near Gandhi Statue, Aliyabad, Shamirpet (M) - 500 078, Medchal-Malkajgiri District, Telangana State. Editor : V. VISHWANATH, M.A. Journalism
Rni Title Code No. TELTEL02115, Phone No. 8977598262, Email Id : garudavartha@gmail.com